

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం ముప్పై ఏళ్లు వెనక్కి వెళ్లింది. గ్యాసు, డీజిల్, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇసుక ధర అనేక రెట్లు పెరిగింది. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కరువైంది. టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టే సత్తా ఒక్క టీడీపీకి మాత్రమే ఉంది.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## 2024లో టీడీపీ లీడింగ్ వార్తతోనే


# అరాచకశక్తుల పరార్!



- మహిళల వంక కన్నెత్తి చూడాలంటే భయపడేలా చేస్తాం
- నా తల్లికి జరిగిన అవమానం మరో చెల్లికి జరగనీయను!
- నిర్భయ చట్టాన్ని కఠినంగా అమలుచేసి రక్షణ కల్పిస్తాం
- తల్లీ, చెల్లికి న్యాయం చేయలేని వాడు మహిళలకేం చేస్తాడు?
- అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే మహిళలకు మహాశక్తి
- "మహాశక్తితో లోకేష్" కార్యక్రమంలో యువనేత లోకేష్




- వివరాలు లోపలి పేజీల్లో..



## రాజేష్ మృతదేహాన్ని రప్పించేందుకు సాయం చేయండి

విదేశాంగ మంత్రి జయశంకర్‌కు చంద్రబాబు లేఖ

11

పునరుద్ధరణ పేరుతో

## అమూల్‌కు చిత్తూరు డెయిరీ అప్పగింత

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

## ఎవరు పెత్తందారు?....

# జగన్‌రెడ్డే!



దోపిడీ... నేరాలు. ఘోరాలు... అసహనత... ప్రశ్నించే వారిపై దాడులు... వంశపారంపర్యం... తీవ్ర అధికార లాలస.. సానుభూతి రాహిత్యం... పేదల పేరిట మోసాలు... ఈ లక్షణాలన్నీ మూర్తీభవించిన జగన్‌రెడ్డి పదహారణాల పెత్తందారు!

10



## ఏ నోట విన్న కన్నీటిగాథలే

- వివరాలు 6వ పేజీలో..

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: 1892.6 కి.మీ.

2-7-2023 నడిచిన దూరం: 8.6 కి.మీ.



చైతన్యరథం

## 2024లో టిడిపి లీడింగ్ వార్తతోనే

# అరాచకశక్తుల పరార్!



- మహిళల వంక కన్నెత్తి చూడాలంటే భయపడేలా చేస్తాం
- నా తల్లికి జరిగిన అవమానం మరో చెల్లికి జరగనీయను!
- నిర్భయ చట్టాన్ని కఠినంగా అమలుచేసి రక్షణ కల్పిస్తాం
- తల్లీ, చెల్లికి న్యాయం చేయలేని వాడు మహిళలకేం చేస్తాడు?
- అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే మహిళలకు మహాశక్తి
- ప్రజల అభిమానమే నన్ను నడిపిస్తోంది
- సైకోపాలనను అంతం చేసేవరకు విశ్రమించబోను!
- పేదరికం లేని రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దడమే టిడిపి లక్ష్యం
- "మహాశక్తితో లోకేష్" కార్యక్రమంలో యువనేత లోకేష్

నెల్లూరు: 2024లో ఎన్నికల ఫలితాల్లో టిడిపి లీడింగ్ లో ఉందన్న వార్తలు వెలువడే సమయంలోనే రాష్ట్రంలో మహిళలపై అరాచకాలు ఆగిపోతాయని తెలుగుదేశంపార్టీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్‌లో "మహాశక్తితో లోకేష్" పేరుతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమై మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి కడపకుచెందిన 10రూపాయల డాక్టర్ నూరిఫర్వీన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు మినహా ఎప్పుడూ ఇంటి నుంచి బయటకు రాని నా తల్లిని శాసనసభ సాక్షిగా అవమానించారు, ఎపి చరిత్రలో తొలిసారిగా రాజకీయాలు ఇంతలా దిగజారి పోయాయి.నెలరోజులపాటు అమ్మ మానసిక క్షోభ అనుభవించింది, ఇప్పటికీ వైసిపి నాయకులు అవమానిస్తూనే ఉన్నారు. అధికారంలోకి వచ్చాక నా తల్లికి జరిగిన అవమానం మరో చెల్లికి జరగనీయను, మహిళలను అవమానించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తాం. నిర్భయ చట్టాన్ని అమలు చేయడం ద్వారా పటిష్టమైన రక్షణ కల్పి స్తాం. సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి మహిళలకేం న్యాయం చేస్తాడు? 145రోజుల సుదీర్ఘ పాదయాత్రలో మహిళల కష్టాలు తెలుసుకున్నాకే మహాశక్తి కార్యక్రమాన్ని మహానాడు సాక్షిగా చంద్రబాబు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తొలిఏడాదిలోనే ఈ కార్యక్రమాన్ని అమలుచేసి తీరుతాం. అప్పులు చేయడం ద్వారా కాకుండా అభివృద్ధి ద్వారానే సంక్షేమ కార్యక్రమాలను అమలుచేయాలన్నది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. పేదరికంలేని రాష్ట్రంగా ఎపిని తీర్చి దిద్దడమే టిడిపి లక్ష్యం. మహి ళలను గౌరవించాలన్న ఆలోచన మనసులోరావాలి. ఇందుకోసం కెజి నుంచి పిజి వరకు మహిళలను గౌరవించాలనే ప్రత్యేక పాఠ్యాంశాలు తెచ్చి,సామాజిక చైతన్యం తెచ్చే బాధ్యత తీసుకుంటాం. చట్టసభల్లోకి విద్యావంతులను ఎన్నుకోవడం ద్వారా చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతాయి, అందుకే తెలుగుదేశంపార్టీ విద్యావంతులు, ఇంజనీర్లు,డాక్టర్లు, పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించింది. అధికారంలోకి వచ్చాక మద్యాన్ని నియంత్రించి, సామాజిక చైతన్యం కల్పిస్తాం. అంగన్‌వాడీలకు జీతాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తాం. పాత ఫీజు రీఎంబర్స్‌మెంట్ విధానాన్ని పునరుద్ధరించి పీజీ విద్యార్థులకు కూడా వర్తింపజేస్తాం. రాష్ట్రంలో వివిధ కళాశాలల్లో ఫీజు బకాయిల కారణంగా నిలచిపోయిన సర్టిఫికెట్లను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా విద్యార్థులకు అందజేస్తాం. అభివృద్ధి, సంక్షేమాలను జోడెడ్ల బండిలా కొనసాగించి, ప్రపంచంలోనే రాష్ట్రాన్ని నెం.1గా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తాం.

(మిగతా వివరాలు 4వ పేజీలో)



మార్పు కోసం యువగళం

చైతన్యరథం

## 2024లో టిడిపి లీడింగ్ వార్తతోనే

# అరాచకశక్తుల పరార్!

**"మహాశక్తితో లోకేష్" కార్యక్రమంలో మహిళల ప్రశ్నలు - యువనేత సమాధానాలు:**

**నూరి ఫర్వీన్:** మీకు ఆడపడుచులు లేరు. మీరు అధికారంలోకి వచ్చాక రాష్ట్ర మహిళలకు ఏవిధంగా అండగా నిలుస్తారు?

**లోకేష్:** నేను చిన్నప్పటి నుండి చెల్లి కావాలని అమ్మని అడిగేవాడిని. బ్రాహ్మణి గర్భవతిగా ఉన్నప్పుడు ఆడపిల్ల పుట్టాలని కోరుకున్నాను. నా తల్లి భువనేశ్వరి నన్ను చిన్ననాటి నుండి క్రమశిక్షణతో పెంచింది. ఇప్పటికీ నేను ఏదైనా తప్పు మాట్లాడితే అమ్మ ఊరుకోదు.సమాజంలో తల్లులు తమ పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని నేను కోరుకుంటాను. అంగన్వాడీకి పిల్లలను పంపుతున్న నాటినుండి తల్లులు బిడ్డలకు క్రమశిక్షణ, మహిళలను గౌరవించాలనే బుద్ధిని నేర్పాలి. అంగన్‌వాడీకి పంపే దగ్గర నుంచి మహిళలను ఎలా గౌరవించాలో నేర్పించాలి. మహిళలను గౌరవించాలన్నది మనసునుంచి రావాలి.

**ప్రశ్న:** పాదయాత్ర చేస్తున్న ఈ సమయంలో ఫ్యామిలీని మిస్ అయినట్లు అన్పించడం లేదా?

**లోకేష్:** నేను నా కొడుకు దేవాన్ష్‌ను బాగా మిస్ అవుతున్నా.వాడితో నేను బాగా ఆడుకుంటాను. కానీ రాష్ట్రంలో మహిళలపరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మహిళలు తమ సమస్యలు చెప్పుకునే వేదిక కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే నేను యువగళం పాదయాత్రను చేపట్టాను. యువత లో చైతన్యం తీసుకురావాల్సి ఉంది. రాష్ట్రంలో యువత బాగా వెనుకబడిపోయారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరో పాత బీహార్‌ను తలపిస్తోంది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే పాదయాత్ర చేస్తున్నా.

**సుబ్బాయమ్మ:** అసెంబ్లీలో రోజా మహిళల గురించి ఏదేదో మాట్లాడుతుంది. కానీ రాష్ట్రంలో మహిళలకు ఏదైనా అన్యాయం జరిగితే ఎవరూ మాట్లాడడం లేదు. ఆత్మ రక్షణ కోసం గన్ లైసెన్సుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితులు మాకు లేవు. మీరు అధికారంలోకి వస్తే మహిళలకు ఎలాంటి రక్షణ కల్పిస్తారు?

**లోకేష్:** కేంద్రం నివేదికల ప్రకారం ఏపీలో ప్రతి గంటకు మహిళలపై 2దాడులు, మానభంగాలు వంటివి జరుగుతున్నాయి. ఏపీలో చట్టాలు ఏం చేస్తున్నాయో అర్థం కావడంలేదు.వైసిపి ఎమ్మెల్యేలు, మహిళా మంత్రులు మహిళలను అవమానించే పరిస్థితి. మంత్రి రోజా నాకు చీర, గాజులు పంపుతాను వేసుకోమని చెప్పింది. ఆమె దృష్టిలో చీర, గాజులు వేసుకునేవారు చేతకాని వాళ్లు. తెలుగు మహిళ నాయకులు రోజాకు చీర, సారె ఇవ్వడానికి వెళితే పోలీసులు చితకబాదారు.మహిళల పట్ల జగన్ ప్రభుత్వానికి ఉన్న గౌరవం ఇది. సీఎం నియోజకవర్గంలో దళిత మహిళ నాగమ్మను దారుణంగా రేప్ చేసి చంపేస్తే సీఎం పట్టించుకోలేదు. పరామర్శకు వెళ్లిన టీడీపీ ఎస్సీ నాయకులపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంనమోదుచేశారు.మహిళలకు అన్నింటిలో సమాన హక్కు, మాట్లాడే హక్కు ఉంటుందని గుర్తుచేయడమే నా లక్ష్యం. చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించడం మా లక్ష్యం. చట్టాలు అందరికీ సమానంగా వర్తింపజేయడం బాబుగారి నైజం. వైసీపీ పాలనలో చట్టాలు కొందరికి చుట్టాలయ్యాయి.

**ప్రశ్న:** అంగన్వాడీ కార్యకర్తలం 48 ఏళ్లుగా గర్భవతులు, బాలింతలకు మేం సేవలు చేస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చే జీతాలు సరిపోవడం లేదు. పనిభారం పెరిగింది. మీరు అధికారంలోకి వచ్చాక మాకు ఉద్యోగ భద్రత, సంక్షేమపథకాలు అమలు చేస్తారా?

**లోకేష్:** టీడీపీ అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల వేతనాలు పెంచుతాం. ఉద్యోగ భద్రత కల్పిస్తాం. అంగన్వాడీలందర్నీ ఆదుకుంటాం. వైసీపీ ప్రభుత్వంలో మహిళలు మాట్లాడినా, పోస్టులు పెట్టినా, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేసినా వారిపై వైసీపీ వీధి కుక్కలు అసభ్యంగా పోస్టులు పెట్టి మానసికంగా వేధిస్తున్నారు. ఇలాంటి వారిని మేం అధికారంలోకి వచ్చాక వదిలే పరిస్థితి లేదు.



**ప్రియాంక, సైకాలజిస్టు డాక్టర్:** విద్యా విధానంలో సైకాలజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విధానాలను వదిలేశాం. పిల్లలు నేటి కాలంలో అనేక రకాల మానసిక, శారీకర రుగ్మతలను ఎదుర్కొంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక పాఠశాల స్థాయి నుండే పిల్లలకు మానసిక, శారీరక నైపుణ్యాలకు సంబంధించిన పాఠ్యాంశాలను అమలుచేస్తారా?

**లోకేష్:** వైసీపీ ప్రభుత్వం ప్రశ్నించిన వారిని మానసిక ఒత్తిడికి గురిచేయడం, అవమానించడం, అసభ్యంగా మాట్లాడడం వంటివి చేస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక కేజీ టు పీజీ విద్యా విధానంలో పూర్తిగా మార్పులు తీసుకొస్తాం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే సిలబస్ మారుస్తాం.ఫిజికల్‌ఎడ్యుకేషన్,సైకాలజీ విధానాలపైఅవగాహన పెంచడంతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంచుతాం.

**నూరి ఫర్వీన్:** మహిళల రక్షణకోసం చట్టాలుచేసే అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి కూతురు, మాజీ ముఖ్యమంత్రి భార్య అయిన మీ అమ్మను అవమానకరంగా మాట్లాడినప్పుడు మీరు ఎలా స్పందించారు?

**లోకేష్:** నాతల్లిని వైసీపీ నాయకులు శాసనసభ సాక్షిగా అవమానించారు. నాతల్లి ఏనాడూ బయటకు రాలేదు, ఏ తప్పూ చేయలేదు. వైసీపీ వాళ్లు మాట్లాడిన మాటలకు నా తల్లి దాదాపు నెలరోజులు మానసిక క్షోభ నుండి బయటపడలేక పోయారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలకు రక్షణ ఉందా లేదా అని ప్రతి మహిళ ఆలోచించాలి. జగన్ పాలనలో రాజకీయాలు దిగజారిపోయాయి అనడానికి నా తల్లికి జరిగిన అవమానమే. నా తల్లికి జరిగిన అవమానం మరో తల్లికి జరగకూడదనేది మా అభిమతం. అసెంబ్లీలోనే మహిళలకు గౌరవం దక్కక పోతే సభ్య సమాజంలో ఎలా గౌరవం లభిస్తుంది.నా తల్లిని అవమానించిన వారిని ముఖ్యమంత్రి జగన్ కనీసం మందలించక పోగా వెకిలినవ్వులు నవ్వి తమ నాయకులను ప్రోత్సహించారు. మేం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని మహిళలను అవమానించే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం.

**ప్రశ్న:** ఎన్టీఆర్,చంద్రబాబు మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చి 4ఏళ్లు పూర్తయినా మహిళల కోసం ఏమీ చేయలేదు. రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి వెళ్లింది. మీరు అధికారంలోకి వచ్చాక అభివృద్ధిని ఎలా కొనసాగిస్తారు?

**లోకేష్:** అన్నిరంగాల్లో ఏపీ నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడం, మహిళలను అన్నిరంగాల్లో ప్రోత్సహించడం మా లక్ష్యం. మేం అధికారంలోకి ఉండగా జీఎస్‌డిపిలో నెం.1, పెట్టుబడుల్లో టాప్-3గా నిలచేది. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయి. తాము ఇచ్చే పప్పు,బెల్లాలు మీదే పేదలు బ్రతకాలనేది జగన్ ధ్యేయం. మేం అధికారంలోకి వచ్చాక గతంలో ఏవిధంగా రాష్ట్ర పరిస్థితులు ఉండేవో వాటిని మళ్లీ పునరుద్ధరిస్తాం. ప్రపంచానికి ఏపీ ప్రజల టాలెంట్‌ను పరిచయం చేస్తాం. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మారుస్తాం. ప్రపంచంలోనే నెం.1గా ఎపి తీర్చిదిద్దుతాం.

**లావణ్య:** మహాశక్తి ద్వారా మ్యానిఫెస్టోలో మహిళలకు నెలకు 1500 ఇస్తామన్నారు, గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు, ప్రతిబిడ్డకు 15వేలు, ఎప్పటినుంచి అమలుచేద్దామనుకుంటున్నారు? మద్యపాన నిషేధం ఎంతవరకు సాధ్యం? 70శాతం మహిళలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయనాయకులు చాలామంది గ్రాడ్యుయేట్స్ కాదు,విద్యావంతులను ఎన్నుకుంటే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయి, టెన్త్ చదువుకున్న వారికి, సలహాదారులకు ఐఎఎస్, ఐపిఎస్ సలాం కొడుతున్నారు. ఈ పరిస్థితిని మీరు అయినా మారుస్తారా?

**లోకేష్:** నేను స్టాన్‌ఫర్డ్‌లో చదివా, 2019లో మంగళగిరి ప్రజలు నన్ను తిరస్కరించారు, ప్రజలు ఆలోచించాలి. టిడిపి అధికారంలోకి వచ్చాక డాక్టర్లు, ఇంజనీర్లు, పారిశ్రామికవేత్తలను తీసుకువచ్చారు. యనమల, గల్లా జయదేవ్, రాబోయే రోజుల్లో ఉన్నత విద్యావంతులకు అవకాశం కల్పిస్తాం. మంత్రుల కన్నా ఎడ్వయిజర్స్‌కు ఎక్కువ జీతాలు, ప్రభుత్వం కూడా ఎడ్వయిజర్ చేతిలో నడవడం బాధాకరం. అది లేకుండా చేసే బాధ్యత తీసుకుంటాం.

టిడిపి అధికారంలోకివచ్చిన మొదటి సంవత్సరంలోనే మహాశక్తిని అమలుచేస్తాం. సంక్షేమంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.పేదవాళ్లకు అండగానిలబడేది ప్రభుత్వం.సంక్షేమంపైనే నడవడం సాధ్యంకాదు,అభివృద్ధి కూడా ముఖ్యం,ఎకనమిక్ యాక్టివిటీ ఇంప్రూవ్ చేయాలి.ఈ ప్రభుత్వం అభివృద్ధి ఆపేసింది, అప్పులు చేసి సంక్షేమంఅమలు,అప్పులు తీర్చాల్సింది మనమే, 9 సార్లు విద్యుత్, 3 సార్లు ఆర్టీసి చార్జీలు పెంచారు. పెట్రోల్,డీజిల్‌పై అత్యధిక పన్నులుఇక్కడే. ఈ భూమిపైనే ఎవరూ శాశ్వతంకాదు,ఎపి ప్రజలు శాశ్వతం, అభివృద్ధి ద్వారానే సంక్షేమంచేయాలన్నది మాలక్ష్యం.

ఎపిలో మద్యనిషేధం జరగదు,మద్యంపై ఆదాయాన్ని తాకట్టుపెట్టి అప్పుతెచ్చారు,రాబోయే 25 సంవత్సరాలు ఆదాయాన్ని తాకట్టు పెట్టారు. అందుకే మద్యం ధరలు విపరీతంగా పెంచారు. ఊరూరా వైన్ షాపు ఉంది, పరిశ్రమలు రాలేదు, మద్యం షాపుల ఉద్యోగులను టార్గెట్లు పెట్టి వేధిస్తున్నారు, టిడిపి అధికారంలోకి వచ్చాక మద్యాన్ని నియంత్రిస్తాం, సమాజంలో చైతన్యం తెస్తాం.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

చైతన్యరథం

## 2024లో టిడిపి లీడింగ్ వార్తతోనే

# అరాచకశక్తుల పరార్!



**అఖిల,డెంటల్ డాక్టర్:** గత నాలుగేళ్లుగా డెంటల్ విధానంలో ఎలాంటి అవగాహన కార్యక్రమాలులేవు. మీరు వచ్చాక ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

**లోకేష్:** మిగిలిన దేశాల్లో డెంటల్ విభాగంపై ప్రభుత్వాలు విపరీతంగా ఖర్చుపెట్టి కార్యక్రమాలు అమలుచేస్తారు. కానీ ఏపీలో గత నాలుగేళ్లలో దంత సమస్యలపై ఎలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టలేదు. ఏపీలో డెంటల్ సమస్యలపై అవగాహన తీసుకురావాల్సిన పరిస్థితి ఉంది. మేం అధికారంలోకి వచ్చాక అనేక వర్క్‌షాపులు నిర్వహించి డెంటల్ సమస్యలపై అవగాహన పెంచుతాం.

**సుజాత, గైనకాలజిస్ట్ డాక్టర్:** మేం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీలో సర్టిఫికెట్లు తీసుకున్నాం. కానీ వైసీపీ ప్రభుత్వం నేడు యూనివర్శిటీ పేరు మార్చేసింది. రేపు మేం ఎక్కడికైనా వెళ్లాలంటే మాసర్టిఫికెట్‌లోని యూనివర్శిటీ పేరు లేకపోయింది. మీరు వచ్చాక యూనివర్శిటీల పేర్లు మార్చకుండా చర్యలు తీసుకుంటారా?

**లోకేష్:** ఏపీ ముఖ్యమంత్రి లక్షకోట్లు ప్రజాధనాన్ని లూఠీ చేశాడు.అతనిపై 12సీబీఐ చార్జిషీట్లు ఉన్నాయి. ఇతను 16నెలలు జైలులో ఉండి వచ్చాడు. ఏపీ ప్రజలు ఇలాంటి దొంగకు తాళాలుఇచ్చినట్లుగా ఆయనను సీఎం సీటులో కూర్చోబెట్టారు. 1983కు ముందు సిద్ధార్థ మెడికల్ కాలేజీతప్ప హెల్త్ యూనివర్శిటీ ఏపీలో లేదు. ఎన్టీఆర్ కేంద్రంతో మాట్లాడి ఏపీలో సిద్ధార్థ కాలేజీని హెల్త్ యూనివర్శిటీగా మార్పు చేశారు. రాజశేఖర్‌రెడ్డిగారు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ వర్శిటీగా మార్చారు, జగన్ అత్మలతో మాట్లాడి బిల్లుపెట్టి పేరు మార్చేశారు. బాబుగారు సిఎంగా ఉన్నపుడు వైఎస్సార్ కడప పేరును మార్చలేదు, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ హెల్త్‌వర్శిటీగా మార్చుతాం. ఇంటి పట్టాలు, డ్రైవింగ్ లైసెన్సులపై కూడా ఆయన ఫోటో ఉంటోంది. ఇటువంటివి లేకుం డా చట్టమే తెస్తాం.

**విజయలక్ష్మి:** జగన్ సొంత చెల్లెళ్లకే న్యాయం చేయడం లేదు. మాకేం న్యాయం చేస్తాడు? మీరు అధికారంలోకి వచ్చాక మాకు అండగా నిలబడతారా?

**లోకేష్:** 2019లో సాక్షి పత్రిక మొదటి పేజీలో నారాసుర రక్తచరిత్ర అంటూ ఫుల్‌పేజీ వార్త రాశారు. కానీ చివరకు నిందితులంతా జగన్ కుటుంబసభ్యుల్లోనే ఉన్నారు. వీళ్లంతా సీబీఐ కేసుల్లో ఇరుక్కుని, బయటపడేందుకు అనేక డ్రామాలు ఆడుతున్నారు. జగన్ తల్లిని,చెల్లిని ఉపయోగించుకుని సీఎం అయ్యాక వాళ్లను ఇంటి నుండి తరిమేశాడు. జగన్ సొంత చిన్నాన్న వివేకా కూతరు సునీతకు కూడా రాష్ట్రంలో రక్షణ లేనిపరిస్థితి. ఇలాంటి వ్యక్తి రాష్ట్రంలోని మహిళలకు ఏంన్యాయం చేస్తాడో లేదో మహిళలంతా ఆలోచించాలి. మహిళలను గౌరవించే వ్యక్తి చంద్రబాబు. దీన్ని ఆయన అనేక కార్యక్రమాల ద్వారా నిరూపించారు. అధికారంలోకివచ్చాక మహిళలకు అన్నిరంగాల్లో పెద్ద పీట వేస్తాం. ఏపీ చరిత్రలో తొలి మహిళా స్పీకర్‌ను తెచ్చింది టీడీపీ.

**అనూరాధ:** మీరు అధికారంలో ఉండగా కోటి మంది మహిళలకు పసుపు,కుంకుమ ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కారు, ఏసీ ఉందనే పేరుతో సంక్షేమ పథకాల్లో కోత పెడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేస్తారా?

**లోకేష్:** జగన్ కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్. చార్జీలు, రేట్లు అన్నీ పెంచేసి, కరెంటు బిల్లులు ఎక్కువ వచ్చాయి, కారు ఉంది అంటూ పథకాల్లో కోత పెడుతున్నారు. జగన్ వివిధ కారణాలు చూపి 6లక్షల మందికి పెన్షన్లు రద్దు చేశాడు.మేం అధికారంలోకి వచ్చాక ఇలాంటి పరిస్థితులు రాకుండా చూస్తాం. చదువుకునే పిల్లలందరికీ ప్రోత్సాహం అందించాలనే తల్లికి వందనం కార్యక్రమాన్ని తెస్తున్నాం.

**దేదీవ్య, ఎంసీఏ విద్యార్థిని:** వైసీపీ ప్రభుత్వం పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదు. మీరు వచ్చాక పునరుద్ధరిస్తారా?

**లోకేష్:** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ-77తో ఫీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్‌ను రద్దు చేశారు. పీజీ చదువుకున్నవాళ్లు ఫీజులు చెల్లించలేక సర్టిఫికెట్లను కాలేజీల్లోనే వదిలేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. మేం అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానాన్ని తెస్తాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2లక్షల మంది సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలకు వెళ్లడం లేదు. ఇలాంటి వారికి ఒటిఎస్ ద్వారా సర్టిఫికెట్లు ఇప్పిస్తాం. జగన్ రద్దు చేసిన విదేశీవిద్య పథకాన్ని కూడా పునరుద్ధరిస్తాం. కేజీ టు పీజీ సిలబస్‌ను మార్చి నైపుణ్య శిక్షణతో కూడిన విద్యను అందిస్తాం.

**అనూష:**మేము చాలా మధ్యతరగతి వాళ్లం.మాకు ఎలాంటి రాజకీయ బలం లేదు. మాలాంటి వాళ్లకు మీ పార్టీలో సీట్లు ఇస్తారా?

**లోకేష్:** గ్రాడ్యుయేట్స్ చేసినవారికి మేం ఒక వేదిక ఏర్పాటుచేసి మీలాంటివారి సేవలను సమాజహితం కోసం ఉపయోగిస్తాం.

**నూరి ఫర్వీన్:** డాక్టర్ చదివిన వారికి సరైన ఉద్యోగం దొరికే పరిస్థితులు లేవు. పీజీ చదివే స్తోమత లేక అగిపోతున్నాం. మీరు ఎలా ప్రోత్సహిస్తారు?

**లోకేష్** : ఈ ప్రభుత్వం వచ్చాక రిక్రూట్ మెంట్ లేదు, ఎపిపిఎస్ సి రీవ్యాంప్ చేయాలి. జాబ్ నోటిఫికేషన్స్ టైం ప్రకారం ఇవ్వాలి,పద్ధతి ప్రకారం 5ఏళ్లలో ఉద్యోగాలు భర్తీచేస్తాం.

**సుధ:** దిశ చట్టం వచ్చి నాలుగేళ్లు అవుతున్నా ఎవరికీ మహిళలకు రక్షణ దొరకడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మహిళల రక్షణకోసం ఎలాంటి చట్టం తెస్తారు?

**లోకేష్:** జగన్ దేశంలో బలంగా ఉన్న నిర్భయ చట్టాన్ని కాదని దిశ చట్టం తెచ్చాడు. కానీ ఇది చట్టరూపం దాల్చలేదు.మహిళలపై దాడులు చేసిన వారిని శిక్షించడం లేదు. నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. మేం అధికారంలోకి వచ్చాక నిర్భయచట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తాం.

**ప్రశ్న:** నా భర్త కాంట్రాక్టర్. టీడీపీ పాలనలో మేం అనేక పనులు చేశాం. వైసీపీ ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా ఆపేసింది. మా పిల్లలను చదివించుకునే పరిస్థితి కూడాలేదు.మీరు అధికారంలోకి వచ్చాక ఏమైనా సాయం చేస్తారా?

**లోకేష్:** గతంలో ఏప్రభుత్వమూ అంతకు ముందు ఉన్న పథకాలు రద్దుచేయలేదు. చేసిన పనులు బిల్లులు పెండింగ్ పెట్టలేదు. జగన్ రూ.1.30లక్షల కోట్లు బిల్లులు బకాయిలుపెట్టాడు. కాంట్రాక్టర్లను వేధిస్తున్నాడు. చట్టంలో ఉన్న ప్రకారం పెండింగ్ బిల్లులు వడ్డీతో సహా చెల్లించే బాధ్యత మేం తీసుకుంటాం.

**సుధాలక్ష్మి:** విద్యార్థులపై బలవంతంగా రుద్దబడిన ఇంగ్లీషు మీడియాన్ని రద్దుచేసి,విద్యార్థులకు మీడియంను ఎంచుకునే స్వేచ్ఛనిస్తారా?

**లోకేష్:**మీడియంను ఎంచుకోవాల్సిన స్వేచ్ఛ,హక్కు విద్యార్థులకు ఇవ్వాలి. వైసీపీ ప్రభుత్వం బలవంతంగాఇంగ్లీషు మీడియంను విద్యార్థులపై రుద్దుతోంది. మేం అధికారంలోకి వచ్చాక ఇంగ్లీషుమీడియం తప్పనిసరి నిబంధనను రద్దుచేస్తాం.విద్యార్థులకు స్వేచ్ఛనిస్తాం

**జ్యోతి:** తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నాం.మీరు అధికారంలోకి వచ్చాక నీరు ఇస్తారా?

**లోకేష్:** పాదయాత్రలో కొన్నిచోట్ల మహిళలు 3-4కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితిని చూశాను. మేం అధికారంలోకి ప్రతిఇంటికీ ఉచితంగా నీటికుళాయి అందజేసే బాధ్యతతీసుకుంటాం,శుద్ధిచేసి తాగునీటిని అందజేస్తాం.

**రజని:**పేదలకు ప్రభుత్వ పక్కాఇళ్లను అందిస్తారా?

**లోకేష్:** పేదవాళ్లకు పక్కాఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో మేం టిడ్కో ఇళ్లుకట్టించాం.కానీ జగన్‌వాటిని ఇవ్వడం ఇష్టంలేక పెండింగ్‌పనులు పూర్తిచేయకుండా,లబ్ధిదారులకు ఇళ్లుఇవ్వకుండా వేధిస్తున్నాడు. మేం అధికారంలోకి వచ్చినవెంటనే టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తాం. గ్రామాల్లో పక్కాఇళ్లు మంజూరు చేస్తాం. గ్రామీణప్రాంతంలో ఇల్లుకట్టాలంటే రూ.7లక్షలు ఖర్చవుతోంది. కట్టలేక ఇళ్లు వదిలేస్తున్నారు. కానీ ప్రజలు పక్కా ఇంటిని కోరుకుంటున్నారు. ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.మేం అధికారంలోకి వచ్చాక మెరుగైన టెక్నాలజీతో గ్రామాల్లో కూడా టిడ్కో తరహా ఇళ్లు నిర్మిస్తాం.

**డాక్టర్ సంజన:** ట్రాన్సాక్షన్ సమస్యపై సైబర్ క్రైంకు ఫోన్ చేస్తే పట్టించుకోలేదు. రాష్ట్రంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. మీరు ఎలా పరిష్కరిస్తారు?

**లోకేష్:** నేను ఐటి మంత్రిగా ఉన్నపుడు అమరావతిలో సైబర్ సెక్యూరిటీ కోసం ప్రత్యేక వింగ్‌పెట్టాం. ఈప్రభుత్వం వచ్చాక దానినికూడా వదిలేశారు. అధికారంలోకి వచ్చాక సైబర్‌సాఫ్ట్‌ని పునరుద్ధరిస్తాం.టెక్నాలజీతో ఒక్క బటన్ నొక్కితే వసతులు అందుబాటులో వస్తున్నాయి. మేం అధికారంలోకి వచ్చాక సైబర్ నేరాలను అరికట్టడానికి పటిష్టమైన చర్యలుతీసుకుంటాం.

**ప్రశ్న:** నాకొడుకు కూరగాయలు తేవడానికే బయటకు వెళ్లడు,అలాంటిది 4వేల కి.మీ. ఎలా తిరుగుతున్నారు.మిమ్మల్ని చూస్తుంటే మాకే బాధ కలుగుతోంది.

**లోకేష్:** ప్రజల ఆదరణే నన్ను నడిపిస్తోంది. ప్రజల్లో చైతన్యం తెస్తాం, సైకో పోతాడు, సైకిల్ వస్తుంది. శ్రీకాళహస్తిలో మునిరాజమ్మ పాదయాత్రలో తన బాధలు నాకు చెప్పుకుంది,ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మాట్లాడిందని వైసిపి నాయకులు అమె షాపు ధ్వంసం చేశారు,వెంటనే బాబుగారు అమరావతి పిలిపించి ఆదుకున్నారు.ఇలా ఎంతోమందిని ఈప్రభుత్వం బలిచేసింది. వ్యతిరేకంగా మాట్లాడితే రోడ్డుపైకి లాగుతోంది, మహిళలకు రక్షణ కరువైంది. మహిళలు, ప్రజల్లో చైతన్యం తెచ్చి సైకో పాలనను అంతం చేసేవరకు విశ్రమించబోను.

ఇప్పటివరకు 145రోజుల పాటు 1893కి.మీ. మేర పాదయాత్ర చేశాను. మహిళల కష్టాలు తెలుసుకున్నాకే మహానాడులో మహాశక్తి ప్రకటించాం, ఒకటి ఆడబిడ్డ నిధికిందప్రతినెలా 1500, రెండవది తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది ఉన్నా చదుకునేందుకు ఒక్కొక్కరికి 15వేలు, 3వది దీపం పథకంలో ప్రతిఏటా 3గ్యాస్ సిలెండర్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం.4వది ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెంచారు, అందుకే మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం. 5వది ప్రతి గడపకు ఉచితంగా స్వచ్ఛమైన తాగునీటి కుళాయి అందజేస్తాం. అధికారంలోకి వచ్చిన ఏడాది ఇవన్నీ అమలుచేస్తాం.

మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# ఏ నోట విన్న కన్నీటిగాథలే



**పార్వతి, కావలి:** మాది కావలి. నా భర్త 8 సంవత్సరాల క్రితం చనిపోయాడు. కుటుంబాన్ని పోషించు కోవడానికి కావలిలో చిన్న వ్యాపారం పెట్టుకున్నాను. నా కొడుకు బీటెక్ చదువుతున్నాడు.

వ్యాపారం కోసం రూ.50వేలు అప్పు తీసుకుంటే వైసీపీ నాయకుడు నా వద్ద రూ.65వేలు వడ్డీ కట్టించుకున్నారు. అప్పు కట్టాలని నా మీదకు రాత్రి పూట 15 మంది ఆడవాళ్లు, మగ వాళ్లు తాగివచ్చి నా బిడ్డ, తల్లి ఎదుటే నడిరోడ్డు మీద పడేసి ఒంటిమీద చీర లేకుండా కొట్టారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీసుస్టేషన్‌కు వెళ్లాను. అక్కడ నాకు న్యాయం జరగలేదు. స్టేషన్ నుండే నా తల్లికి ఫోన్ చేసి బాధను చెప్పుకున్నాను. నా కొడుకు చూస్తూ ఉండగానే వాళ్లు నన్ను కొట్టారు. అవమానం భరించలేక పోలీసు స్టేషన్ లోనే పురుగుల మందు తాగాను. నా కుటుంబ సభ్యులు నన్ను కాపాడు కున్నారు. నన్ను కొట్టి నాపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కట్టారు. మీరే నాకు న్యాయం చేయాలి.

**లోకేష్:** మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించడం, దాడులు చేయడం వైసీపీ నాయకులకు అలవాటైపోయింది. నీ తరపున లోకేష్ పోరాడతాడు. నీకు అండగా ఉంటాను. మేం అధికారంలోకి నిన్ను కొట్టినవాళ్లు ఎంతటివారైనా కఠినచర్యలు తీసుకుంటాను. మరో ఆడపడుచుకు నీకు జరిగిన అవమానం జరగకుండా కాపాడుకుంటాం.

## నా బిడ్డను నరికి చంపారు.. మీరే న్యాయం చేయాలి

**కొడకలి వెంకటలక్ష్మి, గూడూరు:** గూడూరు పక్కన చెన్నూరు మాది, మా అమ్మాయిని పొరుగున ఊళ్లో ఇచ్చాం, కొంతకాలం తర్వాత ఆమె భర్త మా అమ్మాయిని ఇంటివద్ద దించి వెళ్లాడు, తర్వాత తాళిబొట్టుతో పాటు పెరుక్కుని తీసుకెళ్లాడు, నా కూతరు కూలీ పనికి వెళితే రోడ్డుపై నరికి చంపాడు, ముగ్గురు పిల్లలు అనాధలయ్యారు. మాకు న్యాయం చేయాలని ఎందరో కాళ్లు పట్టుకున్నాను, ఎవరూ సమాధానం చెప్పలేదు, బడికి పంపే స్థోమతలేదు, నా కుమార్తెను చంపినవాడు నన్ను ఎవరు ఏం చేస్తారని అంటున్నారు, మీరే న్యాయం చేయాలి.



**లోకేష్:** నీ కూతురు పిల్లలను చదివించే బాధ్యతను టీడీపీ తీసుకుంటుంది. న్యాయ పోరాటం చేద్దాం. మీకు అండగా నేను ఉంటాను. ఏపీలో లేని దిశ చట్టాన్ని ఉన్నట్లుగా ప్రభుత్వం మభ్య పెడుతోంది. దిశ చట్టంతో మహిళలను జగన్ మోసం చేస్తున్నాడు. నర్సరావుపేటలో అనూషను చంపేస్తే నిందితుడు దర్జాగా రోడ్లపై తిరుగుతున్నాడు. డిగ్రీ కూడా చదవని వ్యక్తి సీఎం అయితే రాష్ట్రంలో మహిళల పరిస్థితి ఇలాగే ఉంటుంది.

## నేరాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు

**రమాదేవి, న్యాయవాది:** నెల్లూరులో ఓజడ్డిని గంజాయి బ్యాచ్ వేధించింది. కానీ వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నెల్లూరు మేయర్‌ను వేధిస్తే పట్టించుకోలేదు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై అసభ్యంగా పోస్టులు పెట్టి వేధిస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోగా పోలీసు లను ప్రయోగించి వేధిస్తోంది. వైసీపీ ప్రభుత్వం లో గ్యాంగ్ రేప్ అనే సంస్కృతి వచ్చింది. వీటిని నివా రించేందుకు మీరు అధికారంలోకి వచ్చాక ఎలాం టి చర్యలు తీసుకుంటారు?



**లోకేష్:** ఏపీ ప్రజలు గంజాయి, జగన్‌కు బైబై చెప్పాలి.వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు డీలర్ల ద్వారా గంజాయి అన్ని ప్రాంతాలకు సప్లయ్ చేస్తున్నారు టీడీపీ పాలనలో గంజాయి సాగవుతున్న విశాఖ ప్రాంతంలో పటిష్టమైన నిఘా పెట్టి అరికట్టేందుకు చర్యలు చేపట్టాం. గంజాయి సాగు చేసేవారిని మార్చి, వాళ్లతో కాఫీ తోటలు పండించేలా ప్రోత్స హించాం. ఏపీలో యువతులను వైసీపీ నాయకు లు గంజాయికి బానిసలుగా చేసి లైంగికంగా వేధిస్తున్నారు.

మేం అధికారంలోకి వచ్చాక గంజాయిని అరికడతాం. చట్టాలను పటిష్టం చేసి గంజాయి వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతాం.నాయకుడు సక్రమంగా ఉంటే ఇలాంటివి జరగవు, సమాజంలో భయం లేదా భక్తి ఉండాలి, వైకాపా నాయకులే మహిళలను కించపర్చేలా వ్యవహరిస్తున్నారు.

2024లో టిడిపి లీడింగ్ అని రాగానే అన్ని అరాచకాలు బంద్ అవుతాయి, లోకేష్ తప్పుచేసి నా బాబుగారు వదిలిపెట్టరు,చట్టాలను చుట్టాల్లా వాడుతున్నారు, మేం వచ్చాక ఆటోమేటిక్‌గా నేరాలు కంట్రోల్ అవుతాయి.

## నా భర్తను వేధిస్తున్నారు



**పఠాన్ ఫరీహా, కావలి:** నా భర్త పేరు అమీర్ ఖాన్. మాది కావలి. వైసీపీ నాయకులు నా భర్తను ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారు. మేం ప్రహరీ కట్టుకుంటే దాన్ని జేసీబీతో కూల్చేశారు. ఆ సమయంలో ఆ గోడకు అనుకుని ఉన్న ప్రాంతంలో ఉన్న పక్షులు, కుందేళ్లు చనిపోయాయి. మాతో పాటు మాకు మద్దతుగా ప్రశ్నించిన టీడీపీ నాయ కులు 12మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పెట్టి వేధిస్తున్నారు.

**లోకేష్:** వైసీపీ ప్రభుత్వం ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతోంది. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్అనే 15ఏళ్ల బాలుడు తనఅక్కని వేధిస్తున్నవారిని ప్రశ్నించినందుకు వైసీపీ నాయకులు అతన్ని పెట్రోల్ పోసి తగులబెట్టారు. వైసీపీ నాయకులు ఏపీని పాత బీహార్‌లా మర్చేస్తున్నారు. ఏపీ పరిస్థితులన్నీ మార్చాలంటే టీడీపీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత మహిళలపై ఉంది. మేం అధికారంలోకి వచ్చాక చట్టాన్ని ఉల్లంఘించి తప్పుడుకేసులు పెట్టారో వారిపై జ్యుడీషియల్ విచారణ జరిపించి, ఉద్యోగాల నుంచి తొలగిస్తాం.

## ప్రాణం ఉన్నంత వరకు మీ సాయం మర్చిపోను

**మునిరాజమ్మ, శ్రీకాళహస్తి:** నా షాపునకు మీటర్ ఇవ్వకపోవడంతో, సమస్య గురించి చెప్పుకోవడానికి పాదయాత్ర చేసేటప్పుడు లోకేష్ బాబును కలిశాను. దీంతో నాపైవైసిపి వాళ్లు కక్షగట్టి అంగడి ధ్వంసం చేశారు, చీరలాగి దాడికి దిగారు, ఎమ్మెల్యే బూటు కాలు నాకితే క్షమిస్తామన్నారు, నేను తగ్గలేదు, చస్తాను గానీ ఆ పనిచేయనని చెప్పాను, తర్వాత లోకేష్ బాబు చంద్రగిరిలో నాకు ధైర్యం చెప్పి, 50వేలు సాయం చేశారు, బాబుగారు అమరావతి పిలచి ధైర్యం చెప్పి నాకు 5లక్షల ఆర్థిక సాయం చేశారు, 7లక్షల అప్పు ఉండగా, 5లక్షల తీర్చా. ఇప్పటికీ వైసిపి నాయకులు నాకు బట్టలు ఇవ్వనివ్వడం లేదు, పక్క ఊరుకి వెళ్లి మల్లెపూలు తెచ్చి వ్యాపారం చేసుకుంటున్నా, మీరు మళ్లీ అధికారంలోకి వస్తారు, నా ప్రాణం ఉన్నంత వరకు మీ సాయం మర్చిపోను బాబూ.వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు మమ్మల్ని రోడ్డున పడేశారు. మీరు నన్ను ఆదుకున్నందుకు కృతజ్ఞతలు.



**నారా లోకేష్ మాట్లాడుతూ....**

అమ్మలేనిదే ఈ సృష్టి లేదు.మహిళలకు నిజమైన స్వాతంత్ర్యాన్ని తెచ్చింది అన్న ఎన్టీఆర్.ఆస్తిలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు.చంద్రబాబు వచ్చాక మహిళలకు డ్వాక్రా ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చారు.1999లో దీపం పథకం ద్వారా చంద్రబాబు 70లక్షల మందికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చారు. నేడు జగన్ పాలనలో గ్యాస్ కొనలేని పరిస్థితి వచ్చింది.చంద్రబాబు మహిళల కోసం 2014-19 మధ్య 17 సంక్షేమ పథకాలను అమలు చేశారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాలంటే ఎవరైనా, ఎంతటి స్థాయిలో ఉన్నవారైనా భయపడేవారు.ఒంగోలులో ఓ వ్యక్తి మహిళపై అఘాయిత్యానికి పాల్పడితే ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని భయపడి నిందితుడు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విధంగా మహిళలను మేం కాపాడుకున్నాం.2019లో జగన్ అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు పెరిగిపోయాయి. నిత్యావసరాలు, గ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్, డీజిల్, టమోటా, పచ్చిమిర్చి సెంచరీ కొట్టాయి. మహిళలపై భారం పెరిగింది.జగన్ ఎన్నికల సమయంలో అమ్మఒడి ప్రతి విద్యార్థికి ఇస్తానని మోసం చేశారు. 45ఏళ్లు నిండిన మహిళలకు పెన్షన్ ఇస్తానని చెప్పి మోసం చేశాడు.సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని మోసం చేశాడు.ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టడంలో జగన్ ఫెయిల్ అయ్యాడు.నా ముందు మరో 2వేల కిలోమీటర్ల పాదయాత్ర ఉంది. మహిళల కష్టాలు తెలుసుకుని వారి కన్నీళ్లు తుడవడానికే పాదయాత్ర చేస్తున్నాను.

# మార్పు కోసం యువగళం

































చైతన్యరథం

# నెల్లూరు ఉత్సాహంగా సాగిన లోకేష్ యువగళం




నెల్లూరు (చైతన్యరథం) : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తలపెట్టిన యువగళం పాదయాత్ర నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలో జన జాతరను తలపించింది. ఆదివారం 144వ రోజు నెల్లూరు గ్రామీణ నియోజ కవర్గం కాకుపల్లి వద్ద ప్రారంభమైన పాదయాత్ర 8.6 కి.మీ. మేర సాగింది. అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. యువనేతకు అడుగడుగునా నీరాజనం పలికారు. నెల్లూరు గ్రామీణ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్రెడ్డి నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు లోకేశ్ ఎక్కడికక్కడ గజమాలలు, పూలతో స్వాగతం పలుకుతూ.. సత్కరించారు. మొక్కజొన్న కంకులతో వేసిన గజమాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన ర్యాలీతో ముత్తుకూరు - నెల్లూరు రోడ్డు జనసంద్రంగా మారింది. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు, జనం యువనేత వెంట నడవగా యువగళం అద్యంతం ఉత్సాహంగా సాగింది. లోకేశ్‌తో ఫొటోలు దిగేందుకు యువత పోటీపడ్డారు.



























## సంపాదకీయం

పార్టీ పాటలు

# హద్దు లెరుగని జగన్ కక్ష రాజకీయం!

ధర్మరాజుకి చెడ్డవాడు కనపడలేదని, దుర్యోధనుడుకి మంచివాడు కనపడలేదని మన ఇతిహాసాలలో, లోకం పోకడ తెలియజే సాయి. నాలుగేళ్లుగా సీఎం జగన్‌రెడ్డి.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వెళ్ళకక్కుతున్న అక్కసు, కక్ష సాధించడంపై చూపుతున్న శ్రద్ధ, అత్యుత్సాహం.. రాష్ట్రాభివృద్ధి కోసం చూపించ లేదు. ఉండవల్లిలో కరకట్ట పక్కన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు అద్దెకు వుంటున్న ఇంటిని జప్తుచేశారని పాత్రికేయులతో మాట్లాడుతూ సలహాదారుడు సజ్జల సంబరపడ్డారు. మీకు చేతనైంది కక్ష సాధించడమేగా? అంతకన్నా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి చేతనైంది ఏమైనా వుందా? చంద్రబాబు అద్దెకు వుంటున్న ఇల్లు జప్తు అయితే మీకెందుకు అంత సంబరం? ఇది కురస రాజకీయం కాక మరేమిటి? ఆ గొడవ ఇంటి యజమాని లింగమనేని రమేశ్‌కి, ప్రభుత్వానికి సంబంధం. దానికి చంద్రబాబుకి ఏమిటి సంబంధం? ఆయన ఆస్తులు ఏమి జప్తు చెయ్యలేదే? ఈడీ జగన్‌రెడ్డి ఆస్తులు ఎన్ని అటాచ్ చేసిందో గుర్తు తెచ్చుకోండి సజ్జల గారు. అట్లాగే చంద్రబాబు కుప్పంలో నూతనంగా ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఆయన నియోజకవర్గంలో ఇల్లు కట్టుకో కూడదా? చంద్రబాబు కనీసం ఇల్లు కట్టుకొనేందుకు కూడా పర్మిషన్ ఇవ్వరా? ఆయన ఇల్లు కట్టుకొంటే మీకేమిటి నష్టం? ప్రతిపక్ష నాయకుడుగా జగన్ తాడేపల్లిలో ఇల్లు కట్టుకొనేందుకు ఆనాడు ఆగమేగాల మీద గత ప్రభుత్వం నుంచి అనుమతి పొందలేదా? ఇప్పుడు చందబాబు కుప్పంలో ఇల్లు కట్టుకుంటే అంత ద్వేషం, అక్కసు ఎందుకు? నాలుగేళ్లుగా చంద్రబాబుపై కక్ష సాధించడంపై చూపిన పట్టుదల రాష్ట్రాభివృద్ధిపై చూపించారా? చంద్రబాబు చేసిన నేరం ఏమిటి? ప్రతిపక్షనాయడిగా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, పోరాటం చెయ్యడం నేరమా? చంద్రబాబు గెస్ట్ హౌస్ జప్తు చేసినంత మాత్రానా, కుప్పంలో కొత్త ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వనంత మాత్రానా చంద్రబాబు రాష్ట్రం విడిచి వెళ్లిపోతారు అనుకొంటున్నారా? ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ తోలి ముఖ్యమంత్రిగా, ప్రస్తుత ఏ.పి ప్రతి పక్షనాయకుడుగా ఉన్నచంద్రబాబు నాయుడు ఏనాడు రాష్ట్ర ప్ర యో జ నా లం, ప్ర జా ప్ర యో జ నా లం విస్మరించలేదు. రాజీపడలేదే? ఏనాడూ తన అవసరాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టలేదే? అధికారాన్ని అడ్డంపెట్టుకొని మీ లాగా ప్రజాధనం దోపిడి చెయ్యలేదే? ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేలకోట్లు ఎలా సంపాదించారని ఉన్నత న్యాయస్థానంతో నిలదీయించుకోలేదే? కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును శత్రువుగా పరిగణిస్తూ నాలుగేళ్లుగా పగ, ప్రతీకారంతో రగిలిపోతూ ఆయనపై ఎదో విధంగా కక్ష సాధిస్తూ వేధిస్తున్నారు. నాలుగేళ్లుగా కృష్ణాది కరకట్ట పక్కన చంద్రబాబు అద్దెకు వుంటున్న గెస్ట్ హౌస్ ను కాళి చెయించడానికి జగన్ రెడ్డి ప్రభుత్వం చెయ్యని ప్రయత్నం లేదు. మొదట ఈ గెస్ట్ హౌస్ నదీ పరీవాహక ప్రాంతంలో వుందని మునిగి పోతుందని కాళీ చేయాలని మొదట నోటీసులు ఇచ్చారు. చంద్రబాబు కట్టించారన్న అక్కసుతో పక్కనే వున్న ప్రజావేదికను నిర్దాక్షిణ్యంగా రాత్రి, రాత్రి కూల్చి వేశారు. నది తీరం వెంబడి ప్రముఖుల గెస్ట్ హౌస్‌లు ఉన్నప్పటికి ప్రభుత్వం వాటి జోలికి వెళ్లలేదు. అధికారంలోకి వచ్చిన ఏడాది కృష్ణా నది ఉధృతంగా ప్రవహిస్తుంటే బ్యారేజీ లాకులు ఎత్తకుండా లాకులు కిందికి దించి, పడవను అడ్డు పెట్టి చంద్రబాబు ఇంటిని ముంచేసి కాళి చేయించే ప్రయత్నం చేశారు. అమరావతిని అటకెక్కించి, మాస్టర్ ప్లాన్‌ను తుంగలో తొక్కారు. గీతల్లోనే వున్నఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌పై అక్రమాలు జరిగాయని చంద్రబాబు, నారాయణలపైకి సీఐడి ఉసిగొల్పి కేసు పెట్టించారు. ఇంతవరకు ఇన్నర్ రింగ్‌రోడ్డు విషయంలో వచ్చిన ఆరోపణలు లేవు. ప్రజల నుంచి వ్యతిరేకత అసలే లేదు. గతంలో అలైన్‌మెంట్ నిర్ణయించినప్పుడు గానీ. ఆ తర్వాత గానీ వచ్చిన అభ్యంతరాలు కూడా లేవు. నేరం జరగలేదు. ఫిర్యాదు ఇచ్చిన బాధితులు లేరు. కానీ రాజకీయ దురుద్దేశంతో తమ పెంపుడు సిఐ డి ని తమ ఆధీనంలోకి తీసుకొని చంద్రబాబు, నారాయణ, లింగమనేని రమేశ్‌లపై కేసుపెట్టారు. నాలుగేళ్లుగా రాష్ట్రాన్ని ప్రతీకార కుంపటిగా మార్చి రాజకీయ ప్రత్యర్థి చంద్రబాబుపై జగన్ కక్ష సాధిస్తున్నారు. రాష్ట్రంలో కక్షల రాజకీయం కోరలు చాసింది. నాలుగేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పర్యటనలను అడుగడుగునా అడ్డుకొన్నారు. ఆయనపై కక్ష సాధింపును, అడ్డుకోవడాన్ని చూస్తే పల్నాడు ప్రాంతంలో వైసిపి నాయకుల దాడుల్లో గాయపడిన తెలుగుదేశం కార్యకర్తలను పరామర్శించడానికి చంద్రబాబు బయలుదేరితే ఆయన ఇంటి నుండి బయటికి రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కట్టి నిర్బందించారు. తర్వాత రాజధాని ప్రాంతం అమరావతిలో రైతుల దీక్షకు మద్దతు తెలిపెందుకు బయలుదేరిన చంద్రబాబు కాన్వాయిపై వైసిపి నాయకులు రాళ్లు, చెప్పులతో దాడి చేశారు. తర్వాత చంద్రబాబు ఉత్తరాంధ్ర పర్యటనకు విశాఖ వెళితే విశాఖ విమానాశ్రయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు కదల కుండా నిర్బందించారు. తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని అడ్డుకొనేందుకు తిరుపతి వెళితే రేణిగుంట విమానాశ్రయంలో చంద్రబాబుని అడ్డుకొని రోజంతా నిర్బందించారు. తర్వాత ఎమ్మెల్యే జోగిరమేష్ వందల మంది గుండాలతో చంద్రబాబు ఇంటిపై రాడ్డులతో,కర్రలతో దాడికి దిగితే పోలీసులు అడ్డుకోలేదు. చంద్రబాబు ఇంటి పై దాడి చేసిన జోగి రమేష్‌కి జగన్ రెడ్డి మంత్రి పదవి ఇచ్చిగౌరవించారు. తర్వాత సొంత నియోజక వర్గం కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడుగడునా అడ్డుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తి లో చంద్రబాబు పర్యటనకు పోలీసులే అనుమతి ఇచ్చి ముఖ్యమంత్రి, అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో చంద్రబాబుని అడ్డుకొని చీకట్లో పది కిలోమీటర్లు నడిపించారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో పర్యటనకు అనుమతి ఇచ్చి చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల దాడి చెయ్యడం,భద్రతా సిబ్బంది తలలు పగల గొట్టడం జగన్‌రెడ్డి కక్షల రాజకీయానికి అద్దం పడుతుంది. జగన్ కక్షల రాజకీయం హద్దులు దాటింది. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై పగా, ప్రతీకారం తీర్చుకొనేందుకు ఆధారాలు లేని తప్పుడు కేసులు పెట్టారు. అవినీతి బురదలో పొర్లిన వారికి శుభ్రంగా ఉన్నవాడు నచ్చడట. ఆ విధంగానే తమకంటిన అవినీతి బురదను చంద్రబాబుకి పులిమి దోషిగా నిలబెట్టేందుకు తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి, తల్లి విజయమ్మ, తనయుడు జగన్మోహన్‌రెడ్డి వరకు చేయని ప్రయోగం లేదు. నాలుగేళ్లుగా గతాన్ని తవ్వడం తప్ప రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయించి వారి గొంతులు నొక్కడం నిరంకుశ పాలనకు నిదర్శనం. ఏ నియంతల పాలనలో లేని విద్వేషం, కక్షసాధింపు రాజ్యమేలుతుంది. ప్రజలకు మేలుచేసి వారి మెప్పు పొంది రాజకీయంగా బలపడటానికి ప్రయత్నించవచ్చు, కానీ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు వుంటున్న ఇల్లు కాళి చేయించడం,ఆయన ఇల్లు కట్టుకొంటానంటే అనుమతి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం, ఆయన పర్యటనల అడ్డుకోవడం అనైతికం. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజల మేలు కొరకు వినియోగించకుండా ప్రతిపక్షాన్ని దెబ్బతీయ డానికి, అణగతొక్కడానికి, అంతం చెయ్యడానికి ఉపయోగించడం దేశ చరిత్రలో ఎక్కడా లేదు. నయా హిట్లర్ ముస్సోలినీ కలగలిసిన వ్యక్తి జగన్. ఒక్క చాన్సు ఇవ్వండి అని అడిగి అధికారంలోకి వచ్చింది ప్రతిపక్షాన్ని దెబ్బతీయడానికే తప్ప ప్రజల్ని ఉద్ధరించడానికి కాదని జగన్ చర్యల ద్వారా రుజువైంది. నాలుగేళ్లలో ఏలుబడిలో ఇదమిద్ధంగా ఉద్ధరించింది ఏమీలేక జనం దృష్టి మళ్లించేందుకు వికృత రాజకీయాలు చేస్తున్నారు. చేతకాని పరిపాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన పాపం నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు అద్దెకు ఉంటున్న ఇల్లు జప్తు చేయించడం వంటి వికృతాలకు పాల్పడుతున్నారు. తమ తప్పులు ఎత్తి చూపిన వారిపై ఎదురుదాడి చెయ్యడం,వారికి అవినీతి బురద పూయడం వైఎస్ నుంచి జగన్ వారసత్వంగా పుణికి పుచ్చుకున్నారు. ప్రజలకు నాలుగు మంచిపనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాల్సిన వారు ప్రతిపక్షనాయకుడు చంద్రబాబుపై కక్ష సాధించడం అమానుషం. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం. గెలుపు శాశ్వతం కాదు. ఓటమి అంతిమంకాదు. అధికారం కూడా ఎవరికీ శాశ్వతం కాదు. కానీ వైసిపి అధికార పార్టీ నాయకులు అధికారం ఉందని మిడిసి పడుతున్నారు. తిరుగులేని ప్రజాభిమానంతో గెలిచి మాకు తిరుగు లేదు, ఎదురులేదు అని విర్ర వీగిన వారు ఎంతో మంది కాలగర్భంలో కలిసి పోయిన వాస్తవాలు గుర్తించాలి. ఉగాండా మాజీ అధ్యక్షుడు ఈ డీ అమీన్, లిబియా మాజీ అధ్యక్షుడు కల్నన్ గడాఫీ, మొదలైన వారికి చివరి రోజులు ఎలా గడిచాయో కళ్ళ ముందు కనిపిస్తున్నసజీవ సాక్ష్యాలు. అన్ని రోజులు మీవి కావని వైసిపి నాయకులు గుర్తుపెట్టుకోవాలి. నాలుగేళ్లుగా చంద్రబాబుపై కక్ష సాధించడంపై చూపిన పట్టుదల రాష్ట్రాభివృద్ధిపై చూపించి ఉంటే రాష్ట్రం కొంతన్నా అభివృద్ధి చెందేది. చంద్రబాబు చేసిన నేరం ఏమిటి? ప్రతిపక్షనాయడిగా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం,పోరాటం చెయ్యడం నేరమా? ఏది ఏమైనా చంద్రబాబు గెస్ట్ హౌస్ జప్తు చేసినంత మాత్రానా, కుప్పంలో కొత్త ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వనంత మాత్రానా చంద్రబాబు రాష్ట్రం విడిచి వెళ్లిపోతారని భ్రమించకండి.

చైతన్యరథం

# ఎవరు పెత్తందారు?....

# జగన్‌రెడ్డే!



దోపిడీ... నేరాలు. ఘోరాలు... అసహనత... ప్రశ్నించే వారిపై దాడులు... వంశపారంపర్యం... తీవ్ర అధికార లాలస.. సానుభూతి రాహిత్యం... పేదల పేరిట మోసాలు... ఈ లక్షణాలన్నీ మూర్తీభవించిన జగన్‌రెడ్డి పదహారణాల పెత్తందారు!

పెత్తందారీ వ్యవస్థ ఆవిర్భావం, దాని ప్రధాన లక్షణాలు నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో దాని ఊసరవెల్లి తనం గురించి గత సంచికలో తెలుసుకున్నాం. తనను పేదల పక్షపాతిగా, ప్రతిపక్షాలను పెత్తందారులుగా ప్రజలను మభ్యపెట్టడానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేస్తున్న కుటిల యత్నాల నేపథ్యంలో ఆయన మానసికత, మాటలు, చేతల వెనుకదాగి ఉన్న నిజ స్వరూపాన్ని తెలుసుకుందాం. ఇందులో భాగంగా... ఆయన గతానికి, వర్తమానానికి ఉన్న అవినావభావ సంబంధాన్ని కూడా పరిశీలిద్దాం.

జగన్ రెడ్డి పేదల పక్షమా లేక ధనికుల పక్షమా? ఈ ప్రశ్నకు సమాధానం కోసం పెత్తందారుల మానసికత ప్రధాన లక్షణాలు, అవి ఎంత మేరకు జగన్ రెడ్డికి అన్వయిస్తాయో పరిశీలిద్దాం:

1. **వంశపారంపర్యం:** అధికభూములున్నవారే పెత్తందారులుగా కొనసాగినంత కాలం వారి వారసులు తమ కుటుంబ పెత్తనాన్ని కొనసాగించేవారు. దుర్మార్గాలు, దురాగతాలతో అక్రమాస్తులు సంపాదించి పులివెందులలో తన మాటే శాసనంగా ప్రజలను భయకంపితులను చేసిన వైఎస్ రాజరెడ్డి మనుమడైన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తాత పెత్తందారీ మానసికతకు వారసుడిగా కొనసాగుతున్నారు. తాత కరుడుగట్టిన పెత్తందారు అయితే దానితో లాభించిన మనుమడు ప్రజాస్వామ్యవాది ఎలా కాగలడు? పెత్తందారీతనం మూలలక్షణమైన వంశపారంపర్యానికి ప్రతీక జగన్‌రెడ్డి కాదా?
2. **దోపిడీ, నేరాలు, ఘోరాలు:** జగన్‌రెడ్డి తాత రాజరెడ్డి ఎంతమంది మరణానికి కారణమయ్యాడో, ఎంత మందిని హింసించాడో, ఎందరి ఆస్తులు, భూములు లాక్కున్నాడో అందరికీ తెలుసు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అదే శైలిలో వ్యవహరిస్తూ నవ్యాంధ్రప్రదేశ్.. నేరాంధ్రప్రదేశ్, ఘోరాంధ్రప్రదేశ్‌గా మారటానికి ప్రత్యక్షంగా కారణభూతులయ్యారు. నేరప్రవృత్తి తమ కుటుంబ జన్యుకణాల్లో ప్రవహిస్తున్నందునే ముఖ్యమంత్రి అయినా కూడా జగన్‌రెడ్డి తన నైజాన్ని మార్చుకోలేదు.
3. **అవినీతి.. అక్రమార్జన:** ఉన్న ఆస్తులను కాపాడుకోవటమే కాకుండా... వాటిని భారీ స్థాయిలో పెంచుకుని తమ ఆధిపత్యాన్ని విస్తరించుకోవడం పెత్తందారుల నిరంతర కాంక్ష.అందుకోసం ఎన్ని అక్రమ మార్గాలైనా తొక్కుతారు. నేటి ప్రజాస్వామ్యంలో అధికార దుర్వినియోగం దానికి ప్రధాన మార్గం. తన తాత, తండ్రి పోగుచేసిన ఆస్తులు చాలవన్నట్లు... తండ్రి ముఖ్యమంత్రి అయ్యాక దానిని అడ్డం పెట్టుకొని భారీస్థాయిలో జగన్‌రెడ్డి అవినీతి, అక్రమాలకు పాల్పడటం బహిరంగ నిజం. ఈ మార్గంలో రూ. 40 వేల కోట్లకు పైగా అక్రమార్జనకు పాల్పడినట్లు సీబీఐ 11 కేసులను జగన్‌పై నమోదు చేసింది. 16 నెలలు పాటు ఆయన చంచలగూడ జైలులో గడిపారు. ఇది కూడా చాలదన్నట్లు ముఖ్యమంత్రి అయ్యాక ఇంకా విజృంభించి తన అవినీతి సామ్రాజ్యాన్ని రోజురోజుకి విస్తరించుకుంటున్నారు. 2014 లో నామమాత్రపు ఆస్తి కలిగిన జగన్‌రెడ్డి నేడు మన దేశంలోనే అత్యంత ఆస్తిపరుడైన ముఖ్యమంత్రిగా ఎలా ఎదిగారు? భారీ దోపిడీలతో ఈ విధంగా రూపాంతరం చెందిన జగన్‌రెడ్డి పేదల పక్షపాతి అంటే ప్రజలు ఎలా విశ్వసిస్తారు. ప్రజలకు ఉపయోగపడవలసిన ల్యాండ్, శాండ్, మైన్,వైన్... కాదేదీ దోపిడికి అనర్హం అన్న రీతిలో వ్యహరిస్తున్న జగన్‌రెడ్డి పేదలకు ఏం మేలుచేస్తారు? తన స్వార్థమే తనకు రక్ష అనుకునే జగన్‌ండ్డి పదహారణాల పెత్తందారీ ప్రతినిధి.
4. **అధికారకాంక్ష:** తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే వేలాది కోట్ల అక్రమాస్తులను కూడపెట్టుకొని తాను ముఖ్యమంత్రి అయ్యాక దానిని లక్షలాది కోట్లకు పెంచుకున్న జగన్‌రెడ్డి.... ఇంకా తీరని దాహంతో తనపై ఉన్న పలు కేసుల నుండి కూడా రక్షించుకొనటానికి అధికారమే శరణ్యమన్న సూత్రాన్ని నమ్ముకొని ఆ మేరకు పడరాని పాట్లు పడుతున్న నైజాన్ని రాష్ట్ర ప్రజలు నిరంతరం గమనిస్తున్నారు. తన పెత్తనమే కొనసాగాలనుకునే పెత్తందారీ మానసికతకు ముఖ్యమంత్రి జగన్ తీరు ప్రతీక. ముఖ్యమంత్రిగా ఉన్న తన తండ్రి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయినప్పుడు ఆయన శవం పక్కనే ముఖ్యమంత్రి పదవి కోసం మంతనాలు జరిపిన జగన్‌రెడ్డి అధికార లాలసకు ఇది ప్రత్యక్ష తార్కాణం కాదా?
5. **తన మాటే శాసనం:** అన్ని తాను చెప్పినట్లే... తనకు అనుకూలంగా జరగాలనుకోవడం పెత్తందార్ల సహజ లక్షణం. తన మాటే శాసనమంటూ.... ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా తిలోదకాలిచ్చి ఒక నియంతలా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్ తీరు ఈ కోవలోకే వస్తుంది. ప్రజలు తనను ముఖ్యమంత్రిగా ఎందుకు ఎన్నుకున్నారో అన్న కనీస విచక్షణ, ఇంగితజ్ఞానం లేకుండా నడుస్తున్న జగన్ తీరు పెత్తందారీ మానసికతకు అద్దం పడుతుంది. లక్షల సంఖ్యలో ప్రజలు ఎన్నుకున్న తమపార్టీ శాసనసభ్యులను కూడా కలవకుండా అన్నీ తనకే తెలుసు.. తాను చెప్పిందే చట్టం అంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ముఖ్యమంత్రి పెత్తందారు కాక ప్రజాస్వామ్యవాదా?
6. **ప్రశ్నిస్తే అసహనం:** ప్రతి విషయంపై సమగ్ర చర్చలు,విమర్శలను పరిగణనలోకి తీసుకోవటం, సమష్టి నిర్ణయాలు చేయటం ప్రజాస్వామ్య ప్రధాన లక్షణాలు. అయితే పెత్తందారైన జగన్‌రెడ్డి వీటికి పూర్తిగా విరుద్ధం. తన మాటలను, చేతలను ప్రశ్నించే వారి పట్ల తీవ్రమైన అసహనం. విమర్శకులు స్వపక్షీయులైనా, ప్రతిపక్షం వారైనా అదే తీరు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండరాదని ఆయనకు బలమైన కోరిక. ప్రతిపక్షాల గొంతునొక్కడానికి...వారు యాత్రలు, సభలు, సమావేశాలు పెట్టుకోకుండా చేసేందుకు బ్రిటీష్ కాలంలో కూడా వినియోగించని దుర్మార్గమైన జీవో నెం.1 తీసుకొచ్చిన పెత్తందారీ మానసికత జగన్ రెడ్డిది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్రను అడ్డుకోవటానికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేయని ప్రయత్నం లేదు. ప్రజాస్వామ్య వ్యతిరేకులు ఎల్లప్పుడూ ధనికుల పక్షమే. వారు ఎప్పుడూ పేదల పక్షం వహించరు. పూర్తి ప్రజాస్వామ్య విలువలతో పరిపాలన చేస్తే లాభపడేది పేదలే. కావున అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎన్నటికీ పేదల పక్షపాతి కాలేదు.
7. **సానుభూతి రాహిత్యం:** స్వార్థచింతన, దోపిడీలే లక్ష్యాలుగా వ్యవహరించే పెత్తందార్లకు ఇతరుల పట్ల... ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాల పట్ల ఎటువంటి సానుభూతి ఉండదు. ఆ వర్గాలను తాము నిచ్చెనపైకి ఎక్కటానికి ఉపయోగపడే మెట్లుగా మాత్రమేచూస్తారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా వర్గాలపై దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు రోజురోజుకి పెరుగుతున్నాయి. తాను నిజంగా పేదల పక్షపాతి అయితే వీటిని నిరోధించలేరా? కనీసం ఒక్క సంఘటనలోనూ జగన్ రెడ్డి స్పందించి ఖండించిన దాఖలాలు లేవు. కనీస మానవతా విలువలు లేకపోవటం పెత్తందార్ల సహజ గుణం. కనుకనే జగన్‌రెడ్డి ఫక్తు పదహారణాల పెత్తందారు.
8. **పేదల పట్ల మొసలి కన్నీరు:** పేదల శ్రమ పునాదులపై తమ ఆధిపత్యపు సామ్రాజ్యాన్ని స్థాపించుకొని విస్తరించుకోవటం పెత్తందార్ల ప్రధాన లక్షణం. ఈ విధంగా దోపిడీ పునాదులపై దుర్భేధ్యపు దుర్గాలను(కోటలు) నిర్మించుకొని వాటిని కాపాడుకోవటానికి పెత్తందార్లు పేదలపట్ల మొసలి కన్నీరు కారుస్తూ... వారి బాగు కోసం ఎంతో చేస్తున్నామన్న భ్రమను కల్పిస్తారు. తన అక్రమార్జనను కాపాడుకోవటానికి, కేసుల నుంచి రక్షించుకోవటానికి అధికారం అవసరం కనుక అందుకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎంచుకున్న ప్రధాన మార్గం.. డొల్ల సంక్షేమం. పేదల సంక్షేమానికి నలభై ఏళ్ల క్రితమే తెదేపా బలిష్టమైన పునాదులు వేస్తే..అదేదో తనతోటే మొదలైనట్లు బిల్డప్ ఇచ్చుకుంటూ పేదలను మోసం చేస్తున్న నయవంచకుడు పెత్తందారు అయిన జగన్‌రెడ్డి. నవరత్నాల కింద నలభై హామీలు ఇచ్చి.. చెప్పిన మేరకు 39 హామీలు అమలు చేయని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పూర్తిగా పేదల వ్యతిరేకి అని స్పష్టమవుతుంది. పేదల స్థితిగతులు మారి వారు పేదరికం నుంచి పూర్తిగా బయటపడి తమ కాళ్లపై తాము నిలబడి ఆత్మగౌరవంతో జీవించాలంటే... దానికి అవసరమైన బాటలు వేసి. సంపద సృష్టించి, ఆర్థిక ప్రగతి గతిని పెంచి అందులో పేదలకు సమున్నత భాగస్వామ్యం కల్పించి తద్వారా పేదలు కూడా సంపన్నులయ్యే అవకాశాలను కల్పించాలి. కానీ... పేదలకు రేపు అన్నది లేదు... కనీసం ఆ ఆలోచన అనవసరం... వారు నేడు బ్రతికితే మహాభాగ్యం అన్న తీరుగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. పేదల ఉజ్వల భవిష్యత్తు పట్ల ఎటువంటి ఆలోచన లేకుండా కేవలం వారిని ఓట్లుగా మాత్రమే చూస్తూ తన అధికారం పబ్బం గడుపుకోవడానికి వారిని అనునిత్యం వంచిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి తాను పేదల పక్షపాతి అని చెప్పుకునే నైతిక అర్హత లేదు.

ఈ విధంగా అష్టావక్రుడైన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన మాటలు, చేతల సాక్షిగా తాను పేదల పక్షం కాదని, ధనికుల పక్షమని గత నాలుగు సంవత్సరాలకు పైగా కొనసాగుతున్న తన నిర్వాకాలతో తనకు తానే నిరూపించుకున్నారు. పెత్తందారుకు అసలైన నిర్వచనమే జగన్ రెడ్డి.


చైతన్యరథం

# రాజేష్ మృతదేహాన్ని రప్పించేందుకు సాయం చేయండి

## విదేశాంగ మంత్రి జయశంకర్‌కు చంద్రబాబు లేఖ



అమెరికాలోని ఫ్లోరిడాలో చనిపోయిన మన రాష్ట్రంలోని అద్దంకికి చెందిన రాజేష్ కుమార్ మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకు వచ్చేందుకు సాయం చేయాలని విదేశీ వ్యవహారాల మంత్రి జయశంకర్‌ను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కోరారు. ఆ మేరకు సోమవారం ఆయనకు చంద్రబాబు లేఖ రాశారు. అద్దంకికి చెందిన పొట్టి రాజేష్‌కుమార్ భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి అమెరికాలో ఉంటూ ఫ్లోరిడాలోని జాక్సన్‌విల్లే బీచ్‌లో సముద్రంలో మునిగి చనిపోయాడు. బీచ్‌లో తన పిల్లలను రక్షించే ప్రయత్నంలో రాజేష్ ప్రాణాలు కోల్పోయాడు. రాజేష్‌కుమార్ భౌతికకాయాన్ని స్వస్థలం తెచ్చేందుకు సహాయ పడాలని జయశంకర్‌ను చంద్రబాబు కోరారు.



### అల్లూరి జయంతి వేడుకలకు చంద్రబాబు

అమరావతి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం విజయవాడలో జరిగే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొం టారు. నగరంలోని ఏ- కన్వెన్షన్ హాలులో జరిగే ఈ కార్యక్రమానికి సాయంత్రం 5.30 గంటలకు చంద్రబాబు హాజరువుతారు.

## పునరుద్ధరణ పేరుతో

# అమూల్‌కు చిత్తూరు డెయిరీ అప్పగింత

- రూ.6వేల కోట్ల ప్రజాసంపదను దోచిపెడుతున్నారు
- పాడి రైతులకు లీడర్‌కు రూ. 4 బోనస్ హామీ ఏమైంది
- అధికారంలోకి రాగానే మాట మార్చారు
- జగన్ పాలనలో సహకార వ్యవస్థ నిర్వీర్యం



అమరావతి: చిత్తూరు డెయిరీని అమూల్‌కు ధారాదత్తం చేస్తూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. దశాబ్దాల కాలం నుంచి ఉన్న సహ కార వ్యవస్థను మూసివేసేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయన్నారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డికి సోమవారం అచ్చెన్నా యుడు లేఖ రాశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార డెయిరీలతో పాటు మూతపడిన చిత్తూరు డెయిరీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి ముఖ్య మంత్రి అవగానే జగన్మోహన్‌రెడ్డి మాటమార్చి రాష్ట్రం లోని సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న విషయా న్ని ఈలేఖ ద్వారా మీదృష్టికి తీసుకువస్తున్నానన్నా రు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార డెయిరీలను బల హీనపర్చేలా గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసు కువచ్చారు. ఇప్పుడు చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పేరుతో అమూల్‌కు కట్టబెడుతుండటం దుర్మార్గం. ప్రభుత్వ నిర్ణయాలతో పాడి రైతులకు ద్రోహం చేస్తు న్నారు. మౌలిక వసతులు, ఇతర సహకార డెయిరీల ఆస్తులు కలిపి రూ.6వేల కోట్ల ప్రజాసంపదను అమూల్‌కు దోచిపెడుతున్నారు. చిత్తూరు డెయిరీని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తమ కమీ షన్లు, కేసుల మాఫీ కోసం అమూల్‌కు ఏడాదికి రూ.కోటి లీజుపై 99 ఏళ్లకు అప్పగించారు. చిత్తూరు డెయిరీకి చెందిన రూ.650కోట్ల ఆస్తులు సైతం కట్ట బెట్టారు. చిత్తూరు నగరంలో కలెక్టరేట్ సమీపాన ప్రధాన రహదారి మీద ఉన్న 33ఎకరాల స్థలంతో పాటు వి.కోట, మద నపల్లె, పీలేరు, శ్రీకాళహస్తి, పిచ్చాటూరులో చిల్లింగ్ సెంటర్లు కూడా అప్పజెప్పారు. జర్మనీ, జపాన్ వంటి విదేశాల నుంచి తెప్పించిన సామగ్రి విలువ సుమారు రూ.30కోట్లు పైనే ఉంటుంది. ఈ సంపదనంతా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అమూల్‌కు అప్పనంగా ఇస్తున్నారు. చివరకు చిత్తూ రు డైయిరీ వ్యవస్థాపకుడి విగ్రహం సైతం కూలగొట్ట డం ప్రభుత్వ టెర్రరిజానికి నిదర్శనం కాదా అని ఆచ్చెన్నాయుడు ప్రశ్నించారు. సహకార రంగ డైయిరీలను సమర్థంగా నడిపే సత్తా ఇక్కడి వారికి లేదా? స్థానికంగా ఉండే డెయిరీలను కాదని ఎక్కడో గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకురావడంలో అంతర్యం ఏమిటి? అమూల్ వల్ల ఇక్కడ ఉద్యోగాల కల్పన జరగదనే వాస్తవాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలి. ఇక్కడి ఉద్యోగాలను, సంప దను అమూల్‌కు ధారాదత్తం చేస్తున్నారు. మన పొరు గున ఉన్న కర్ణా టక, తమిళనాడు రాష్ట్రాలు అమూల్ మోసాన్ని గ్రహించి దూరం పెట్టాయి. కర్ణాటక తమ రాష్ట్రం లోని నందిని డెయిరీని, తమిళనాడు రాష్ట్రం అవిన్ డెయిరీ, పొరుగున ఉన్న తెలంగాణ విజయ డెయిరీకి మద్దతుగా నిలుస్తుండగా.. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మాత్రం గుజరాత్‌కు చెందిన అమూల్ డెయిరీకి బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరిస్తున్నారు. అమూల్ కంటే తక్కువ నిధులు అవసరమయ్యే రాష్ట్ర డెయిరీలకు మద్దతుగా నిలబడకపోవడం వెనుక కమీషన్లే కారణమా? అమూల్ వల్ల ప్రజలకు కలిగే లాభాలేమిటో ప్రభుత్వం సమాధానంచెప్పాలి. అమూ ల్ కంటే స్థానిక డెయిరీలే రైతులకు ఎక్కువ ధర చెల్లిస్తున్నాయి. వీటన్నింటినీ విస్మరించి అమూల్ కు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. ఎన్నికలకు ముందు పాడి రైతులకు లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తామనే హామీపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పారు. బోనస్‌గా రైతులకు ఏడాదికి రూ.312 కోట్లు చొప్పున ఇప్పటివరకు సుమారు రూ.,1,250 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది. ఈ నగదును రైతులకు ఎప్పుడు చెల్లిస్తారో సమాధానం చెప్పాలి?

ఇప్పటికైనా ప్రజావిరుద్ధ చర్యలు మానుకుని అమూల్‌కు దాసోహమవడం మానుకోవాలి. చిత్తూరు డెయిరీని అమూల్‌కు ధారాదత్తం చేయకుండా ఇక్కడి సహకార డైయిరీలకు ప్రభుత్వం మద్దతుగా నిలవాలి. ఇక్కడి ప్రజాసంపద పరులపాలవకుండా కాపాడాలని అచ్చెన్నాయుడు కోరారు.

# వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనం

**టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యం : పుత్తా నరసింహారెడ్డి**

కమలాపురం (చైతన్యరథం) : వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో పార్టీని అత్య ధిక మెజార్టీని గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పుత్తా నరసింహారెడ్డి కోరారు. సోమవారం నియోజకవర్గంలోని కమలాపురం పార్టీ కార్యాలయం లో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలపై అనేక విధాలుగా భారం మోపి ప్రజల్ని పీక్కుతింటున్నారని, రాష్ట్రంలో ఎక్కడ చూసి నా అశాంతి రాజ్యమేలుతోందన్నారు. 2024 ఎన్నిక ల్లో వైసీపీకి ప్రజలు చరమగీతం పాడాలని పుత్తా నరసింహారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక



వర్గ మండల, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వం రాగానే ఇంతకింత బదులిస్తాం

★ చంద్రబాబు ఉండే ఇల్లు ఒక్కటే అక్రమ నిర్మాణం.. మిగతావన్నీ జగన్‌రెడ్డికి సక్రమ కట్టడాలే
★ లింగమనేని గెస్ట్ హౌస్ అటాచ్ మెంట్‌పై ఏసీబీ కోర్టు తీర్పుకి జగన్‌రెడ్డి, అతని అవినీతి మీడియా వక్రభాష్యాలు
★ పచ్చ కామెర్లవాడికి లోకమంతా పచ్చగానే..
★ రాజధానిలో క్విడ్ ప్రోకో అని గతంలో విష ప్రచారం
★ ముఖ్యమంత్రి అయ్యాక ఎలాంటి విచారణ జరపకుండా తేలుకుట్టిన దొంగలా ఉండిపోయారు
★ ప్రజల మెదళ్లలో విషబీజాలు నాటి పబ్బం గడుపుకోవడం మీకు అవినీతితో అబ్బిన విద్య

- బొండా ఉమామహేశ్వరరావు -



**అమరావతి (చైతన్యరథం):** జగన్మోహన్ రెడ్డి అవినీతి మీడియా సాక్షి.. కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ, న్యాయమూర్తుల తీర్పులకు వక్రభాష్యాలు చెబుతోందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులతో గిట్టని వారిపై విష ప్రచారమే పరమావధిగా ముఖ్యమంత్రి, ఆయన నీలి మీడియా వ్యవహరిస్తున్నాయన్నారు. కరకట్టసాక్షిగా క్విడ్ ప్రోకో అనే వార్త రాసిన సన్నాసులంతా సాక్షి లాంటి అవినీతి పత్రికల్లోనే ఉంటారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మా ట్లాడుతూ.. అమరావతిలో ఏం క్విడ్ ప్రోకో జరిగిందో..ఎలా జరిగిందో.. ఇన్నర్ రింగ్ రోడ్డు ఎక్క డుందో సన్నాసి మీడియా సాక్షి సమాధానం చెప్పాలి. కాగితాలకే పరిమితమైన ఇన్నర్ రింగ్‌రోడ్డు కోసం చంద్రబాబు క్విడ్ ప్రోకోకి పాల్పడ్డారని చెప్పడం నిజంగా సిగ్గుమాలిన తనమే. కరకట్ట పక్కనున్న లింగమనేని గెస్ట్ హౌస్‌పై ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఒకలాఉంటే, సాక్షి మాత్రం వాటిని తనకు నచ్చినట్టు మార్చుకొని, టీడీపీ అధినేతపై బురద జల్లడానికి పాకులాడుతోందన్నారు.

### ఏసీబీ కోర్టు తీర్పుని అర్థం చేసుకోలేక తోచినట్టు ప్రచారం చేస్తున్నారు.

సాక్షి పత్రికలో పతాక శీర్షికగా ప్రచురించిన కరకట్టసాక్షిగా క్విడ్ ప్రోకో అనే కథనం రాసిన వ్యక్తికి ఆంగ్లం రాదా...లేక న్యాయస్థానమిచ్చిన తీర్పు అర్థం కాలేదా అని బొండా ప్రశ్నించారు. ఏసీబీ కోర్టు చాలా స్పష్టంగా ఈ ఆస్తిపై (లింగమనేని గెస్ట్ హౌస్) తదుపరి లావాదేవీలు గానీ, క్రయ విక్రయాలు జరపడం గానీ, ఎక్కడా తనఖా పెట్టడం గానీ కోర్టు అనుమతిలేకుండా చేయవద్దు అని చెప్పింది. న్యాయస్థానం అలాచెబితే సన్నాసి మీడియా సాక్షి నేరాలు ఘోరా లు జరిగిపోయినట్టు అభూత కల్పనలు, అసత్యాలతో దుష్ప్రచారానికి తెర లేపింది.

ప్రజల్ని నమ్మించడానికి విషప్రచారం చేయడం.. తాను అనుకున్నది జరిగాక తేలుకుట్టిన దొంగలా సైలెంట్ అయిపోవడం జగన్‌రెడ్డికి మొదట్నుంచీ అలవాటే. తండ్రి సక్రమ కట్టడం అని నిర్ధారించిన నిర్మాణాన్ని కొడుకు అక్రమ కట్టడమనడం పైశాచకత్వం కాక మరేమిటి? గతంలోకూడా అధికారంలోకి రావడానికి జగన్‌రెడ్డి ఇదేవిధంగా దుష్ప్రచారంచేసి ప్రజల్ని నమ్మించాడు. అతను చేసిన దుష్ప్రచారంలో అతి ప్రధానమైంది రాజధానిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందనడం. జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం, ఆయన నీలిమీడియా వైసీపీ అధికారం లోకి రాక ముందుచేసిన విషప్రచారాన్నే ఇప్పుడూ చేస్తున్నారు గానీ, వాస్తవాలు ఏమిటో నిగ్గు తేల్చలేదు. అధికారం చేపట్టి నాలుగేళ్లు అవుతున్నా అదే ప్రచారమా? ప్రభుత్వాన్ని నడుపుతూ రాజధానిలో జరిగిన ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై ఎందుకు నిజానిజాలు నిగ్గుతేల్చి దోషుల్ని శిక్షించలేకపోయారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఇదే సాక్షి మీడియాలో రూ. 5 లక్షల కోట్ల విలువైన భూముల్ని కొట్టేశారని ఊదరగొట్టారు. ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చి 4 ఏళ్లు దాటినా మరలా అదే ఎలుక తోలు పట్టుకొని ఉతుకుతున్నారు. అమరావతిని నాశనం చేయడానికే జగన్ ఇలా విషప్రచారం చేశారు. ముఖ్యమంత్రి అయ్యాక అమరావతి శ్మశానమని, ఎడారని, నిర్మాణానికి పనికి రాదని, చేయాల్సిన విషప్రచారమంతా చేసి, చివరకు రాష్ట్రాన్నే సర్వనాశనం చేశారు. ఆస్తులు అటాచ్ చేయడమంటే అసలు జగన్ అవినీతి అక్రమాస్తుల్లో జరిగిన అటాచ్‌లగురించే ముందు మాట్లాడాలి. ఆయన నీలి మీడియా సాక్షి పత్రిక, ఛానెల్ ఎప్పుడో అటాచ్ అయ్యాయి. సాక్షి కార్యాలయల్లోని ఫర్నీచర్ కూడా అటాచ్‌మెంట్ లోనే ఉంది. లింగమనేని గెస్ట్ హౌస్ అటాచ్ చేస్తే చంద్రబాబుకి వచ్చిన నష్టమేంటి? 2015లో జీవోనెం - 3739 ద్వారా నాటి టీడీపీ ప్రభుత్వం ఆ గెస్ట్ హౌస్ ని అప్పటి ముఖ్యమంత్రి అధికారిక నివాసంగా ప్రకటించింది. దానిపై 2020, మార్చి 10న అక్రమకట్టడం అని జగన్ నిగ్గు తేల్చారు. జగన్ అక్రమకట్టడం అంటున్న లింగమనేని గెస్ట్ హౌస్ నిర్మాణానికి అనుమతులిచ్చింది దివంగత రాజశేఖర్‌రెడ్డి. 2005లో అప్పటి ఉడా సంస్థ లింగమనేని గెస్ట్ హౌస్ నిర్మాణానికి అనుమతిచ్చింది. ఆ గెస్ట్ హౌస్‌తో పాటే కరకట్టపై అనేక నివాసాలు, ఆశ్రమాలు, ప్రకృతి వైద్యశిబిరాలు, మఠాలు, ఇస్కాన్ మందిరాలు ఉన్నాయి. చంద్రబాబు నివాసముండే గెస్ట్ హౌస్ అక్రమ కట్టడమైతే, దానితోపాటు ఉన్నవన్నీ కూడా అక్రమ కట్టడాలేగా! మరి వాటికెందుకు జగన్ ప్రభుత్వం నోటీసులివ్వలేదు? వాటిని కూల్చేస్తామని, జప్తు చేస్తామని ఎందుకు బెదిరింపులకు దిగలేదు. లింగమనేని గెస్ట్ హౌస్‌ని సీఆర్డీయే 2015, 2019లో నోటిఫై చేసింది. అక్రమ కట్టడం అయితే ఎలా నోటిఫై చేసింది? తండ్రి సక్రమ కట్టడమని అన్ని అనుమతులిస్తే, కొడుకు దాన్ని అక్రమ కట్టడంగా నిర్ధారించడం ఎలాంటి చర్య? ఇలాంటి ఉన్మాదచర్యలు జగన్ సైకో పాలనకు నిదర్శనాలు కావా? విష ప్రచారంచేయడం..ప్రజల మెదళ్లలో విషబీజాలు నాటి పబ్బం గడుపుకోవడం జగన్ రెడ్డికి అవినీతితో అబ్బిన విద్య. తనకు నచ్చని కట్టడాలు, వస్తువులు, వ్యక్తులు, వ్యవస్థలు అన్నీ అక్రమాలు.. అవినీతి ప్రతిరూపాలా? తనకు నచ్చితేమాత్రం సక్రమాలా అని బొండా ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జగన్ సైకో పాలన ప్రజలకు అర్థమైంది

ప్రజల ఆస్తి అయిన ప్రజావేదిక కూల్చడం.. చంద్ర బాబు ఇంటి పైకి రౌడీలతో దాడికి వెళ్లిన వారిని మంత్రిని చేయడం... టీడీపీ కార్యాలయంపై దాడికి తెగబడిన వారిని నియోజక వర్గ ఇన్‌ఛార్జ్‌ను చేసినప్పుడే జగన్ సైకోపాలన ప్రజలకు బాగా అర్థమైందని బొండా అన్నారు. రూ.12 నుంచి రూ.14 కోట్లతో నిర్మించిన ప్రజావేదికను కూల్చివేసినప్పుడే జగన్ రెడ్డి సైకోయిజం ప్రజలకు అర్థమైంది. ప్రజావేదిక ప్రభుత్వ ఆస్తి...దాన్ని కూల్చడమంటే ప్రజల ఆస్తిని నాశనం చేయడమే. ఈ ఇంగితజ్ఞానం కూడా లేకుండా జగన్ దాన్ని కావాలనే నేలమట్టం చేయించారు. దాన్ని కూల్చడం మంచి పద్ధతి కాదని, కనీసం ప్రతిపక్ష నేతకు క్యాంప్ ఆఫీస్‌గా వినియోగించడానికి కేటాయించాలని చంద్రబాబు కోరారు. ఆయన విజ్ఞప్తిని కూడా జగన్ ఆలకించలేదు. ప్రతిపక్ష నేతకు ఇంటి వసతి, కార్యాలయ వసతి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంటుంది. ఆ బాధ్యతతోనే గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, జగన్‌రెడ్డి కోరిన విధంగా లోటస్ పాండ్ భవనాన్ని ఆయన నివాసంగా అనుమతించింది. ప్రతిపక్ష నేతను గౌరవించాలి.. ఆయనకు ప్రభుత్వమే వసతి కేంద్రం కేటాయించాలనే కనీస జ్ఞానం జగన్‌రెడ్డికి లేదు. అదీ సైకో జగన్ రెడ్డికి.. సహాయకారి చంద్రబాబుకి ఉన్న తేడా అని బొండా వివరించారు. ప్రతిపక్ష నేత ఇంటిపైకి దాడికి వెళ్లిన తాగుబోతుకి మంత్రి పదవి ఇచ్చినప్పుడే జగన్ పైశాచికత్వం బాగా అర్థమైంది. విజయవాడకు చెందిన ఒక బచ్చా టీడీపీ కార్యాలయంపై దాడిచేయించాడని అతడికి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు కట్టబెట్టారు. ఇలాంటి దిక్కుమాలిన చర్యలతో, అవినీతి మీడియా చేతిలో ఉందని తప్పుడు రాతలు రాస్తూ, మోసాలు, అబద్ధాలతో ఎల్లకాలం ప్రజల్ని జగన్‌రెడ్డి మోసగించలేరు. జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు రూ.6 లక్షల కోట్లు మింగేశారని ఎంపరర్ ఆఫ్ కరెప్షన్ పేరుతో తప్పుడు సమాచారంతో పుస్తకాలు ముద్రించారు. ముఖ్యమంత్రి అయ్యాక దానిపై నోరెత్తకుండా తేలుకుట్టిన దొంగలా ఉండిపోయారు. జగన్ కక్ష సాధింపులు, వేధింపులు సహా, ఆయన చేసే ప్రతిపనికి, భవిష్యత్‌లో తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని బొండా ఉమా హెచ్చరించారు.

## కంప్యూటర్ యంత్రాలకు మరమ్మత్తులు చేయించాలి

- టీడీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి -




**అనంతపురం (చైతన్యరథం):** అనంతపురం జిల్లా ఉపాధి కల్పనా అధికారి కార్యాలయము నందు కంప్యూటర్ యంత్రాలకు మరమ్మత్తులు చేపించాలని జిల్లా టిడిపి మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి.తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అధికారులతో బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ దాదాపు మూడు నెలల కాలం నుండి జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీస్ నందు కంప్యూటర్లు పనిచేయకపోవడంతో ఎంప్లాయిమెంట్ కార్డ్స్ రెన్యువల్ చేయడం లేదు. నిరుద్యోగులకు చెందిన ఎంప్లాయిమెంట్ కార్డ్స్ రద్దు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. స్పందన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి స్పందిస్తూ తొందరలోనే కంప్యూటర్ యంత్రాలకు మరమ్మత్తులు చేపిస్తామని హామీ ఇచ్చారు.

# సీఐ ఆత్మహత్యకు కారకులైన ఎమ్మెల్యే కేతిరెడ్డి, డీఎస్పీ గంగయ్యలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

- రాష్ట్రంలో పోలీసుల అధికారులకు డీజీపీ, ముఖ్యమంత్రి రక్షణ కల్పించాలి

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుదు వర్లరామయ్య -

**అమరావతి (చైతన్యరథం):** తాడిపత్రి సీఐ ఆత్మహత్యకు కారకులైన డీఎస్పీ గంగయ్య, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ రాశారు. ఎన్నో చోట్ల పనిచేసి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న సీఐ ఆనందరావు తాడిపత్రిలో పనిచేస్తూ పనిఒత్తిడికి ఎందుకు గురయ్యారు? 10 నెలల క్రితం తాడిపత్రికి బదిలీపై వచ్చిన ఆనందరావు.. ఎమ్మెల్యే కేతిరెడ్డి చెప్పిన పనులు చేయలేక అడుగడుగునా తెలుగుదేశం వారిపై తప్పుడు కేసులు పెట్టలేక తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. డీఎస్పీ గంగయ్య కూడా ఎమ్మెల్యే చెప్పినట్లు తూచా తప్పకుండా చేయమని సీఐ ఆనందరావు మీద తీవ్ర ఒత్తిడి పెట్టేవారు. తప్పుడు కేసులు పెట్టలేక మనస్సాక్షికి సమాధానం చెప్పుకోలేక ఆనందరావు తీవ్ర ఆత్మక్షోభ అనుభవించారు. తాను సరిగా పని చేయలేదని తీవ్ర ఒత్తిడికి గురవుతున్నానని పదేపదే తన కుటుంబ సభ్యులు, సన్నిహితుల దగ్గర వాపోయారు. పలు దఫాలు ఎమ్మెల్యే కేతిరెడ్డి, డీఎస్పీ గంగయ్య, ఆనందరావు కులాన్ని (ఎస్సీ మాల) కించ పరిచే రీతిలో మాట్లాడేవారట. ఆనందరావు అనుమానాస్పద మరణంపై దర్యాప్తు చేయడానికి నిజాయితీపరుడైన ఒక సీనియర్ అధికారిని నియమించాలి. సీఐ అనందరావు ఆత్మహత్యకు కారకులైన ఎమ్మెల్యే కేతిరెడ్డి, డీఎస్పీ గంగయ్యపై 306 ఐపీసీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు పెట్టి వెంటనే అరెస్ట్ చేయాలి. రాష్ట్రంలో పలుచోట్ల అధికార పార్టీ నాయకుల అక్రమ ఆదేశాలు పాటించ లేక ఎంతోమంది పోలీసు అధికారులు తీవ్రఒత్తిడికి గురవుతున్నారు. రాష్ట్రంలోని పోలీస్ అధికారులకు రక్షణ కల్పించాలని డీజీపి, ముఖ్యమంత్రిని ఆ లేఖలో వర్ల డిమాండ్ చేశారు.



# టీడీపీ వాళ్ల పోస్టింగ్స్, వ్యాఖ్యలే తప్పుగా కనిపిస్తున్నాయా?

◆ వైసీపీ వాళ్లు పెట్టే అసభ్యకర వ్యాఖ్యలు, మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలు కనిపించడంలేదా?

◆ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి మహిళల్ని వేధించేవారికి వంత పాడటం బాధాకరం

◆ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ తీరుపై తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆగ్రహం

**అమరావతి (చైతన్యరథం):** ప్రశ్నించినవారికి జవాబు చెప్పలేక బూతులు తిట్టే సన్నాసులు, ప్రజల కోసం పనిచేసే వారిని ఇష్టానుసారం సోషల్ మీడియా సాక్షిగా వేధింపులకు గురిచేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నవారి పైత్యం పరాకాష్టకు చేరిందని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడతూ.. నీతివంతమైన రాజకీయాల్ని ప్రజలు స్వాగతిస్తారు. కానీ పైశాచిక ఆనందంతో ఆడబిడ్డల్ని వేధిస్తూ, వారి ఫొటోలు మార్ఫింగ్ చేసి, వాటితో అసభ్యకరమైన వీడియోలు విడుదల చేసే దుస్థితికి అధికార పార్టీ వారు వచ్చారు. అడబిడ్డలపై జరిగే దారుణాలను చిన్నవిగా చూపిస్తూ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ నంగనాచి మాటలు మాట్లాడుతున్నారు. ఆమె మాటలు వింటుంటే, ఈ నాలుగేళ్లలో ఈ నెల లోనే ఆమె నిద్రలేచి బయటకు వచ్చిందా అనే అనుమానం కలుగుతోంది. సోషల్ మీడియాలో ఆడబిడ్డలను అవమానిస్తూ పెడుతున్న కొందరు ప్రబుద్ధుల నీతిమాలిన తనం అమెకు ఇప్పుడే కనిపించిందా అని అనిత ప్రశ్నించారు. గతంలో సవాంగ్ డీజీపీగా, సుచరిత హోంమంత్రిగా ఉన్నప్పుడు, వైసీపీ వారు టీడీప వారిపై సోషల్ మీడియాలో పెట్టిన వ్యాఖ్యలు, పోస్టింగ్స్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ మర్చి పోయారా? సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన, పాలకుల అవినీతి, అరాచకాల్ని ఎత్తిచూపిన వారిపై అక్రమ కేసులుపెట్టి జైళ్లకు పంపించారు. ఆ విషయం మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ మర్చి పోయారా..లేక తెలియనట్టు నటిస్తున్నారా? రంగనాయకమ్మ వయసుని కూడా చూడకుండా, 60ఏళ్లు పైబడిన పెద్దావిడను సీఐడీ ఆఫీసులో ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్చొబెట్టారు. ఇలాంటి ఉదంతాలెన్నో ఉన్నాయి. స్థానిక మంత్రి, ఎమ్మెల్యే, ఇతర కిందిస్థాయి అధికారపార్టీ నేతల దుశ్చర్యలు, దుర్మార్గాలు, పనితీరుని ప్రశ్నించారన్న అక్కసుతో టీడీపీ మహిళానేతల్ని, కార్యకర్తల్ని ఎంతగా వేధించారో మర్చిపోయారా? ఆనాడు టీడీపీ వారు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టింగ్స్‌పై అమానుషంగా స్పందించిన వారికి ఇప్పుడెందుకు వేడిపుడుతోంది? టీడీపీ వారిని తిడుతూ పెడితే సంతోషిస్తారా? అదే టీడీపీ వారు తిరిగి అధికార పార్టీని, ముఖ్యమంత్రిని అంటే తప్పా?

**మాజీ ముఖ్యమంత్రి భార్యని అసెంబ్లీలో అవమానించి నప్పుడు ఎందుకు కేసులు పెట్టలేదు?**

శ్వేతారెడ్డి ఏం తప్పు చేసిందని ఆ అమ్మాయిని లక్ష్యంగా చేసుకొని వైసీపీ పేటీఎమ్ బ్యాచ్, సోషల్ మీడియా వాళ్లు ఆమెని దారుణంగా వేధిస్తున్నారు? శ్వేతారెడ్డి.. రెడ్డా.. చౌదరా..లేక కాపా అనేది ఇక్కడ ముఖ్యం కాదు. ఆడబిడ్డను గౌరవించాలనే ఇంగితం లేని వారు పదవుల్లో ఉండటం, ప్రజాప్రతినిధులుగా ఉండటం నిజంగా ఏపీ ప్రజల దౌర్భాగ్యమే. దేశాలు దాటి ఎక్కడో ఉండి పని చేసుకొనే ఆడపిల్లను ఇష్టమొచ్చినట్టు వేధిస్తారా? భారతిరెడ్డి గారిని టీడీపీ సోషల్ మీడియా వారు ఏదో అన్నారని గతంలో మీరు, మీ ప్రభుత్వం ఇష్టమొచ్చినట్టు మాట్లాడారు. సీఎం భార్యను ఎవరేమన్నారో చెప్పకుండా తప్పుడు కేసులతో వేధించారు. వైసీపీ పేటీఎమ్ వాళ్లు చంద్రబాబుని, అయన కుటుంబ సభ్యుల్ని ఎన్నెన్ని మాటలన్నారో ప్రజలకు గుర్తుంది. అదే టీడీపీవారు జగన్ కుటుంబసభ్యుల్ని ఎప్పుడైనా హద్దులు మీరి మాట్లాడారా? జగన్ భార్యను, ఆయన తల్లిని, చెల్లిని టీడీపీవారు ఎవరైనా సరే నోటికొచ్చినట్టు బూతులు తిట్టారా? చంద్రబాబు భార్య భువనేశ్వరిని అసెంబ్లీ సాక్షిగా అవమానించినప్పుడు ఈ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ఏమయ్యారని అనిత ప్రశ్నించారు. అప్పుడెందుకు ఆమె సుమోటోగా కేసులు పెట్టి, బూతులు తిట్టినవారిపై చర్యలు తీసుకోలేదు? చంద్రబాబు బార్యను అవమానిస్తూ, పిచ్చికూతలు కూసే వారందరికీ భవిష్యత్‌లో చుక్కలు చూపిస్తాం. మాపార్టీ మహిళా కార్యకర్తల్ని వేధిస్తున్నవారి వైఖరిని తప్పుపట్టిన చంద్రబాబుని వేలెత్తి చూపుతారా? అసలు మీకు అంతస్థాయి ఉందా అని ఈనిత ప్రశ్నించారు.

**వైసీపీ వారిపై ఏం చర్యలు తీసుకున్నారు?**

సోషల్ మీడియాలో టీడీపీవారి పోస్టింగ్స్, వ్యాఖ్యలు మాత్రమే తప్పుగా కనిపిస్తున్నాయా? వైసీపీ వారు పెట్టే అసభ్యకర కామెంట్స్, మార్ఫింగ్ వీడియోలు, ఫోటోలు మీకళ్లకు కనిపించవా? సోషల్ మీడియాసాక్షిగా టీడీపీ వారిని వేధించేవాళ్లను వేధించే వారిలో ఎంత మందిని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ అరెస్ట్ చేయించారని అనిత ప్రశ్నించారు. ఎంతమందిపై హెూంమంత్రి, డీజీపీ చట్టరపరమైన చర్యలు తీసుకున్నారు? హెూంమంత్రికి, డీజీపీకి, మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌కు వైసీపీవాళ్లు ఏమన్నా, ఏం చేసినా వారికి వినపడదు. కనపడదు... మాట్లాడరు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్న టీడీపీ వారిని పోలీస్ స్టేషన్లకు పిలుస్తున్న పోలీసులు, వైసీపీ వారిని ఎందుకు పిలవరని అనిత నిలదీశారు. వర్ర రవీంద్రరెడ్డి అనే వ్యక్తి సోషల్ మీడియాలో పెట్టే వ్యాఖ్యలు, పోస్టింగ్స్ చూస్తుంటే అతడు అసలు మనిషే జన్మ ఎలా ఎత్తాడా అన్న అనుమానం కలుగుతోంది. రవీంద్రరెడ్డిపై చర్యలు తీసుకునే దమ్ము, ధైర్యం మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌కు ఉందా అన్నారు.



రవీంద్రరెడ్డి ఫేస్‌బుక్ ఐడీ చూస్తే టీడీపీ, జనసేన మహిళల గురించి అతడు రాసే అసహ్యకరమైన పదజాలం చూస్తే ఎవరైనా అతడి పీక కోసేస్తారు. టీడీపీ, జనసేన మహిళల్ని, ఆయా పార్టీల కార్యకర్తల్ని ఎంత అసభ్యకరమైన మాటలు అంటున్నాడో, ఎలాంటి పోస్టింగ్స్, కామెంట్స్ పెడుతున్నాడో వాటికి సంబంధించిన అన్ని ఆధారాలను బయట పెడతాం. రవీంద్రరెడ్డిపై చర్యలు తీసుకునే దమ్ము, ధైర్యం మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌కు ఉందా? వైసీపీకి చెందిన రవీంద్రరెడ్డి.. జగన్ రెడ్డి అడ్డాలో ఉండి, రాసే పిచ్చిరాతలు, వాగే వాగుడు మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ కు కనిపించలేదా? ముందు అతనిపై ఏంచర్యలు తీసుకుంటుందో ఆమె సమాధానంచెప్పాలి. రవీంద్రరెడ్డి ఫేస్‌బుక్ లింక్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌కి పంపిస్తాను. ఆమె అది చదివాక ఒక ఆడబిడ్డగా స్పందించి ఏం చర్యలు తీసుకుంటారో తీసుకోవచ్చు. టీడీపీ శాసనసభ్యురాలు ఆదిరెడ్డి భవానీపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడిన వారిపై ఏంచర్యలు తీసుకున్నారో, ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఏమైందో డీజీపీ సమాధానం చెప్పగలరా అని అనిత ప్రశ్నించారు.

ఇప్పుడు జగన్ అండగా ఉన్నారని రెచ్చిపోతున్న వర్ర రవీంద్రరెడ్డి.. తరువాత ఎదుర్కొనే పర్యవసనాలు దారుణంగా ఉంటాయని అనిత హెచ్చరించారు. జగన్ సతీమణి భారతిరెడ్డితో, ఎంతో చనువుగా పక్కనే ఫోటోలు దిగడంపై ఆమే సమాధానం చెప్పాలి" అని అనిత డిమాండ్ చేశారు. (వర్ర రవీంద్రరెడ్డి, భారతిరెడ్డి పక్కనే నిలబడి చిరునవ్వులు చిందిస్తూ ఉన్న ఫోటోల్ని అనిత విలేకరులకు చూపించారు.

# సీపీఎస్ రద్దు అని చెపుతున్న ఉద్యోగసంఘ నాయకులను నమ్మకండి

**ఉద్యోగుల పోరాటన్ని తాకట్టు పెట్టిన సంఘాలు**

**జీపీఎస్ వస్తుందే తప్ప ఓపీఎస్ రాదని చెప్పగలరా?**

**- మాజీ మంత్రి కేఎస్ జవహర్ -**



**అమరావతి (చైతన్యరథం):** ఉద్యోగులను ప్రభుత్వంతో పాటు ఉద్యోగసంఘ నాయకులు సైతం మోసం చేస్తున్నారని టీడీపీ నేత, మాజీమంత్రి కేఎస్ జవహర్ విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇచ్చే తాయిలాలకు లొంగిపోయి ఉద్యోగులు చేస్తున్న పోరాటాన్ని ఉద్యోగ సంఘాలు నీరుగార్చుతున్నారని సోమవారం ఒక ప్రకటనలో జవహర్ ఆరోపించారు. సీపీఎస్ వారంలో రద్దు చేస్తానంటే రెండు చేతులతో ఓట్లు వేశారు. రద్దే లేదంటే రెండు చేతులతో భజన చేయటం ఏ పోరాటమో ఉద్యోగ సంఘాలు చెప్పాన్నారు. ఉద్యమం చేస్తున్న ఉద్యోగులపై జగన్‌రెడ్డి దాడులు చేయించినప్పుడు ఎందుకు సంఘాలు మౌనంగా ఉండిపోయాయి? ఉద్యోగులను, ఉద్యోగుల పోరాటాన్ని తాకట్టు పెట్టి వ్యక్తిగత ప్రయోజనం పొందాలనుకుంటున్నారు. ఉద్యోగులు పని ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మొన్న వరకు ఉపాధ్యాయులు, నేడు పోలీసుల వంతైంది. ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడానికేనా పోలీస్ ఉద్యోగ సంఘం పని చేస్తోంది.. పని ఒత్తిడితో సాటి ఉద్యోగులు ఇబ్బందులు పడుతుంటే మీకు పట్టవా అని ప్రశ్నించారు. సమస్యలపై చర్చిస్తేనే సంబరపడుతుంటే పరిష్కారం లేనట్లుగా భావించాలి. ఉద్యమాన్ని ఊడిగం చేపిస్తున్నారు. ప్రభుత్వం మోసం చేసింది, నాయకులు ప్రభుత్వ పంచన చేరారు. హక్కులు బాధ్యతలు రెండూ ఉద్యోగులే చేయాలి. 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చిన చంద్రబాబు ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్యోగులు గుర్తించాలని జవహర్ అన్నారు. జీతాలు ఎపుడు అందుతాయో తెలియని ప్రభుత్వ నైజం ఎండగట్టాలి. ఇంటి అద్దె అలవెన్స్ తగ్గిస్తే మాట్లాడలేని పరిస్థితి. పీఆర్సీ రిపోర్ట్ చూడని పరిస్థితి. కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదు. ఆప్షన్ ఇవ్వకుండానే ఫిక్సేషన్. ఇవ్వన్నీ ఎవరి వైఫల్యాలో చెప్పాలి. ఉద్యోగుల పక్షాన నిలిచిన ఉద్యోగ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేయడం ద్రోహం. న్యాయపరమైన డిమాండ్లు అమలు చేయకుండా పని ఒత్తిడి పెంచి ఉద్యోగులను మానసిక వేదింపులకు గురి చేస్తున్నారని జవహర్ పేర్కొన్నారు.

# జగన్ సర్కార్‌కు ధనయజ్ఞం! జలయజ్ఞం తెలియదు

**- మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి**



**కర్నూలు (చైతన్యరథం):** జగన్ సర్కారుకు ధనయజ్ఞం తప్ప! జలయజ్ఞం తెలియదని మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి వ్యక్తం చేశారు. సోమవారం కర్నూలు నగరంలో... తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన శాసన మండలి సభ్యులు బి.టి. నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవమునకు, టిడిపి కార్యకర్తల జిల్లా విస్తృతస్థాయి సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా టిడిపి నూతన జిల్లా అధ్యక్షుడు బి.టి.నాయుడుకు కోట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి కోట్ల మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజలను పాలించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో పసుపు జెండాను ఎగురవేసి తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని, చంద్రన్న రాజ్యంలో... పేదల కష్టాలు తీరుతాయని ఏ ఒక్కరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. చంద్రబాబు హయాంలో.. పథకాలన్నీ "సంక్షేమం"గా ఉంటే జగన్ పాలనలో... పథకాలన్నీ "సంక్షోభం"గా మారాయని ఆవేదన చెందారు. కర్నూలు జిల్లాను సస్యశ్యామలంగా మార్చేందుకు తాను చంద్రబాబు సహకారంతో.. గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం, ఎల్.ఎల్.సి అండర్ గ్రౌండ్ పైపులైన్ ప్రాజెక్టుల పనులను పూర్తి చేసేందుకు జీవో తీసుకువస్తే... వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత ప్రాజెక్టుల పనులను ప్రారంభించకపోవడం సిగ్గుచేటన్నారు. వైసీపీ ప్రభుత్వం ల్యాండు, శ్యాండు, వైను, మైనులను గుప్పెట్లో పెట్టుకొని దోచుకోవడం, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వస్తాయా! అని, జగన్ సర్కారును సాగనంపేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నట్లు కోట్ల తెలిపారు.

# చైతన్య రథం బస్సు యాత్రను జయప్రధం చెయ్యండి

**- మాజీ మంత్రి కోండ్రు -**



**విజయనగరం (చైతన్యరథం):** విజయనగరం జిల్లాలో ఈనెల 4వ తేదీ మంగళవారం నుంచి భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథం బస్సు యాత్ర జయప్రధం చేయ్యండి అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజక వర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ తెలిపారు. విజయనగరంలో అశోక్ గజపతిరాజు బంగ్లాలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కోండ్రు మాట్లాడుతూ అయిదు రోజుల పాటు ఈ బసూయాత్ర కొనసాగనుందని విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని అయిదు నియోజకవర్గాల్లో తిరగనున్నట్లు తెలిపారు. 4న విజయనగరం, 5న నెల్లిమర్ల, 6న చీపురుపల్లి, 7వ తేదీన రాజాం, ఎనిమిదిన బొబ్బిలి నియోజక వర్గంలో ఉంటుందన్నారు.

విజయనగరం జిల్లాలో కార్యక్రమం జయప్రదం చేయాలని కోండ్రు పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ వైసీపీ ప్రభుత్వం వైఫాల్యాలను ఎడగట్టనున్నారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసిన మానిఫెస్టో పేద మధ్యతరతి ప్రజల్లో ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారన్నారు. రాష్ట్రం నలుమూలలా ఎక్కడ చూసినా భూ ఆక్రమణలు, దాడులు ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు చేపట్టడమే పాలనగా కొనసాగిస్తూ సీఎం జగన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పదిలక్షల కోట్లకుపైగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి మళ్ళీ మంచిరోజులు రావాలంటే అది చంద్రబాబు తోనే సాధ్యం అని అన్నారు. భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీదే అఖండ విజయం అని మాజీ మంత్రి కోండ్రు ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఇంచార్జిలు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు జాబితాల పర్యవేక్షణకు టీడీపీ కమిటీ

**అమరావతి (చైతన్యరథం):** టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఓటర్ జాబితాల పరిశీలనకు 8 మంది సభ్యులతో పర్యవేక్షణ కమిటీని నియమించారు. ఈ కమిటీలో రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, పీ కృష్ణయ్య, ఎస్ రాజశేఖర్, పీ కృష్ణమోహన్, వజ్జా శ్రీనివాసరావు, చిరుమామిళ్ల ప్రసాద్, కోనేరు సురేష్ సభ్యులుగా ఉంటారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సంపద సృష్టి చేయాలన్నా సృష్టించిన సంపదను పేద ప్రజలకు పంచి పెట్టాలన్న చంద్రబాబుకే సాధ్యం

**- నరసరావుపేటలో ఐ టీడీపీ వారియర్స్ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**



**నరసరావుపేట (చైతన్యరథం) :** నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ఆదేశాల మేరకు ఐ టీడీపీ వారియర్స్ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను నరసరావుపేట మండలం పెద్దరెడ్డిపాలెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు.

చైతన్యరథం

# అది డబ్బిచ్చి చేయించుకున్న సర్వే

- రూ.8.15 కోట్లు ఇస్తే.. 24-25 ఎంపీ సీట్లు వైసీపీకి వస్తాయని టౌమ్స్ నౌ చెప్పింది
- మంత్రి కాకాణి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి
- మాజీ మంత్రి సోమిరెడ్డి



**నెల్లూరు (చైతన్యరథం):** నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్ర బహిరంగసభకు స్వచ్ఛందంగా 25 వేల మంది వచ్చారు.. మంత్రి కాకాణి పెట్టిన సభకు వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది మాత్రమే వచ్చారు.. మంత్రి కాకాణికి.. కళ్లు కనిపించకపోతే ఆస్పత్రికి వెళ్లి చూపించుకోవాలని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఏపీ గవర్నమెంట్ ఇమేజ్ పెరిగేందుకు టౌమ్స్ నౌ కు రూ.8.కోట్ల 15 లక్షలు ఇస్తే.. 24 నుండి 25 ఎంపీ సీట్లు వైసీపీకి వస్తాయని సర్వే ఇచ్చిందన్నారు. నెల్లూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అరుగురు మంత్రులే గెలుస్తారని పీకే టీమ్ రిపోర్ట్ ఇచ్చింది. 10 నెలల క్రితం 3,500 ఓట్ల తేడాతో మంత్రి కాకాణి ఓడిపోతారని రిపోర్టు ఇచ్చింది. సింహపురి యూనివర్సిటీ మంత్రి కాకాణికి పీహెచ్‌డీ ఎలా ఇచ్చింది? రాష్ట్రంలో ఎల్‌ఈడీ బల్బులు వెలుగుతున్నాయి అంటే లోకేశ్ బాబు, ఐటీ పెట్టుబడులు వచ్చాయంటే దానికి కారణం లోకేశ్ బాబు. ప్రస్తుతం కేంద్రం ఇచ్చే నిధులు కూడా వెనక్కి వెళ్తున్నాయి. మంత్రి కాకాణి ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. యువగళం పాదయాత్ర చూసి కాకాణికి రాత్రుళ్లు నిద్ర పట్టే పరిస్థితి లేదు. మీకులా మేము ఎస్సీ సబ్ ప్లాన్ ఎత్తేయలేదు, ఎస్సీ కార్పొరేషన్‌లు మూసేయలేదు, రూ.10 లక్షల కోట్లు అప్పు చేయలేదు, లక్షా 80 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టలేదు. కరోనా సమయంలో రైతుల దగ్గర పుట్టికి 200 కిలోలు ఎక్కువ తీసుకున్నారు. ఇప్పటికీ రూ.20 కోట్లు నెల్లూరు జిల్లాలో రైతులకు రవాణా ఖర్చులు, గోనె సంచులకు చెల్లించాలి. 2004లో రాజశేఖర్ రెడ్డికి సింగిల్‌గా వచ్చే దమ్ము లేక టీఆర్ఎస్, సీపీఐ, సీపీఎంతో పొత్తుపెట్టుకున్నారని జగన్మోహన్‌రెడ్డిని చెప్పమనండి.. మాకు దమ్ములేక జనసేనతో పొత్తు పెట్టుకుంటున్నామని చెబుతాం. యువగళం బహిరంగ సభను సక్సెస్ చేసిన సర్వేపల్లి ప్రజలకు రుణపడి ఉంటాను. ఏదైనా విషయం మాట్లాడితే సమాధానం చెబుతాం.. నోరు పారేసుకోకు.. మేమూ మాట్లాడగలమని మంత్రి కాకాణిని సోమిరెడ్డి హెచ్చరించారు.

# ఇంకెన్నాళ్ళు ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు...!

- దొంగ సర్వేలపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఫైర్ -



**భీమిలి (చైతన్యరథం):** ప్రజలను మభ్యపెట్టే దొంగ ప్రకటనలతో వైసీపీ కాలం వెలిబుచ్చుతుందని, ఇలాంటి చౌకబారు ప్రకటనలకు స్వస్తి పలకాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. రాష్ట్రంలో వైసిపీ ప్రభుత్వం 175/175 అసెంబ్లీ స్థానాలు అని 25 ఎంపీ స్థానాలకు 25 కైవసం చేసుకుంటామని దొంగ ప్రకటనలు, దొంగ సర్వేలు చేయడం జగన్ రెడ్డి సర్కార్ మానుకోవాలని అన్నారు. సోమవారం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడుతూ ఈ నాలుగేళ్లలో ఏ అభివృద్ధి చేశారని.. రానున్న ఎన్నికల్లో వైసిపీ విజయడంకా మోగిస్తున్నరని గంటా నూకరాజు ప్రశ్నించారు. లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని.. సామాన్య ప్రజలు దగ్గర నుండి ఉద్యోగస్తుల వరకు అందరూ కూడా ఎదురు చూస్తున్నారని.. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా.. వైకాపాను ఇంటికి ఎప్పుడు పంపిద్దామా..? అనే ఆలోచనలో ఉన్నారని చెప్పారు. బహుశా మీరు డబ్బులిచ్చి చేయించిన సర్వేలు చెప్పిన మాట మీకు కాదేమో ఒకసారి పరిశీలన చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టర్ల బిల్లులను వందల కోట్ల రూపాయలు పెండింగ్‌లో పెట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదని ఆరోపించారు. రాష్ట్రానికి రావలసిన ఐటీ కంపెనీలు, ఇతర కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోవడానికి కారణం ఎవరని వ్యాఖ్యానించారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థుల చేత గంజాయి రవాణా చేయించి వారి జీవితాలను నాశనం చేస్తున్నారని గంటా మండిపడ్డారు. వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలే ఐరన్ రెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారని, అది ఓర్వలేక ఇలాంటి దొంగ సర్వేలతో తప్పుడు నివేదికలను సొంత పేపర్లో రాయించికొని ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. మీకు దమ్ముంటే ఇప్పటికిప్పుడు అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ చేసారు. పాలన అంతా చిన్నాన్న హత్య కేసుల నిందుతులను కాపాడుకోవడం ఢిల్లీ చుట్టూ తిరగడానికే సరిపోయిందని, ఇక ఇలాంటి చౌకబారు ప్రకటనలకు స్వస్తి పలకాలని గంటా నూకరాజు ఆరోపించారు.

# మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని మర్యాదపూర్యకంగా కలిసిన గిరిజన నాయకులు



**లక్కవరపుకోట (చైతన్యరథం):** విజయనగరం జిల్లా, లక్కవరపుకోటలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన శృంగవరపు కోట నియోజకవర్గ గిరిజన ముఖ్యనాయకులు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అందరం కలిసి కట్టుగా పనిచేసి, ఎల్లప్పుడు తెలుగుదేశం పార్టీకీ అండగా వుంటామని, నియోజకవర్గంలో మిమ్మల్ని ఎమ్మెల్యేగా, చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసే బాధ్యత మా గిరిజన నాయకులు తీసుకుంటామని చెప్పారు. అలాగే భవిష్యత్ రోజుల్లో గిరిజనులకి మీరు, తెలుగుదేశం పార్టీ అండగా వుండాలని కోరారు. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వ అన్యాయాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు, వేపాడ మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మీ, వీలుపర్తి మాజీ సర్పంచ్ అప్పారావు, చామలాపల్లి రవి కుమార్, విశాఖ పార్లమెంట్ కమిటీ మెంబర్ రొంగలీ త్రిమూర్తులు, విశాఖ పార్లమెంట్ ఎస్టీ సెల్ మెంబర్ గుర్రప్ప దేముడు, ఎస్.కోట నియోజకవర్గ ఎస్టీ సెల్ కమిటీ మెంబర్ దాసరి సత్యం, కడకొండ దేముడు రాము, లక్ష్మణ, సూర్యనారాయణ, గిరిజన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, లోకేష్‌లను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

- లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి ఓర్వలేక లోకేష్ పై విమర్శలు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి(చైతన్యరథం):** లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజా స్పందన చూసి ఓర్వలేక లోకేష్‌పై అధికార పార్టీ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. అమరావతిలో సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత గతాన్ని మరిచిపోయి జగన్ వేసే ముష్టి కోసం నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, చంద్రబాబు, లోకేషలను విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. పోతుల సునీత పనిగట్టుకుని మరీ మానాయకుడిపై అబద్ధాలు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే కాకుండా అమరావతిని అటవిక ప్రాంతంగా మార్చేసారని రమేష్ ధ్వజమెత్తారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను గాలికొదిలేసిన జగన్ సంక్షేమం పేరుతో పేదలను బిచ్చగాళ్లను చేస్తున్నారని అన్నారు. రూ.10 లు పేదలకు పంచి రూ.90 కొట్టేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే జగనన్న సురక్ష పథకాల పేరుతో పేదలకు ఎర వేస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో విద్యుత్ ఛార్జీలు ఏడుసార్లు పెంచారని, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారని, నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో సామాన్యుడు బతికే పరిస్థితిలేదన్నారు. ఎవరెన్ని చెప్పినా వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని రమేష్ పేర్కొన్నారు.

# తగ్గేదే లేదు...

◆ఉత్సాహంగా టీడీపీ భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథయాత్రలు ◆ వేలాదిగా పాల్గొన్న కార్యకర్తలు

◆ మినీ మేనిఫెస్టోపై ప్రజలకు వివరించిన నేతలు

టీడీపీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రారంభమైన భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథయాత్రలు రాష్ట్రమంతటా ఉత్సాహంగా సాగుతున్నాయి. సోమవారం కాకినాడ, గుంటూరు, చిత్తూరు, అనంతపురం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో జరిగిన బస్సు యాత్రల్లో ఆయా ప్రాంతాల నాయకులు పాల్గొని మినీ మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

**జోన్ - 2లో..**

తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథయాత్ర సోమవారం జోన్-2 పరిధిలోని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిర్వహించారు. ప్రత్తిపాడు టీడీపీ ఇంఛార్జి వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో ఎర్రవరం నుండి బస్సుయాత్ర ప్రారంభమైంది. సిరిపురంలో అంబేద్కర్, చినశంకర్లపూడిలో ఎన్టీఆర్, ఉత్తరకంచిలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ హయాంలో వేసిన ఉత్తర కంచి- ఒమ్మంగి రోడ్, వైసీపీ హయాంలో అభివృద్ధికి నోచుకోని ఒమ్మంగి- శరభ వరం రోడ్డు, శరభవరంలో నిరుపయోగంగా ఉన్న జగన్ హౌస్ సైట్స్, శరభవరంలో ప్రారంభం కాని రైతు భరోసా కేంద్రం వద్ద సత్యప్రభ, తదితరులు సెల్ఫీలు దిగారు. అనంతరం శరభవరంలో సత్యప్రభ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు.

ఈ సభలో ముఖ్య అతిధిగా శాసనమండలి మాజీ వైస్ ఛైర్మన్, రామచంద్రపురం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కోసం మినీ మేనిఫెస్టోలో ఆరు పథకాలను ప్రవేశపెట్టామని చెప్పారు. టీడీపీ హయాంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను వైసీపీ పాలనలో రద్దు చేశారని విమర్శించారు. జగన్ సంక్షేమ పథకాల అమలులో కూడా ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారని, అప్పులు తెచ్చి పేదవాడి పేరు అడ్డం పెట్టుకుని సొంత ఖజానాకు తరలించుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు టీడీపీ మినీ మేనిఫెస్టో రాగానే ఎలా సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నారని, సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేయగల సత్తా టీడీపీకి ఉందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే మహిళలు, యువత, రైతులు, బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకుని ఈ మినీ మేనిఫెస్టోలో హామీలిచ్చామని చెప్పారు. ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని సృష్టించి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని ప్రకటించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, తిరిగి రాష్ట్రం ప్రగతిపథంలో పయనించాలంటే చంద్రబాబును సీఎంను చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పరిపాలనలో ఘోరంగా విఫలమైన జగన్ రెడ్డి వచ్చే ఎన్నికలలో అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ప్రతి బూలింగ్ బూతులో మన ఓట్లు మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ పథకాలకు వైసీపీ రంగులు వేసుకోవడం మినహా జగన్ హయాంలో సాధించింది ఏమీ లేదని విమర్శించారు. సంపూర్ణ మద్యనిషేధం చేయిస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి ఇప్పటికి లక్ష కోట్ల మద్యం

నేటి
(04-07-2023)
టీడీపీ బస్సు యాత్రల వివరాలు

జోన్-1లోని విజయనగరం పార్లమెంట్‌లోని విజయనగరం నియోజకవర్గంలో అశోక్ గజపతిరాజు బంగ్లా నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

జోన్-2లోని కాకినాడ పార్లమెంట్‌లోని తుని నియోజకవర్గం గోపాలపట్నం గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

జోన్-3 గుంటూరు పార్లమెంట్‌లోని తెనాలి నియోజకవర్గంలో సంగం జాగర్లమూడి లాకుల నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

జోన్-5 కర్నూలు పార్లమెంట్‌లోని పత్తికొండ నియోజకవర్గంలోని మద్దికెర నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

తాగించారని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలకు అడ్డూ అదుపు లేదన్నారు. అందుకే చంద్రబాబు మినీ మేనిఫెస్టోతో ప్రజలను ఆదుకోవడానికి ముందుకు వచ్చారని చెప్పారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే టిడిపిని గెలిపించాలని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రత్తిపాడులో వరుపుల రాజా కలలుగన్న అభివృద్ధిని సాధించేందుకు, సంక్షేమ పథకాలు అమలు చేసుకునేందుకు ఆయన సతీమణి వరుపుల సత్యప్రభను గెలిపించాలని సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కేఎస్ జవహర్ మాట్లాడుతూ దళితులు నా మేనమామలని చెప్పి మభ్యపెట్టి ఓట్లేయించుకున్న జగన్ అధికారంలోకి రాగానే దళితుల పైనే వేధింపులు మొదలు పెట్టారని మండిపడ్డారు. మాస్కులు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ను పిచ్చి వాడని ముద్రవేసి చంపేశారని, అక్రమ ఇసుక రవాణా గురించి ప్రశ్నించిన పాపానికి వరప్రసాద్ అనే యువకుడికి శిరోముండనం చేశారని, ఇలా చెప్పుకుంటూపోతే దళితులపై వైసీపీ పాలకుల హత్యలు, అత్యాచారాలకు అంతు లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ అరాచక పాలనకు వ్యతిరేకంగా వచ్చే ఎన్నికలలో దళితులు గుణపాఠం చెప్పాలని జవహర్ కోరారు. వైసీపీ పాలనలో పేదలకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. మతం పేరిట సమాజాన్ని విడదీయాలని జగన్ కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. జగన్ నలుచెరగులా రెడ్డిగార్ల పెత్తనమేనని, అతనికి సామాజిక స్పృహ లేదని ఆరోపించారు. వరుపుల రాజా మన మధ్య లేకున్నా టీడీపీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని జవహర్ తెలిపారు.

కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఈ దేశంలో శ్రీకారం చుట్టిందే తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ అందిస్తే, చంద్రబాబు సంపద సృష్టించి సంక్షేమం పంచారని చెప్పారు.

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపెల్ల రాజేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసి వందలాది మంది పోలీసులతో వేధింపులకు గురి చేయడం వల్లే వరుపుల రాజా తనువు చాలించారని చెప్పారు. 2019లో జగనన్న ఏదో ఉద్ధరించేస్తారని తాను కూడా వైసీపీ కోసం పని చేశానని, కానీ ఇప్పుడు భ్రమలు వీడి టీడీపీ కోసం పని చేయడానికి వచ్చానని తెలిపారు. తల్లిని, చెల్లిని తరిమేసిన జగన్మోహన రెడ్డి రాష్ట్ర ప్రజలను ఏదో ఉద్ధరిస్తాడనుకోవడం అవివేకమని విమర్శించారు. అవినీతి కేసుల్లో కూరుకుపోయిన జగన్ కోడికత్తి డ్రామాలు, గొడ్డలితో బాబాయిని చంపి గగ్గోలు పెట్టిన జగన్ అధికారం దక్కించుకున్నాక రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. స్వర్గీయ వరుపుల రాజా ఆత్మశాంతి కోసం సత్యప్రభను గెలిపించాలని రాజేష్ విజ్ఞప్తి చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు మాట్లాడుతూ నాలుగేళ్ల వైసీపీ పాలనలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. వైసీపీ అప్పులు చేసి రాష్ట్ర పాలన సాగిస్తోందని, చంద్రబాబు అధికారంలో ఉంటే సంపద సృష్టించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తారని వివరించారు. యువత, మహిళలు, రైతులు, బీసీలు.. ఇలా అందరి సంక్షేమానికి చంద్రబాబు మినీ మేనిఫెస్టోలో

17లో..





చైతన్యరథం

# తగ్గేదే లేదు...





16వ పేజీ తరువాయి..

వరాలు ప్రకటించారని రమణబాబు తెలిపారు. ఈ సభలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర పావని, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథబాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శులు కటకంశెట్టి ప్రభాకర్, విఎస్ఎన్ రాజు, టీడీపీ జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, కాకినాడ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, నాయకులు మోది నారాయణస్వామి, భాస్కరరావు, పత్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

**జోన్ - 3లో..**

గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం, ఏటుకూరు సెంటర్లో శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించి బస్సు యాత్ర ప్రారంభించారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు స్వాగతం పలికారు. కొత్తపేటలో టీడీపీ హయాంలో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ని తొలగించడాన్ని చూపిస్తూ సెల్ఫీ ఛాలెంజ్ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద తెదేపా హయాంలో నిర్మించిన అన్న క్యాంటీన్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ నిర్వహించారు. బస్టాండ్ వద్దకు వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. పాత గుంటూరులో తెదేపా హయాంలో నిర్మించిన మోడరన్ పోలీస్ స్టేషన్ వద్ద, బీఆర్ స్టేడియం వద్ద తెదేపా హయాంలో నిర్మించిన బీసీ హాస్టల్ దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. పాత గుంటూరులో ఎన్.ఎస్ రామయ్య మండపంలో వర్తక వాణిజ్య సంఘ నాయకులతో చర్చా గోష్టి కార్యక్రమం నిర్వహించారు. పాత గుంటూరు, నందివెలుగు రోడ్డులో తెదేపా హయాంలో ప్రారంభించిన బ్రిడ్జిని చూపిస్తూ, ఎన్టీఆర్ మానస సరోవరం పార్కుని చూపిస్తూ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. రచ్చబండ జరిగే ఎల్.ఆర్ కాలనీ రోడ్, వినాయక టెంపుల్ సెంటర్‌కు భారీ వాహన ర్యాలీతో చేరుకున్నారు. రచ్చబండ కార్యక్రమంలో సుమారు 1500 మంది ప్రజలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ .. తూర్పు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు టీడీపీ హయాంలో చేపట్టామన్నారు. టీడీపీ హయాంలో పాత గుంటూరు పోలీస్ స్టేషన్‌ని మోడరన్ పోలీస్ స్టేషన్ గా తీర్చిదిద్దారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ ని పడగొట్టి నాలుగేళ్ళు దాటింది... ఇంతవరకు కొత్త భవనం పనులు మొదలు పెట్టలేదన్నారు. తెదేపా హయాంలో బీసీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ 90 శాతం పూర్తవ్వగా... మిగిలిన 10 శాతం పనులు కూడా వైకాపా ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందన్నారు. భవిష్యత్తుకు భరోసాకు అర్ధం జరుగుతున్న అభివృద్ధిని కొనసాగించడమే, వైకాపా పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి పోయిందన్నారు. తూర్పు నియోజకవర్గంలో మైనార్టీలు అధిక సంఖ్యలో ఉన్నారు, మైనార్టీల అభివృద్ధి కోసం చంద్రబాబు అనేక పధకాలు అమలు చేశారు, మైనార్టీల పథకాలన్నీ జగన్‌రెడ్డి రద్దు చేసారన్నారు. రంజాన్ తోఫా, మసీదుల మరమ్మత్తు, దుల్హన్ పథకం, విదేశీ విద్య, షాదీఖానాల అభివృద్ధి ఇలా అనేక పథకాలు జగన్ రెడ్డి రద్దు చేసారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోని వివరించడం కోసమే భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, అలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, యరపతినేని శ్రీనివాసరావు, గుంటూరు పశ్చిమ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర, బాపట్ల నియోజకవర్గ ఇంచార్జ్ వేగేసన నరేంద్ర వర్మ, నరసరావుపేట ఇంచార్జ్ చదలవాడ అరవిందబాబు, తూర్పు నియోజకవర్గ పరిశీలకులు గూడపాటి శ్రీనివాస్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు చిట్టాబత్తిన చిట్టిబాబు, దాసరి రాజా మాష్టారు, మానుకొండ శివప్రసాద్, మద్దిరాల ఇమ్మానుయేల్, కలవటవు బుచ్చిరామ్ ప్రసాద్, కూచిపూడి విజయ, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్, జిల్లా తెలుగు విద్యార్థి అధ్యక్షుడు మన్నవ వంశీ కృష్ణ, జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు షేక్ జానీ బేగం, కార్పొరేటర్లు యల్లావుల అశోక్ యాదవ్, ముప్పవరపు భారతి, పోతురాజు సమత, ఈరంటీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**జోన్ - 4లో..**

భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర జోన్ - 4 లోని చిత్తూరు పార్లమెంటు పరిధిలోని చంద్రగిరి నియోజకవర్గం, యర్రావారిపాళెం, చిన్నగొట్టికల్లు మండలాల్లో తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జి పులివర్తి నాని ఆధ్వర్యంలో విజయవంతంగా సాగింది. భాకరాపేటలో జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తలకోన సిద్దేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి సాయబులపల్లికు యాత్ర చేరుకుంది. మసీద్‌లో ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం చిన్నగొట్టికల్లు మండలం, రంగన్నగారిగడ్డ గ్రామానికి చేరుకుంది. రంగన్నగారిగడ్డ గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ జన్మభూమి, అమరావతి, హైటెక్ సిటీ, స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ల సృష్టి కర్త మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జోన్ 4 భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య బస్సు యాత్ర ఇక్కడికి విచ్చేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ ధర రూ.450 ఉండేది. అందులో మళ్లీ సబ్సిడీ కూడా వచ్చేది. ఇప్పుడు గ్యాస్ సిలిండర్ ధరను రూ.1250కి చేరింది. సబ్సిడీ కూడా ఎత్తేశారు. రాష్ట్ర ప్రభుత్వం 5 కిలోల రేషన్, కేంద్ర ప్రభుత్వం మరో 5 కిలోల రేషన్ బియ్యాన్ని ఇవ్వాలి. కానీ 5 కిలోల మాత్రమే ఇచ్చి మరో 5 కిలోల మద్యం ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళల కోసం మహిళాశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ఉచితం చేస్తుంది. అలాగే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తుంది. 18 నుంచి 49 సంవత్సరాల వయస్సు గల మహిళలకు నెలకు రూ.1500 ఇవ్వనుంది. యువనిధి పథకం కింద నిరుద్యోగ యువతకు రూ.3వేలు ఇస్తాం. అలాగే 20 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. ప్రతిఏటా రైతులకు 20వేలు ఇస్తాం. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకువస్తాం. వైసీపీ ప్రభుత్వం 4 ఏళ్లలో 8సార్లు కరెంటు చార్జీలు పెంచడమే కాకుండా సర్ చార్జీల పేరుతో దోచేస్తోంది. పింఛన్‌ను 200 నుంచి వెయ్యి, వెయ్యి నుంచి రూ.2 వేలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడిదే. పేదలను ధనవంతులు చేసే మహత్తర కార్యక్రమం కూడా చేపట్టనున్నారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలే కాకుండా దసరాకు మరిన్ని పథకాలు ప్రకటిస్తారన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 9 ఏళ్లుగా అధికారంలో ఉన్నారు. మొదట 5ఏళ్లు రూలింగ్‌లో లేమన్నారు. ఈ 4ఏళ్లలో ఏం అభివృద్ధి చేసారో చెప్పాలి. 2014లో గెలిచిన తర్వాత 2018లో ఎన్నికల ముందు వచ్చి స్వీట్స్, వాచీలు, చీరలు పంచారు. ఎంపీటీసీ ఎలక్షన్స్‌లో వైసీపీ చేస్తున్న దౌర్జన్యాలు చూసి అధినేత చంద్రబాబు ఆదేశాలతో పోటీ నుంచి విరమించుకున్నాం. సర్పంచ్ పదవులకు వేలం పెట్టిన విషయం కూడా తెలిసిందే. మళ్లీ ఎలక్షన్స్ వస్తున్నాయి. చెవిరెడ్డి దగ్గర నుంచి చీరలు, జాకెట్లు, వాచీలతో పాటు లక్ష్మీ డాలర్ కూడా వస్తుంది. ఓటుకు 5 నుంచి 10 వేలు ఇస్తారు. అన్నీ తీసుకుని తెలుగుదేశం పార్టీకి ఓటు వేయండి. ఆ సొమ్ము అంతా ప్రజల డబ్బే. 2024లో గెలిచిన 6 నెలల్లో వెనుకబడిన ప్రాంతాలైన యర్రావారిపాళెం, చిన్నగొట్టికల్లు మండలాల్లో టమోటా,



18లో..

# తగ్గేదే లేదు...











17వ పేజీ తరువాయి..
మామిడి పంట కోసం కోల్డ్ స్టోరేజ్‌లు తెస్తానన్నారు. ఉద్యోగాలు రావాలంటే పరిశ్రమలు రావాలి... పరిశ్రమలు రావాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలి. కొందరు వైసీపీ నాయకులు టీడీపీలోకి రావాలని చూస్తున్నారు. అందరినీ స్వాగతిస్తాం. అందరినీ గౌరవిస్తాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పనపాక లక్ష్మి, మాజీ మంత్రి పరసారత్నం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఇన్చార్జీలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భానుప్రకాష్ నాయుడు, మురళీ, లెనిన్ , నరసింహ ప్రసాద్, మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**జోన్ -5లో..**

భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్ర కార్యక్రమం గుంతకల్ నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్. జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పామిడి మండల కేంద్రం నుండి ప్రారంభమైంది. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు యాత్రకు స్వాగతం పలికారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం పూర్తయి అధ్వాన్నస్థితికి చేరుకున్న టిడ్కో ఇళ్ళను నాయకుల బృందం సందర్శించి సెల్ఫీ దిగారు. మధ్యాహ్నం 12.15 గంటలకు టిడ్కో ఇళ్ళ వద్ద నుంచి ర్యాలీగా యాత్ర పామిడిలో సాగింది. మధ్యాహ్నం 1.00 గంటలకు గుత్తి పట్టణానికి చేరుకుంది. అనంతరం రాల్యీగా యాత్ర సాగింది. గుత్తి పట్టణంలో తెదేపా ప్రభుత్వహయాంలో ప్రారంభమై ఆగిపోయిన మెగా వాటర్ ప్రాజెక్టును సందర్శించి సెల్ఫీ దిగారు.

మధ్యాహ్నం 1.55 గంటలకు గుత్తి పట్టణ సమీపంలో దాదాపుగా పూర్తికావచ్చి అధ్వాన్నస్థితికి చేరుకున్న టిడ్కో ఇళ్ళను నాయకుల బృందం సందర్శించి సెల్ఫీ దిగారు. మధ్యాహ్నం 2.50 గంటలకు యాత్ర బృందం పాతకొత్తచెరువుకు చేరుకుంది. అక్కడి ప్రజలు, కార్యకర్తలు బస్సు యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం తెదేపా సూపర్- 6 పథకాలను ప్రజలకు వివరించారు. భోజన విరామం అనంతరం యాత్ర ముందుకు సాగింది. సాయంత్రం 4.10 గంటలకు గుంతకల్ పట్టణ సమీపంలోని తిమ్మాపురం గ్రామం వద్ద స్థానిక వైసీపీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి అక్రమంగా తవ్వి డంప్ చేసిన ఎర్ర మట్టి దిబ్బలను సందర్శించి నాయకుల బృందం సెల్ఫీ దిగింది. సాయంత్రం 4.30 గంటలకు గుంతకల్ పట్టణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన పాలిటెక్నికక్ కళాశాల ప్రాంతాన్ని సందర్శించి సెల్ఫీ దిగారు. సాయంత్రం 5.00 గంటలకు పాత గుంతకల్లులో వాల్మీకి విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం మస్తాన్‌వలి దర్గాలో ప్రార్థనలు, స్థానిక బీరప్ప సర్కిల్ వద్ద కనకదాసు విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. సాయంత్రం 5.40 గంటలకు గుంతకల్ పట్టణంలో వృధాగా ఉన్న మైనార్టీ కళాశాల, హాస్టల్ భవనాలను నాయకుల బృందం సందర్శించి సెల్ఫీ దిగారు.

సాయంత్రం 6.20 నిమిషాలకు గుంతకల్ పట్టణంలో పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో యాత్ర బృందం పాల్గొంది. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబు పథకాలను జిల్లా నాయకులు ప్రజలకు వివరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయంత్రం 7.55 నిమిషాలకు కసాపురం రోడ్డులో అర్ధాంతరంగా నిలిచిపోయిన అంబేడ్కర్ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్. జితేందర్‌గౌడ్‌తో పాటు అనంతపుం పార్లమెంటు అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంటు అధ్యక్షుడు బీకే పార్థసారధి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోట్ల సుజాతమ్మ, అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకరచౌదరి, కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు అలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు గోవర్ధనరెడ్డి, ఏపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు కరణం రామమోహన్, జి. ఆదెన్న, ఏపి రాష్ట్ర బోయ ఫెడరేషన్ కన్వీనర్ పూల నాగరాజు, ఏపి రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల విజయ్‌కుమర్, జి. వెంకటశివుడు యాదవ్, దేవళ్ళ మురళి, కమతం కాటమయ్య, కురుబ శివబాల, అనంతపుం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి జి. శ్రీధర్ చౌదరి, జిల్లా సీనియర్ నాయకుడు కేసీ హరి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్. పవన్‌కుమార్ గౌడ్, అనంతపురం పార్లమెంటు డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జె. గౌస్ మొద్దీన్, మాజీ మేయర్ స్వరూప, వందల సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.


టీడీపీ నిర్మించిన ఇళ్లకు వైసీపీ రంగులు

## 5. పేదలందరికీ ఇళ్లు

**హామీ :** ఇళ్లులేని పేదలందరికీ ఎటువంటి వివక్షా లేకుండా పక్కా ఇళ్లు కట్టిస్తాం .

**అమలు :** ప్రస్తుతం జరుగుతున్న పక్కా ఇళ్ల నిర్మాణ తీరును చూస్తే పేదల సొంతింటి కల నెరవేరని కలగా మారింది. గత తెలుగుదేశ ప్రభుత్వం మంజూరు చేసిన 3 లక్షల ఇళ్లను రద్దు చేసి తమ పార్టీ వారికి, అస్మదీయులకు ఇచ్చుకొని తమ వివక్ష మానసికతను చాటుకున్న జగన్ రెడ్డి.

**హామీ :** ఐదేళ్లలో 25 లక్షల పక్కా ఇళ్లు కట్టిస్తాం

**అమలు :** గత నాలుగేళ్లలో జగన్ రెడ్డి పూర్తి చేసినది కేవలం 823ఇళ్లు మాత్రమేనని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వమే వెల్లడించింది.

**హామీ :** పేదలకు ఇళ్ల స్థలాలిచ్చి, రిజిస్ట్రేషన్ చేసి, ఇళ్లు కట్టిస్తాం

**అమలు :** భారీ స్థాయిలో రూ.7వేల కోట్లకు పైగా అవినీతికి పాల్పడి అక్కరకు రాని స్థలాలను పేదలకు ఇచ్చి, కోరుకున్న వారికి తామే ఇళ్లు కట్టిస్తామన్న మాట గాలికి వదిలేయడం వల్లనే కదా ముందుకు సాగని పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం.

**హామీ :** అక్క, చెల్లెమ్మల పేరుతో ఇళ్ల రిజిస్ట్రేషన్

**అమలు :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలోనే ఈ నిబంధన ఉంది. దీనికి క్రెడిట్ కొట్టేయాలని చూడడం ఎంత మేరకు సబబు?

**హామీ :** డబ్బు అవసరమైతే పేదలకు కట్టే ఇంటిమీద పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇప్పిస్తాం

**అమలు :** పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణ లక్ష్యం పూర్తిగా గాడి తప్పడంతో, లబ్ధిదారులకు గడువు విధించి ఆ లోపల కట్టకపోతే రద్దు చేస్తామని బెదిరిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం. హామీ ఇచ్చిన మేరకు పావలా వడ్డీకే రుణాలు ఇప్పిస్తే ఈ దైన్య స్థితి వచ్చేది కాదు కదా.




## 6. ఫీజు రీయంబర్స్‌మెంట్

**హామీ :** పేదవారి చదువులకు అయ్యే ఖర్చును పూర్తిగా భరిస్తాం

**అమలు :** మాట మరిచి వార్షిక ఫీజును రూ.30-70వేలుగా కుదించి రూ.30వేలు కూడా ఇవ్వటం కూడా గగనం అవుతున్న స్థితి. దీంతో చదువు పూర్తి చేసుకున్న వారు సర్టిఫికెట్లు పొందలేక నానా ఇబ్బందులు పడుతున్న వాస్తవ పరిస్థితి.

**హామీ :** వసతి, భోజనాల కోసం ఏటా రూ.20వేల సహాయం

**అమలు :** మడమ తిప్పి ఈ సహాయాన్ని సంవత్సరానికి రూ.10వేలు, రూ.15వేలు, రూ.20వేలుగా మార్చి, ప్రభుత్వ లెక్కల ప్రకారమే సగటున రూ.9వేలు అందిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం. ఈగలు, దోమల దాడి, దుర్గంధ పరిస్థితుల్లో ప్రభుత్వ వసతి గృహాల్లో నానా ఇక్కట్లు పడుతున్న పేద విద్యార్థులు.

చైతన్యరథం

# గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు వెంటనే చేపట్టాలి

- ఎంతో ప్రయోజనకరమైన ప్రాజెక్టుపై ప్రభుత్వం చొరవ చూపాలన్న ప్రత్తిపాటి
- గుంటూరులో నల్లమడ రైతు సంఘం నిరాహార దీక్షలకు ప్రత్తిపాటి సంఘీబావం



**గుంటూరు (చైతన్యరథం) :** గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి వెంటనే పనులు చేపట్టాలని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. గుంటూరు కలెక్టరేట్ వద్ద నల్లమడ రైతు సంఘం నిరాహార దీక్షలకు తెదేపా తరఫున ప్రత్తిపాటి పుల్లారావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పనులు పూర్తయితే ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, పర్చూరు మండలాల పరిధిలో 50 గ్రామాల్లో తాగు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన పని చేపట్టడంలో జరుగుతున్న జాప్యం బాధాకరమన్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో గుంటూరు ఛానల్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2019 జనవరిలో రూ.274 కోట్లకు అనుమతులిచ్చి జీవో కూడా జారీ చేశామన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఒక్క అడుగు కూడా ముందుకెళ్లకపోవడం దురదృష్టకరమని తెలిపారు. చంద్రబాబు ఇచ్చిన జీవోను ఎందుకు అమలు చేయాలనే కక్షసాధింపు చర్యల కూడా కనిపిస్తోందన్నారు. ఏ ప్రభుత్వం జీవో జారీ చేసినా.. ప్రజా ప్రయోజనాలు కాపాడటానికి ఇచ్చిందా లేదా అనేది సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు, 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టును అశ్రద్ధ చేస్తున్నారని పేర్కొన్నారు. రివర్స్ టెండర్ పేరుతో సమీక్ష చేసి కూడా ముందుకు తీసుకెళ్లలేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. రైతుల ప్రయోజనాలు, 50 గ్రామాల తాగునీటి అవసరాలను గుర్తించాలని ప్రత్తిపాటి అన్నారు. వైకాపా ప్రభుత్వం సమస్య పరిష్కార దిశగా ఆలోచన చేయకుండా మొండి వైఖరితో ముందుకెళ్తోందని ప్రత్తిపాటి దుయ్యబట్టారు.

నల్లమడ రైతు సంఘం నేతల దీక్షలను చూసైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి అత్యంత ప్రయోజనకరమైన గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించి దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతు సంఘం నేతలు చేస్తున్న దీక్షలు విజయవంతం కావాలని... సఫలీకృతం అవ్వాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

# ఇది రాష్ట్రమా..? రావణ కాష్టమా..?

- వైసీపీ నాయకుల వేధింపులకు ఆత్మహత్యాయత్నం చేసిన మున్సిపల్ ఉద్యోగి
- పరామర్శించిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం (చైతన్యరథం) :** రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని, నిత్యం దాడులు, దౌర్జన్యాలకు తెగబడుతూ రాష్ట్రంలో బీభత్సం సృష్టిస్తున్నారని రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చేశారని మాజీమంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నంలో వైసీపీ కార్పొరేటర్ వేధింపులు భరించలేక పారిశుద్ధ్య విభాగంలో పనిచేసే ఉద్యోగి యర్రంశెట్టి వీర్రాజు ఆత్మహత్యాయత్నం చేశారు. గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, పైగా ఉన్న ఉద్యోగం నుంచి తొలగిస్తామని వేధింపులకు పాల్పడటంతో వీర్రాజ ఆదివారం ఉదయం పురుగుల మందు తాగి అత్మహత్యయత్నం చేశారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మచిలీపట్నంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న రవీంద్ర ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఇటీవల ఉల్లింగిపాలెంలో నివాసం ఉంటున్న సచివాలయం ఉద్యోగి లక్ష్మీ ప్రసన్న అనే మహిళా పోలీస్‌పై వైసీపీ నాయకులు వేధింపులకు పాల్పడటంతో భరించలేక సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసం ముందే నిరసన తెలిపినా పట్టించుకున్న వాడే లేకుండా పోయారని మండిపడ్డారు. పామర్రులో అంగన్వాడి టీచర్ వైసీపీ గుండాల వేధింపులు భరించలేక ఆత్మహత్యయత్నం చేసుకుందని, తాజాగా మచిలీపట్నంలో వైసీపీ కార్పొరేటర్ వేధింపులు భరించలేక మచిలీపట్నం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య ఉద్యోగిగా పనిచేస్తున్న యర్రంశెట్టి వీర్రాజు అత్మహత్యయత్నానికి పాల్పడటం బాధాకరమన్నారు. బాధితుడికి ప్రభుత్వం న్యాయం చేయాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని కొల్లు హెచ్చరించారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు పూర్తిగా నశించాయని, అధికార మదంతో వీర్రవిగుతున్న వారికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని కొల్లు రవీంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిప్పళ్ళ వెంకట కాంతారావు, బొడ్డు శ్రీను, బొడ్డు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా జరగాలి




- ప్రజలకు సేవ చేయడానికే ఆ భగవంతుడు నాకు పునర్జన్మ ఇచ్చాడు : కందుల

**మార్కాపురం (చైతన్యరథం) :** నియజకవర్గ ప్రజల ఆశీస్సులు, దేవుని దయతో తనకు పునర్జన్మ లభించిందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో నిర్వహించిన టీడీపీ మార్కాపురం నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల హైదరాబాద్ వెళ్తూ ప్రమాదంలో గాయపడి నేను ప్రజల ఆశీస్సులు, దేవుని దయతోనే ప్రమాదం నుండి కోలుకుంటున్నాను అని నియోజకవర్గ ప్రజలందరికీ సేవ చేయడానికి ఆ భగవంతుడు పునర్జన్మ ప్రసాదించడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే మూడు రోజుల్లో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు బాధ్యత తీసుకొని బిల్‌ఏల నియామకం పూర్తి చేయాలని, నాలుగైదు రోజుల్లో షెడ్యూల్ ప్రకటించి గ్రామాల్లో పర్యటిస్తానని కార్యకర్తలకు మాట ఇచ్చారు. నాయకులు కార్యకర్తలు కొత్త ఓటర్లను నమోదు చేయడంలో కృషి చేయాలని, దొంగ ఓట్లను ఏరివేత కార్యక్రమం ఒక ఉద్యమంగా చేపట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మార్కాపురంలో టీడీపీ గెలిచి తీరాలని, ఆ విధంగా ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల ద్వారా ఏడాదికి ఒక్కొక్క కుటుంబానికి రూ.1,22,000 లబ్ధి

– ఇంటింటికి ప్రచారం చేపట్టిన గౌరు చరిత రెడ్డి



**పాణ్యం (చైతన్యరథం) :** నియోజకవర్గంలోని కల్లూరు మండలం రేమదురు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌ఛార్జ్ గౌరు చరిత రెడ్డి అధ్వర్యంలో సోమవారం భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి ప్రచారం చేపట్టిన చరితరెడ్డి టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే ఆరు పథకాల గురించి వివరించారు. టీడీపీ మహానాడు వేదికగా ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల ద్వారా ఏడాదికి ఒక్కొక్క కుటుంబానికి రూ.1,22,000 లబ్ధి కలుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేమదురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

### నారా లోకేష్ సహకారంతో..

# 40 మందికి ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు పంపిణీ
- శిక్షణ పొందిన 16వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ
- నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం నాయకులు



**మంగళగిరి (చైతన్యరథం):** ఉపాధి కోసం ఎవరిపై ఆధారపడకుండా మంగళగిరి నియోజక వర్గంలోని ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందాలని, తన కాళ్ళపై తాను నిలబడాలన్న ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీ శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తాడేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి తెలిపారు. తాడేపల్లి పట్టణం, మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 16వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 40 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఇంక తాడేపల్లిలో 2 బ్యాచ్ లు, మంగళగిరిలో 4 బ్యాచ్ లు, దుగ్గిరాలలో 2 బ్యాచ్ లు శిక్షణ పొందుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఇంటి దగ్గరే ఉండి పని చేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ ఆసరా కల్పిస్తున్నారని అన్నారు. మహిళలకు నారా లోకేష్ కల్పిస్తున్న ఉపాధి మార్గాలు వారికి ఎంతగానో దొహదపడుతున్నాయన్నారు. టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం మహిళల అభ్యున్నతికి టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో గురించి మహిళలకు వివరించారు 'మహా' శక్తి పథకం ద్వారా ప్రతి కుటుంబంలో 18 ఏళ్ళు నిండిన మహిళలకు "స్త్రీనిధి" కింద నెలకు 1500 రూపాయలను నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ. 15,000లు, "దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు. "ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా స్థానిక బస్సుల్లో మహిళలందరికీ టికెట్టులేని ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు చంద్రబాబు హామీ ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. ఈ పథకాల వల్ల పేద కుటుంబం ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి జాన కీదేవి, ఆకుల జయసత్య, వింజమూరి ఆశాబాల, కొయ్యగూర మహాలక్ష్మి, మంచికలపూడి వైషవి, కామినేని మౌనిక, ఊట్ల దుర్గా మల్లేశ్వరి, అన్నె కుసుమ, బొర్రా కృష్ణవందన, పత్తిరిపల్లి కృష్ణవేణి, యల మంచిలి పద్మజ, దామర్ల పద్మజ, మద్దిసాని ఈశ్వరి, వాసా పద్మ, కానూరి నాగలక్ష్మి, సారమేకల మాధవి, అప్పల శాంతి, విజయ ఊర్మిల పాల్గొన్నారు.

---

# తాడిపర్తిలో అక్రమ మట్టి తవ్వకాలు వెంటనే ఆపాలి : మాజీ ఎమ్మెల్యే వర్మ

- గ్రీవెన్సులో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే వర్మ, ఇంచార్జులు, నాయకులు



**పిఠాపురం(చైతన్యరథం):** గొల్లప్రోలు మండలం తాడిపర్తి కోదండ రామ చెరువులో అడ్డగోలుగా, మట్టి గ్రావెల్ తవ్వకాలు వెంటనే నిలిపి వేయాలని చెప్పి మాజీ ఎమ్మెల్యే వర్మ గౌరవ కలెక్టర్ వారిని కోరడం జరిగింది. టీడీపీ ఇంచార్జు,మాజీ ఎమ్మెల్యే వర్మ మరియు నాయకులు ఈ రోజు గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ వారికీ వినతి పత్రం అందజేశారు. వర్మ మాట్లాడుతూ.. ఇరిగేషన్ అధికారులు స్థానిక ఎమ్మెల్యే బినామీలు కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా తాడిపర్తి గ్రామంలో కోదండ రాముని చెరువులో నిబంధనలకు వ్యతిరేకంగా చాలా లోతుగా తవ్వి మట్టి వ్యాపారం చేస్తున్నారని, కోట్ల రూపాయలు మట్టి వ్యాపారం చేస్తున్నారు. పేరుకే ఇరిగేషన్ నుంచి వెయ్యి క్యూబిక్ మీటర్లకు పర్మిషన్ తీసుకోవడం, ఇష్టం వచ్చినట్టు తవ్వుకొని కోట్ల రూపాయలు దండుకోవడం. ఎన్నిసార్లు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు ఇచ్చిన కాని ఇష్టానుసారంగా వారు ఎమ్మెల్యే బినామీలు, కుమ్మక్కై వ్యాపారం చేస్తున్నారని వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే కాకుండా చేబ్రోలు చెరువులో తవ్వడం వల్ల ఒక మనిషి చనిపోవడం కూడా జరిగిందన్నారు. అక్కడ కూడా విపరీతమైన లోతులు తవ్వి మనుషులు, గేదెలు చనిపోవడానికి కారణమయ్యారని ఆయన వాపోయారు.

ఈ నాలుగు సంవత్సరాల నుంచి పిఠాపురం నియోజకవర్గం తవ్విన చెరువులు దానికి ముందు ఉన్న పరిస్థితి, ఈ రోజు ఉన్న లోతు పరిశీలించి ఈ మట్టి మాఫియా దగ్గర రికవరీ చేయాలని, తక్షణమే చెరువు పనులన్నీ కూడా తాటిపర్తిలో ఆపవలసిందిగా, సంబం ధిత అధికారుల మీద చర్యలు కూడా తీసుకోవాలని, వీటి మీద ఎంక్వయిరీకి ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నామని కలెక్టర్‌ని వర్మ కోరారు. ఈ కార్యక్రమంలో మడికి ప్రసాద్, చిట్టూరి సుబ్బారావు, సుబ్బు రామకృష్ణ, జలిగంపల రాంబాబు, పున్నం మునికేష్, గారపాటి సురేష్, బందారు రామారావు, నక్కా శివాజీ, కోళ్ళ శ్రీను, అడపా ప్రకాష్, కాదా అబ్బు, సున్నా అబ్బు, పడాల బాబురావు, అవ్వారి ఆది విష్ణు మరియు తదితరులు పాల్గొన్నారు.

---

# ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

- బొరగం శ్రీనివాసులు



**పోలవరం(చైతన్యరథం):** ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్ గ్యారెంటీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు అందరికీ అందజేశారు. పోలవరం మండలం ఎల్ ఎన్ డి పేట గ్రామంలో జరిగిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులుతో పాటు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోముందుగాఆడ పడుచులు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూలి చేసి కష్టపడే సంపాదించే ప్రతిఒక్కరూ తమ జేబు నుంచి రోజూ 100 రూపాయలు తాడేపల్లికి కడుతున్నారన్నారు. జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేశారని ఎరువులపై సబ్సిడీ తీసేశారని ఆయన విమర్శించారు. పురుగుల మందులు, ఎరువుల రేట్లు పెరిగిపోయాయని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఇల్లా సత్యనారాయణ, వాణిద్య నియోజకవర్గ అధ్యక్షులు గుబ్బ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, మండల ప్రధానకార్యదర్శి సునకాని. రాంబాబు రైతు కార్యదర్శి కుంచె దొరబాబు,పాదం. ప్రసాద్, వులవాల. సత్యనారాయణ, జల్లేపల్లి. జితేంద్ర, పూడి. సత్యనారాయణ, కొండే. ఏసు చెల్లూరి. మణికంఠ, జక్కు. సత్యనారాయణ,బొమ్మ. చిట్టీయ్యా,అశుభోయినరమేష్, దాసరి. రవి తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం

# విద్యుత్ ఛార్జీలను తగ్గించాలంటూ ధ్వజమెత్తిన తెలుగు మహిళలు

- మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన
- పెద్ద ఎత్తున పాల్గొన్న తెలుగు మహిళా నేతలు, కార్యకర్తలు
- జగన్ అవినీతి దాహం వల్లే విద్యుత్ ఛార్జీల భారం.. ప్రజలపై రూ.57వేల కోట్ల భారం
- బిల్లులు కట్టలేక ప్రజలు గుడ్డిదీపాలు వాడే పరిస్థితి



**మంగళగిరి (చైతన్యరథం)** : వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలపై పెనుభారం పడిందని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ధ్వజమెత్తారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి బస్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. మహిళ నేతలు, మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పెంచిన విద్యుత్ ఛార్జీలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ టీడీపీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.57 వేల కోట్లకు పైగా భారం మోపిందన్నారు. విద్యుత్ ఛార్జీలను అడ్డగోలుగా పెంచడం వల్ల సామాన్య, మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం వైసీపీ ప్రభుత్వం మోపిందని విమర్శించారు. విద్యుత్ రంగంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాల కాలంలో మిగులు విద్యుత్ చూపించారని పేర్కొన్నారు. జగన్ కుటుంబ బినామీ కంపెనీలకు ప్రయోజనం చేకూరేలా వ్యవహరిస్తూ.. విద్యుత్ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. జగన్ అవినీతి దాహం వల్లే విద్యుత్ ఛార్జీల భారం పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ను నమ్మి ఓట్లేసిన ప్రజలను ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. బిల్లులు కట్టలేక ప్రజలు గుడ్డిదీపాలు వాడే పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ విద్యుత్ సంస్కరణలు వల్ల పరిశ్రమలు కూడా బయటకు వెళ్ళిపోతున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలను కూడా విపరీతంగా పెంచడంతో వేతన జీవులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులు కూడా భారీగా తొలగించారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే విద్యుత్ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో తమ్మిశెట్టి జానకీదేవి, అకుల జయసత్య, వింజమూరి ఆశాబాల, కొయ్యగూర మహాలక్ష్మి, మంచికలపూడి వైష్ణవి, కామినేని మౌనిక, ఊట్ల దుర్గా మల్లేశ్వరి, అన్నెం కుసుమ, బొర్రా కృష్ణవందన, పత్తిరిపల్లి కృష్ణవేణి, యలమంచిలి పద్మజ, దామర్ల పద్మజ, మద్దిసాని ఈశ్వరి, వాసా పద్మ, కానూరి నాగ లక్ష్మి, సారమేకల మాధవి, విజయ ఊర్మిల పాల్గొన్నారు.

## జీవో 693 అమలు చేయరా..?

- కల్లుగీత కార్మికులకు 693 జీవో ఇచ్చి అమలు చేయని జగన్‌రెడ్డి
- కల్లుగీత కార్మికులకు భీమా అందించాలని టీడీపీ నేతల డిమాండ్

**విజయవాడ (చైతన్యరథం)** : ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కల్లుగీత కార్మికులకు సంక్షేమం కోసం గత సంవత్సరం (30.10 2022) విడుదల చేసిన 693 జీవో మాటలకే పరిమితమైందని, జీవోలు ఇచ్చి వాటిని అమలు చేయకపోవడం దుర్మార్గమని ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి చల్లారి గణేష్ గౌడ్‌తో కలిసి మాట్లాడుతూ... ఇటీవల తిరువూరు నియోజకవర్గ గంపలగూడెం మండలం, కొనిజర్ల గ్రామానికి చెందిన మార్గాని పెదపాపారావు అనే కల్లుగీత కార్మికుడు చెట్టుపై నుండి పడి దుర్మరణం పాలైయ్యారని, సంబంధిత పోస్టుమార్టము కాఫీలు, శవపంచనామా, ఎఫ్ఐఆర్ కాపీ, డెత్ సర్టిఫికేట్, ఆధార్ కార్డులు అన్నీ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కి అందజేస్తే... అసలు 693 జీవోపై తమకు ఎటువంటి ఉత్తర్వులు అందలేదని సమాధనం చెప్పడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. జీవో ఇచ్చి సుమారు సంవత్సర కాలం గడుస్తున్నా ఆ జీవో ఇంత వరకు అమలకు నోచుకోక పోవడం బాధాకరమన్నారు. ఇన్నాళ్లు అన్నదమ్ములుగా ఉన్న గీత కార్మికులను ఐదు కులాలుగా విడదీసిన జగన్‌రెడ్డి... గౌడ, ఈడిగా, యాత, శ్రీశైన, శెట్టిబలిజలను ఎందుకు పనికిరాని వారిగా తయారు చేశారని మండిపడ్డారు. వారికి విడిగా కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి, వైసీపీ పార్టీ వారికి



రాజకీయ ఉద్యోగాలు కల్పించాడే తప్ప, కల్లుగీత కార్మికులను నమ్మించి మోసం చేశారని ధ్వజమెత్తారు. కాపు సారా కాసేవారిని నిషేధించడం కోసమని రెండు లక్షల రూపాయల ప్రోత్సాహాల్ని జగన్‌రెడ్డి ఇవ్వడం దొంగ సారాన్ని ప్రోత్సహించడంగా ఉంది తప్ప, వారికి ప్రత్యామ్నాయంగా వృత్తుల వైపు మళ్లించినట్టు లేదని విమర్శించారు.

ఎన్నికల సమయంలో జగన్‌రెడ్డి సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని, కల్లుగీత కార్మికులను ప్రోత్సహిస్తానని... 40 సంవత్సరాలకి పింఛన్ ఇస్తానని దొంగ మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత మద్యాన్ని ప్రభుత్వమే అమ్ముతూ, కల్లుగీత కార్మికులను నట్టేట ముంచిందన్నారు. తక్షణమే 693 జీవోని అమలు చేసి, కల్లు గీత కార్మికులకు అందించవలసిన భీమాని అందించాలన్నారు. మార్గాని పెదపాపారావు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మల్లికార్జున యాదవ్ డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమించండి

- టీడీపీ అనుబంధ సంఘాలకు 'వంచ' పిలుపు



**కరీంనగర్(చైతన్యరథం):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాలు, ఎప్పటికప్పుడు ఆందోళన కార్యక్ర మాలు చేపట్టేందుకు ఉపక్రమించాలని టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీకార్యాలయంలో సోమవారం తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షునిగా నందాల శివచంద్ర ప్రసాద్,తెలుగు మహిళ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా అన్నవేణి రజిత ముదిరాజ్ కు ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భం గా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడినప్పుడే అనుబంధ సంఘాలకు ప్రజామద్దతు లభిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ పటిష్టత అనుబంధ సంఘాల పనితీరుపైననే ఆధారపడి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీని పటిష్టపర్చడంలో తెలుగు యువత,తెలుగు మహిళ వంటి అనుబంధ విభాగాల పాత్ర అత్యంత కీలకమైనవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య,పార్టీ నాయకులు రొడ్డ శ్రీనివాస్, సందబోయిన రాజేశం, తీగుట్ల రమేష్ మార్, ఎర్రోజు హయగ్రీవచారి, రొడ్డ శ్రీధర్, వెల్మల లక్ష్మయ్య, నరేందర్ దత్తు, మేకల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ప్రపంచానికే గురువు గౌతమబుద్ధుడు

- ఘనంగా నిర్వహించిన దమ్మచక్ర పరివర్తన దినోత్సవం
- వెనుకబడిన వారిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది
- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు





**అమలాపురం(చైతన్యరథం):** ప్రపంచానికే ముందు గురువు గౌతమ బుద్ధుడు మాత్రమే అని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. దక్షిణ భారతదేశ దీక్షభూమిగా పిలువబడే త్రిరత్న బుద్ధ విహార్ నందు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అధ్వర్యంలో దమ్మచక్ర పరివర్తన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా యస్ పి యస్ శ్రీధర్, డి ఆర్ ఓ సత్తిబాబు లకు పంచశీల కండువాలు కప్పి ఘన స్వాగతం పలికి గౌతమ బుద్ధుని వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి బుద్ధవందనం చేసినారు. అనంతరం దుశ్శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ.. ప్రపంచానికే ముందు గురువు గౌతమ బుద్ధుడు మాత్రమే అన్నారు. గౌతమ బుద్ధుడు అరు సంవత్సరాలు కఠోర తపస్సు అనంతరం తన శిష్యులను ఐదుగురుని దివ్యదృష్టి ద్వారా చూసి కాశీ ప్రాంతంలో గంగానది ఒడ్డున ఉన్నారని గ్రహించి వారి దగ్గరకు చేరుకుని వారికి జ్ఞాన సంపదను పంచిన గొప్ప రోజు దమ్మచక్ర పరివర్తన దినోత్సవం అన్నారు. గౌతమ బుద్ధుడు సూచించిన విధంగా శాంతి, సౌభ్రాతృత్వం, అహింస, మానవ విలువలతో ప్రపంచంలో సుమారు వంద దేశాలలో పరిపాలన కొనసాగి స్తున్నాయి అన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ.. సమాజంలో అనేక తారతమ్యాలు ఉన్నాయి. సమాజంలో బడుగు బలహీన వర్గాల వారు బాగా వెనకబడి ఉన్నారు. వారిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరి మీద ఉంది, జిల్లాలు గా విభజించడంతో పరిపాలన సౌలభ్యం పెరిగి అధికారులు అందుబాటులోకి వచ్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిరత్న బుద్ధవిహార్ సెక్రటరీ జనరల్ డి బి లోక్, చైర్మన్ నాగాబత్తుల ప్రసాద్, మాజీ శాసనసభ్యురాలు చిల్లా జగదీశ్వరి పురుషోత్తం, బోది పరసరామ్, జి వి రెడ్డి, పెనుమాల చిట్టిబాబు, గోసంగి ఆనందరావు, కాశీ వెంకటరావు, పెయ్యల ప్రసాద్, పచ్చిమాల బాబ్జి, వి భానోజీరావు, దోనిపాటి నాగేశ్వరరావు, కె రామ్మూర్తి, సాపే బాబూరావు, ముళ్లపర్తి సత్యనా రాయణ, పడమట శ్యామ్, గుమ్మడి వెంకటేశ్వ రరావు, గెడ్డం సింహ, బొంతు మణిరాజు, ఈలి శ్రీనివాస్, వర్ధినీడి బాబ్జి, చాగంటి స్వామి, పితాని సూరిబాబు, బత్తుల రవీంద్రనాద్, అప్పారి వెంక టేశ్వరరావు, వలవల శేఖర్, చింతా మనోహర్, ఇంటిపల్లి రాజు, గొడిపాటి రాజు, రాపాక అనంద్ కుమార్, కొల్లబత్తుల వెంకట రమణ, యల్లమిల్లి లక్ష్మణరావు, మార్లపూడి దొరబాబు, కట్టా భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

- కోట బొమ్మాళి మండలం, కన్నెవలస గ్రామంలో 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం
- పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు





**టెక్కలి (చైతన్యరథం) :** రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమ వారం టెక్కలి నియోజకవర్గంలోని కోట బొమ్మాళి మండలం కన్నెవలస, చుట్టు గుండం గ్రామాల్లో నిర్వహించిన భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ మేరకు ఇంటింటి ప్రచారం చేపట్టిన అచ్చెన్న... టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన మినీ మ్యానిఫె స్టోలని ఆరు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా అచ్చెన్నా యుడు మాట్లాడుతూ... మహాశక్తి ద్వారా తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000 ఇస్తా మని, అడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500 అందిస్తామ న్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రూరల్ ప్రాంతాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదు పాయాన్ని కల్పిస్తామన్నారు. యువ గళం నిధి ద్వారా నిరుద్యోగులకు నెలకు రూ.3000 భృతితో పాటు 20 లక్షల మంది యువతకు ఉపాధి చూపిస్తామ న్నారు. అన్నదాత సుఖీవ పథకంతో ఏటా ప్రతి రైతుకు రూ.20,000 లబ్ధి చేకూర్చు తామన్నారు. ఇంటింటికి నీటి కూళాయి కనెక్షన్, బీసీలకు రక్షణ కోసం ప్రత్యేక చట్టం, పేదలను సంపన్నులను చేసే పీ4 తో ఐదేళ్లలో పేదలకు రెట్టింపు ఆదాయాన్ని కల్పిస్తామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వీధివీధిన సిమెంటు రోడ్లు టీడీపీ హయాంలోనే నిర్మాణం జరిగిందని, ప్రస్తుత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడి పోయిందన్నారు. వచ్చే ఏడాది జగన్ జైలుకేనని, ప్రజా ధనాన్ని దోపిడీ చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మండలం మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, కోటబొమ్మాళి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టైమ్స్ నౌ ఛానల్‌కు తెలుగుయువత నాయకుల సవాల్

- సర్వేలో విశ్వసనీయత ఉంటే గుంటూరు, తిరుపతి పార్లమెంటులు గెలిచి చూపించాలి





**పొన్నూరు / తిరుపతి (చైతన్యరథం) :** అంధ్రప్రదేశ్ 2024 ఎన్నికల్లో వైసీపీకి 25కు 24 స్థానాలు వరకు గెలుచుకుంటుందని జోస్యం చెప్పిన టౌమ్స్ నౌ ఛానల్ కు, ఆ సర్వే చూసి ఎగిరెగిరి పడుతున్న సాక్షి టీవీకి తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు సవాల్ విసిరారు. అ సర్వేలో విశ్వసనీయత ఉంటే తను ఓటరుగా ఉన్న గుంటూరు పార్లమెంటు ఎంపీ సీటు గెలిచి చూపించాలని, ఎట్టి పరిస్థితుల్లో గుంటూరు నుండి వైసీపీ అభ్యర్థిని పార్లమెంటుకు పంపే ప్రసక్తే లేదని ప్రజలు డిసైడ్ అయ్యారని వంశీ అన్నారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల గురించి విశ్లేషించి దమ్ముంటే టీడీపీ గెలుపును ఆపాలని సవాల్ విసిరారు. తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ... తాను తిరుపతి పార్లమెంటు ఓటర్ ను అని తిరుపతి పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాల్లో వైసీపీ అవినీతి తారాస్థాయికి చేరిందనీ ఎట్టి పరిస్థితుల్లో వైసీపీని గెలవనివ్వబోమని రవినాయుడు సవాల్ విసిరారు. ఫేక్ సర్వేలతో కాలం గడుపుతూ ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ఈ సవాల్‌లో భాగంగా గుంటూరు తిరుపతిలోనే కాకుండా మిగిలిన 23 పార్లమెంట్ స్థనాల్లో ఎక్కడ కూడా వైసీపీ గెలవబోదని, అయా పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల గురించి రాష్ట్ర తెలుగుయువత కార్యవర్గ సభ్యులు విశ్లేషించి ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామని రవి నాయుడు పేర్కొన్నారు.

చైతన్యరథం

## ఏం సాధించారని..

# ప్రజలు మళ్లీ మీకు పట్టం కట్టాలి?

- ఫేక్ సర్వేల పేరుతో ప్రజల్ని మభ్య పెట్టడం దారుణం
- గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహన్‌కృష్ణ

**గుంటూరు పశ్చిమ(చైతన్యరథం):** నకిలీ డిగ్రీ పత్రాలు సృష్టించడం, ఫేక్ సర్వేల పేరుతో సొంత పత్రికలో అడ్డగోలు రాతలు రాయించడం దాని యజమాని జగన్మోహన్‌రెడ్డికి పరిపాటుగా మారింది. టైమ్స్ నౌ, నవభారత్ సర్వేల్లో 2024 ఎన్నికల్లో తమ పార్టీ 51 శాతం ఓట్లతో 24 నుంచి 25 ఎంపీ స్థానాలు గెలుచుకుంటుందని ఒక ఫేక్ సర్వే పేరుతో సాక్షి పత్రిక రాసిన వార్తను చూస్తుంటే తమకు నవ్వొస్తుందని, నాలుగేళ్ల పాలనలో ఏం సాధించారని ప్రజలు మళ్లీ మీపార్టీకి పట్టం కడతారని భావిస్తున్నారో చెప్పాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "తిక్కలోడు తిరునాళ్ళకు వెళితే ఎక్కాదిగా సరిపోయింది అన్నట్లుంది రాష్ట్రంలో జగన్‌రెడ్డి పరిపాలన. సమస్య వస్తే పరిష్కరించడం కామన్... కానీ సమస్య సృష్టించి దాన్ని పరిష్కరిస్తానని చెప్పడం, దాని కోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమమే లాంచ్ చేయడం జగన్‌రెడ్డి స్టేట్ ఆఫ్ చీటింగ్‌లోని భాగమే. మహిళలు, పిల్లలు అనే తేడా లేకుండా గంటకో దాడి, పూటకో అత్యాచారం, రోజుకు నాలుగు హత్యలు... అన్నట్లు రాష్ట్రంలో మహిళలపై దురాగతాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ఏ మూల ఏం జరిగినా.. ఎలాంటి నేరం వెలుగులోకి వచ్చినా.. దాని వెనుక అధికార పార్టీ నేతల ప్రమేయం బయటపడినా.. ముఖ్యమంత్రి నోటి నుండి మాట రాదు. విశాఖలో వారం వ్యవధిలో రెండు కిడ్నాపులు.. బాపట్ల జిల్లాలో స్కూల్ విద్యార్థిపై పెట్రోల్ పోసి కాల్చేశారు. మరోచోట దళిత మహిళపై ట్రాక్టర్ ఎక్కించి చంపేశారు. అధికార పార్టీ నేతల వేధింపులు భరించలేక ఓ మైనార్టీ కుటుంబం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. పల్నాడులో పట్టపగలు, నడి వీధిలో



ఒక బీసీ నాయకుడి గుండెలపై కూర్చుని గొంతు కోసి చంపారు. పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ తరపున ప్రచారం చేశాడని 60ఏళ్ల వృద్ధుడిని నడిరోడ్డుపై నలుగురు కలిసి కాళ్లూ చేతులు కట్టేసి బండరాయితో కాలు విరగ్గొట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థికి పోటీగా నిలబడ్డారని అర్ధరాత్రి వెళ్లి ఇంట్లో గంజాయి, మద్యం బాటిళు పెట్టి అక్రమ కేసులతో పోటీ చేయకుండా చేశారు. ఇన్ని అరాచకాలు ప్రపంచం మొత్తం చూస్తున్నా.. ముఖ్యమంత్రి నోరెత్తరు. ఈ స్థాయి దారుణమైన పరిస్థితులు ఏ రాష్ట్రంలోనైనా చోటు చేసుకున్నాయా? ఇది నరకం కాదా? నేటి ఈ దుర్భిక్షానికి కారణమెవరు? నాలుగేళ్ల క్రితం లేని సమస్యలు.. నాలుగేళ్ల పాలనలో ఎందుకు వచ్చా యి? దీనికి ఎవరు కారణం.? అధి కారంలోకి రాగానే రేషన్ కార్డు తొలగించారు. ఇప్పుడిస్తామంటున్నారు. మీరు కరెంటు ఎక్కువ వాడారు అందుకే తొలగించారన్నారు. ఇప్పుడు క్లియర్ చేసి ఇస్తామంటున్నారు. సంక్షేమ పథకానికి నాడు అర్హత లేదన్నారు. ఇప్పుడు అన్నీ క్లియర్ అయ్యాయి. పథకం వస్తుందంటు న్నారు. నాలుగేళ్లుగా సంక్షేమ పథకాల అమలు నుండి.. సమస్యల పరిష్కారం వరకు.. రైతుల్ని, యువతను, బడుగుబలహీన వర్గాల వారిని, రైతుల్ని, యువతను దగా చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలు పెరిగితే.. కిమ్మనకుండా కూర్చున్న జగన్‌రెడ్డి ఇప్పుడు జనానికి నేనే రక్ష.. సురక్ష అంటూ ఇళ్ల ముందుకొస్తున్నారు. నాలుగేళ్ల క్రితం వరకు సురక్షితంగా... సుభిక్షంగా ఉన్న రాష్ట్రం నేడు ఎదుర్కొంటున్న దుర్భిక్ష పరిస్థితులకు కారణం నీవు కాదా జగన్‌రెడ్డి? సురక్షితంగా.. సుభిక్షంగా ఉన్న రాష్ట్రాన్ని నాలుగేళ్లలో నరక కూపం చేసిన నిన్ను.. రాష్ట్రం నుండి తరమడం తథ్యం. రాష్ట్ర భవిష్యత్తుకు భరోసాగా నిలిచే చంద్రబాబును ప్రజలు గెలిపించుకోవడం ఖాయం." అని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.

# హామీల అమలులో వైసీపీ ప్రభుత్వం విఫలం

- ఓట్ల తొలగింపుపై అప్రమత్తంగా ఉండాలి
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించటమే టీడీపీ మేనిఫెస్టో లక్ష్యం
- మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణమూర్తి



**కాకినాడ(చైతన్యరథం) :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అబద్ధపు హామీలతో గద్దెనెక్కి పాదయాత్రలో ఇచ్చిన 98 శాతం హామీలు అమలు చేయటంలో పూర్తిగా విఫలం చెందారని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి ధ్వజమెత్తారు. టీడీపీ మండల నాయకులు ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం వేళంగిలోని కొప్పిశెట్టి వారి పేటలో నిర్వహించిన భవిష్యత్‌కు గ్యారెంటీ, "వస్తున్నా- మీ గ్రామానికి - మీ అనంతలక్ష్మి" కార్యక్రమానికి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజావేదిక కూల్చివేత నుంచి నేటి వరకు సీఎం జగన్ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. వైసీపీ పాలనలో ఏ వర్గం ప్రజలు కూడా సంతృప్తిగా లేరన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జగన్ విఫలమయ్యారన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి, నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు జీపీఎస్ ఇస్తామంటూ జగన్ గారడీ చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. బూత్ స్థాయిలో టీడీపీ నేతలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను కోతపెట్టి అమలు చేస్తున్నారన్నారు. వృద్ధాప్య పింఛన్ రూ.3 వేలు చేస్తానని చెప్పి, నాలుగు సంవత్సరాల తరువాత కూడా రూ.2,750 ఇస్తున్నాం ‘న్నారు. అమ్మ ఒడి ఇంట్లో ఒక్కరికే ఇస్తున్నారంటే రెండో విద్యార్థి చదువు మాన్పించమనే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా అందరికి అమ్మఒడి అమలు చేస్తామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్‌లు ఉచితంగా ఇస్తామన్నారు. వైసీపీ పాలనలో బీసీలపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు ప్రత్యేకంగా రక్షణ చట్టం అమలు చేస్తామన్నారు. ఇంటింటికీ కొళాయి అంటూ వైసీపీ నేతలు ప్రకట నలకే పరిమితమయ్యారు తప్పితే ఎక్కడా అచరణకు నోచుకోవడం లేదన్నారు. వైసీపీ పాలనలో ఒక్క పక్కా గృహమైనా నిర్మించారా అని వారు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోపై సర్వత్రా ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. వైసీపీ రాక్షస పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో అన్ని స్థానాల్లో టీడీపీ విజయం సాధించే విధంగా నాయ కులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి చంద్రబాబునాయుడును సీఎం గా చేయాలన్నారు. చంద్రబాబును అవమాన పరిచిన అసెంబ్లీలోకి వచ్చే ఎన్నికల తరువాత గౌరవంగా అసెంబ్లీలోకి పంపించే విధంగా టీడీపీని గెలిపించాలన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు వైసీపీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు.



# నెల్లూరులో..
# యువనేత లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి

▼ శ్రేణులకు మాజీమంత్రి నారాయణ పిలుపు



**నెల్లూరు (చైతన్యరథం) :** నెల్లూరు నగరంలో సాగుతున్న యువనేత నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పి.నారాయణ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం తెలుగుదేశంపార్టీ బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఇంటికి వెళ్లిన నారాయణ, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నెల్లూరులో పార్టీ స్థితిగతులపై చర్చించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని జిల్లాలో అన్ని స్థానాల్లో గెలిపించేందుకు కృషి చేయాలని, విబేధాలు పక్కనపెట్టి పార్టీ పటిష్టతకు పనిచేయాలని నారా యణ సూచించారు. అనంతరం స్థానిక గుప్తా పార్కు సెంటర్ లో పర్యటించిన నారాయణ స్థానికులతో కాసేపు ముచ్చటించారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఏలా పనిచేస్తోంది? స్థానిక వైసీపీ నాయకుల తీరు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎవరు ఎన్ని చెప్పినా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేది టీడీపీనే

▼ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**మైలవరం / తిరువూరు (చైతన్యరథం) :** ఎవరు ఎన్ని చెప్పినా 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి కూడా టీడీపీ ప్రభుత్వమేనని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. సోమవారం మైలవరం, తిరువూరు ప్రాంతాల్లో నిర్వహించిన భవిష్యత్తుకుగ్యారెంటీ బస్సు యాత్రలో మాజీ ఎమ్మెల్యే శావల దేవదత్ కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని, ఎంతో ప్రాతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టును జగన్ తన స్వాలాభం కోసం బ్యారెజ్ కంటే చిన్న ప్రాజెక్టులా మార్చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో 75 శాతం పనులు పూర్తి చేస్తే... జగన్ నాలుగేళ్లలో 5 శాతం పనులు కూడా చేపట్టలేదన్నారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు చంద్రబాబు, టీడీపీ నేతలు వెళ్తుంటే పోలీసులతో అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. తాము పోలవరం డ్యాం సైట్ కి వెళితే వైసీపీ బండారం బయట పడుతుందనే భయంతోనే అడ్డుకుంటున్నారని అన్నారు. పోలవరం ప్రాజెక్టును ఏప్పుడు పూర్తి చేస్తారు? అని ప్రశ్నిస్తే బూతులు మాట్లాడి, బుల్లెట్ దిగుద్ది అన్న మంత్రి అడ్రస్ లేకుండా పోయాడని, ప్రాజెక్టు గురించి అడిగితే మరో మంత్రి రికార్డింగ్ డాన్సులు చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని దేవినేని ఉమా మండిపడ్డారు. దేశంలో ఏ జాతీయ ప్రాజెక్టుకి కేంద్ర ప్రభుత్వం 200 కోట్లు కుడా ఖర్చు పెట్టలేదు. చంద్రబాబునాయుడు దూరదృష్టితో ఆలోచించి నాబార్డ్ ద్వారా నిధులు తెచ్చి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఖర్చు చేసి వాటిని కేంద్ర ప్రభుత్వం రీయింబర్స్మెంట్ చేసేవిధంగా చేశారని అన్నారు. నాలుగు సంవత్సరాలుగా 2,500 కేంద్ర ప్రభుత్వం రీయింబర్స్మెంట్ చేసినవే ఖర్చు చేసిన జగన్‌రెడ్డి కోటలో ఉంటే ఏంటి పేటలో ఉంటే ఏంటి ! అని ప్రశ్నించారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో తాడేపల్లి కొంప నుంచి %ూ 9, ూ%10 బయటకు రాబోతున్నారని, త్వరలోనే వైసీపీ పని ఖేల్ ఖతం దుకాన్ బంద్ ఖాయమన్నారు. జూలై నెల వచ్చినా చెరువుల్లో చుక్క నీరు లేవు డ్యాంలో నీరు లేదన్నారు. చింతలపూడి పైలాన్ ప్రాంతంలో బూమ్.. బూమ్, ప్రెసిడెంట్ మెడల్ లాంటి దిక్కుమాలిన బ్రాండ్ల సీసాలు కనిపిస్తున్నాయి. సంఘవిద్రోహక శక్తులు ఇక్కడ చేరి మద్యం సేవిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికి రైతాంగం నీరు చూసేవారు.. అలాంటి ప్రాజెక్టు ప్రాంతం సంఘ విద్రోహ శక్తులు అడ్డుగా మారిందన్నారు.

## భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ఇంటింటికి చేపట్టాలి



▼ నియోజకవర్గ శ్రేణులకు టీడీపీ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు

**నందిగామ (చైతన్యరథం) :** మహానాడు వేదికగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాల్లో చేపట్టిన ఇంటింటికి ప్రచారంలో ప్రజలు తెలియజేయాలని నియోజకవర్గ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. సోమవారం నందిగామ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం సౌమ్య మాట్లాడుతూ... టీడీపీ మినీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి రోజురోజుకు మంచి స్పందన లభిస్తోందని, యువగళం యాత్ర చూసి తాడేపల్లి ప్యాలెస్ పిల్లికి నోట మాట రావడం లేదన్నారు. తనపై ఉన్న కేసుల్లో విచారణ స్పీడ్ పెరిగినప్పుడుల్లా సీఎం జగన్ ఢిల్లీ యాత్రలు చేసి మోడీ కాళ్లు పట్టుకుంటున్నారని, నాలుగేళ్ల వైసీపీ పాలనలో అవినీతి,అక్రమ దాడులు, అఘాయిత్యాలే తప్ప ఉపాధి, అభివృద్ధి అనేది లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించే దిశగా ప్రణాళికలు చేపడతామన్నారు. కుటుంబ సాధికారక సారధుల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఓటర్ జాబితాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అధికార వైసీపి పార్టీ కుతంత్రాలు,కుయుక్తులు పన్నడానికి సిద్ధంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డెర్ల అభివృద్ధి కోసం పక్కా ఇళ్లు నిర్మించింది టీడీపీనే!

- బాబు రావాలి.. బాగు చేయాలి
- పిడుగురాళ్లలో జరిగిన బీసీ భరోసా బాట కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న వడ్డెరలు
- ఐదు కోట్ల ఆంధ్రుల ఉజ్వల భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వడ్డెర బిడ్డలది టీడీపీ గెలుపులో కీలక పాత్ర కావాలి
- టీడీపీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్



**పిడుగురాళ్ల(చైతన్యరథం):** వడ్డెరల అభివృద్ధి కోసం గతంలో తెలుగుదేశం పార్టీ ఇళ్ల స్థలాలు కేటాయించి, పక్కా గృహాలు నిర్మించిందని తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ అన్నారు. పల్నాడుజిల్లా,నరసారావుపేట పార్లమెంటు, గురజాల నియోజకవర్గం,తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి పల్నాడు జిల్లా కన్వీనర్ వేముల ఆంజనేయులు అధ్యక్షతన పిడుగురాళ్లలో జరిగిన బీసీ భరోసా బాట కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వీరాస్వామి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపాల్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే వెంకట్ మాట్లాడుతూ.. పిడుగురాళ్లలో వడ్డెరలు ఎక్కువగా టీడీపీతోనే ఉన్నారని,ఇక్కడ వడ్డెరల అభివృద్ధి కోసం గతంలో తెలుగుదేశం పార్టీ ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించిందని, అధికంగా ఓటర్లుగా ఉన్న మనకు స్థానిక సంస్థల ఎన్నికలలో కౌన్సిలర్లుగా అవకాశం ఇచ్చి, కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించి సిమెంటు రోడ్లు వేయించిందని తెలిపారు. ఇది టీడీపీకి వడ్డెర్ల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని, వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డెర్ల అభివృద్ధిని గాలికి వదిలేసి మోసం చేసిందని తెలిపారు.

ఇక్కడున్న వడ్డెర సోదరులందరూ ఈసారి కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని, వైసీపీ ప్రభుత్వ పాలనలో మనం రాజకీయంగా,ఆర్థికంగా రాణించ లేమని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వడ్డెర నాయకు లు వారి సమస్యలపై వడ్డే వెంకట్‌కి వినతి పత్రం సమర్పించగా మన వడ్డెరల సమస్యలపై చంద్రబాబు నాయుడుతో మాట్లాడి వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టే విధంగా తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షు లు తిరుపాల బాబు మాట్లాడుతూ.. వడ్డెరల మైన మనము ఎత్తైన భవంతులు కట్టేది మనమే, పూరి గుడిసెలలో నివసించేది మనమే ఈ దుర్మార్గ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపితే మన వడ్డెరల బ్రతుకులు బాగుపడతా యన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర తెదేపా సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, దేవల్ల రాంబాబు,కుంచపు గంగరాజు,వల్లెపు రామకృష్ణ,బండారు నాగేశ్వ రరావు,దేవల్ల రామేశ్వర రావు, చల్లా సురేష్,తురక పిచ్చారా, బత్తుల వెంకటేశ్వర్లు తదితర వడ్డెర నాయకులు పాల్గొన్నారు.

---

# నిరుపేదల కడుపు నింపడమే లక్ష్యం

- టెక్కలి నియోజకవర్గం వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు : కింజరాపు అచ్చెన్నాయుడు



**టెక్కలి (చైతన్యరథం) :** పేదవాడు ఆకలితో పస్తులు ఉండకూడనే సదుద్దేశంతో అనాడు టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడం జరిగిందని, వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్య మంత్రి జగన్... వాటిని పూర్తిగా రద్దు చేసి పేదల కడుపుకొట్టారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయు డు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదల కడుపు నింపడమే లక్ష్యంగా సోమవారం టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కొటబొమ్మాళి మండలాల్లో తన సొంత నిధులతో అచ్చెన్నాయుడు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. రూ.5లకే అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 300 మందికి నాణ్యమైన భోజనం అందించారు. కోటబొమ్మాళిలో ఇప్పటికే 18 రోజులుగా కాంటీన్ దిగ్విజయంగా నడస్తుందని, ఇకపై నిత్యం పేదలకు క్యాంటీన్ అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'మహాశక్తితో లోకేష్' పేరిట ప్రత్యేక సమావేశం

- మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బయలు దేరిన మహిళలు



**నెల్లూరు(చైతన్యరథం):** నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో "మహాశక్తితో లోకేష్" పేరిట ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా కావలి నియోజకవర్గం నుండి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యం లో అధిక సంఖ్యలో మహిళలు వివిధ వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా ఇన్చార్జి పార్టీ జెండాను ఊపి మహిళలను పంపారు. సమాజంలో అన్నింటా సగమై అకాశమే హద్దుగా దూసుకుపోతున్న మహిళలు దైనందిన జీవనంలో అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు యువ గళం పాదయాత్ర నిర్వహిస్తున్న యువనేత నారా లోకేష్ మహిళలతో సమావేశం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని ఈ సందర్భంగా మాలేపాటి పేర్కొన్నారు.

---

# ప్రతిభను ప్రోత్సహించడం మనందరి బాధ్యత

- కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు
- అందజేసిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి (చైతన్యరథం):** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థుల్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే తన తండ్రి కన్నా రంగయ్య స్మారకార్థం పేద విద్యార్థులకు కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అందిస్తున్నామని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ వెల్లడించారు. ఆదివారం రాత్రి సత్తెనపల్లిలోని స్థానిక వెంకటేశ్వం గ్రాండ్‌లో నిర్వహించిన ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, ఏఎన్‌యూ వైస్ ఛాన్సలర్ వి.బాలమోహన్ దాస్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. నేటి తరం విద్యార్థులను ప్రోత్సహిస్తేనే వారు దేశ భవిష్యత్తుకు కృషి చేస్తారని ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. 'కన్నా రంగయ్య ఛారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఉపకార వేతనాలు అందించడం సంతోషంగా



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు, నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, కొత్తమాసు శ్రీనివాసరావు, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# మణిపూర్‌పై 10లోగా నివేదిక ఇవ్వండి

**రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం ఆదేశం**

న్యూఢిల్లీ: మణిపూర్‌లో జాతి హింసను అరికట్టడానికి తీసుకున్న చర్యలపై వివరణాత్మక నివేదిక ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అక్కడి శాంతిభద్రతల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసింది. నిరాశ్రయులైన, హింసాత్మక బాధిత ప్రజల కోసం పునరావాస శిబిరాల నిర్వహణ, బలగాల మోహరింపు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తీసుకున్న చర్యల వివరాలు అందించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు పీఎస్ నర సింహ, మనోజ్ మిశ్రా నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణ జరిగే ఈ నెల10 లోగా నివేదిక సమర్పించాలని మణిపూర్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. మైనారిటీ కుకీ గిరిజనులకు ఆర్మీ రక్షణ కల్పించాలని, వారిపై దాడులు చేస్తున్న గ్రూపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌తో సహా మణిపూర్ హింసకు సంబంధించిన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారిస్తోంది. కేంద్రం, మణిపూర్ ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. రాష్ట్రంలో పరిస్థితి మెల్లగా మెరుగవుతున్నదని సుప్రీంకోర్టుకు తెలిపారు. సివిల్ పోలీసులతో పాటు మణిపూర్ రైఫిల్స్, సీఏపీఎఫ్ కంపెనీలు, 114 ప్లటూన్ల సైన్యం, మణిపూర్ కమాండోలు ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో కర్ఫ్యూను 24 గంటల నుంచి ఐదు గంటలకు తగ్గించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కుకీ గ్రూపుల తరపున హాజరైన సీనియర్ న్యాయవాది కోలిన్ గోన్సాల్వేస్ ఈ కేసును మతపరమైన కోణంగా పరిగణించరాదన్నారు. కుకీలను నిర్మూలిస్తామని తీవ్రవాదులు బహిరంగంగానే హెచ్చరిస్తునప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కుకీలపై హింసకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఉందన్నారు. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని వెకేషన్ బెంచ్ ఈపిటిషన్‌పై అత్యవసర విచారణను గతనెల 20న తిరస్కరించింది. ఇది శాంతిభద్రతల సమస్య అని అధికార యంత్రాగమే పరిష్కరించాలని పేర్కొంది. స్వచ్ఛంద సంస్థ తరపున హాజరైన గోన్సాల్వేస్, రాష్ట్రంలో జాతి హింసలో 70మంది గిరిజనులు చనిపోయారని, ఎవరూ చనిపోరని గంభీరమైన హామీ ఇచ్చినప్పటికీ ఇంతమంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందన్నారు. అత్యవసర విచారణ కోసం చేసిన అభ్యర్థనను సొలిసిటర్ జనరల్ వ్యతిరేకించారు. భద్రతా ఏజెన్సీలు మైదానంలో ఉన్నాయని, హింసను అరికట్టడానికి, సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి తమవంతు కృషి చేస్తున్నాయని చెప్పారు.ఇలాఉంటే ఈశాన్య రాష్ట్రంలో హింసాకాండకు తెరలేపిన మెజారిటీ మెయిటీ కమ్యూనిటీకి షెడ్యూల్డ్ తెగ హోదా కల్పించాలని మణిపూర్ హై కోర్టు ఇచ్చిన అదేశాలకు సంబంధించిన ప్రధానఅంశాన్ని సుప్రీంకోర్టు జూలై 17న విచారణకు వాయిదా వేసింది.





మణిపూర్ హింసాకాండలో మరణించిన వారికి నివాళులు అర్పిస్తూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శనివారం నిర్వహించిన యువకులు

## ప్రజల్లోకి వెళతా, పార్టీని పునర్‌నిర్మిస్తా: శరద్ పవార్

న్యూఢిల్లీ: నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) పునర్ నిర్మిస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ ఉద్ఘాటించారు. తన అన్న కొడుకు అజిత్ పవార్ తిరుగుబాటు కారణంగా రాజకీయంగా తీవ్ర అవమానం ఎదుర్కొన్న శరద్ పవార్ సోమవారం సతారా జిల్లాలోని కరద్‌లోని స్మారకం వద్ద తన గురువు, మహారాష్ట్ర తొలి ముఖ్యమంత్రి యశ్వంతరావు చవాన్‌కు గురు పూర్ణిమ సందర్భంగా నివాళులర్పిస్తూ బలప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా మద్దతుదారులను ఉద్దేశించి చూసిన ఉద్వేగభరితమైన ప్రసంగంలో, అన్ని ప్రతిపక్ష పార్టీలను నాశనం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. ఎన్‌సీపీని పునర్నిర్మిస్తామని ప్రతిజ్ఞ చేశారు. నేడు మహారాష్ట్రలో, దేశంలో కొన్ని వర్గాలు కులం పేరుతో, మతాల పేరుతో సమాజం మధ్య చీలిక సృష్టిస్తున్నాయన్నారు. తిరుగుబాటుదారులు తిరిగి పార్టీలోకి రావచ్చని, అయితే దీనికి కాలపరిమితి ఉందని అన్నారు. ఎన్సీపీని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించిన వారికి వారి అసలు స్థానం చూపిస్తాం అన్నారు. అజిత్ పవార్ తిరుగుబాటుతో తాను అధైర్యపడలేదని, ప్రజల మధ్యకు వెళతామన్నారు. మత శక్తులపై నా పోరాటం ఈ రోజు ప్రారంభమవుతుంది. అలాంటి తిరుగుబాట్లు జరుగుతాయి. నేను పార్టీని పునర్నిర్మిస్తాను అని పవార్ అన్నారు. సమాజంలో బీజేపీ భయాన్ని సృష్టిస్తోందని ఆరోపించారు. శరద్ పవార్ సోమవారం ఉదయం పూణే నుండి కరాద్‌కు బయలుదేరి తనకు స్వాగతం పలకడానికి, మద్దతునిచ్చేందుకు రోడ్ల పక్కన బారులు తీరిన మద్దతు దారులను దారి పొడవునా ఆగి కలుసుకున్నారు. అజిత్ పవార్ ఆదివారం ఎన్‌సీపీలో నిలువునా చీలిక తెచ్చి ఏకనాథ్ షిండే-బిజెపి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి అయిన విషమం తెలిసిందే. కరద్‌లో శరద్ పవార్‌కు వేలాది మంది మద్దతుదారులు, స్థానిక ఎమ్మెల్యే బాలాసాహెబ్ పాటిల్ స్వాగతం పలికారు. ప్రమాణస్వీకారానికి ముందు అజిత్ పవార్ బంగ్లా వద్ద ఉన్న ఎమ్మెల్యే మకరంద్ పాటిల్ కూడా కరద్‌లో శరద్ పవార్‌కు స్వాగతం పలికారు. ఇటీవల శరద్ పవార్‌తో సంబంధాలు దెబ్బతిన్నప్పటికీ, కాంగ్రెస్ నాయకుడు పృథ్వీరాజ్ చవాన్, సంక్షోభం నేపథ్యంలో మద్దతు తెలిపేందుకు సవార్‌ను కలిశారు.

## మనీష్ సిసోడియాకు బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో అవకతవకలకు సంబంధించిన కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత మనీష్ సిసోడియా బెయిల్ అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు సోమవారం తిరస్కరించింది. ఈదశలో సిసోడియాకు బెయిల్ ఇచ్చే అర్హత లేదని కోర్టు పేర్కొంది. మనీష్ సిసోడియాతో పాటు, ఆర్థిక నేరాలను విచారించే ఏజెన్సీ అయిన ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)దాఖలు చేసిన మనీలాం డరింగ్ కేసులో సహ నిందితులుగా ఉన్న అభిషేక్ బోయిన్‌పల్లి, బెనోయ్ బాబు,విజయ్‌నాయర్‌ల బెయిల్ పిటిషన్‌లను కూడా హైకోర్టు కొట్టివేసింది.ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఆరు నెలల తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరి 26న మనీష్ సిసోడి యాను తొలిసారిగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వె స్టిగేషన్ (సీబీఐ) అరెస్టు చేసింది. తీహార్ జైలులోగంటల తరబడి విచారించిన తర్వాత మార్చి 9న ఇదే కేసులో మనీష్ సిసోడియాను ఈడీ అరెస్ట్ చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీని రాష్ట్రంలోని ఆప్ ప్రభుత్వం నవంబర్ 2021లో అమలులోకి తెచ్చింది. అవినీతి ఆరోపణల మధ్య గత ఏడాది సెప్టెంబర్ చివరిలో దానిని రద్దు చేశారు. ఈ వ్యవహారంలో సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన కేసుల్లో మనీష్ సిసోడియా నిందితుడిగా ఉన్నారు.





## అవినీతిపరులపై తొలుత దాడులు, ఆనక ఆలింగనాలు

**బీజేపీపై కపిల్ సిబల్ విమర్శ**

న్యూఢిల్లీ: ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వంలోకి ఎన్‌సీపీ నాయకుడు అజిత్ పవార్, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలను చేర్చుకోవడంపై కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబల్ సోమవారం బీజేపీపై విరుచుకుపడ్డారు. ముందు అవినీతిపరులపై దాడులు చేసి, భయపెట్టడం, ఆపై వారిని ఆలింగనం చేసుకోవటం బీజేపీ ఎత్తుగడగా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పేర్కొన్నట్లుగా ప్రజాస్వామ్య తల్లి తన పని తాను చేసుకుపోతోందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సిబల్ ఒక ట్వీట్‌లో, "ముందు అవినీతిపరులపై దాడి చేయడం, అపై అవినీతిపరులను ఆలింగనం చేసుకోవడం బీజేపీ విధానమన్నారు.

మొదట వారిపై దర్యాప్తు ప్రారంభించండి.. ఆపై వారి మద్దతుకు వారెంటీ పొందండి. మీలో కలుపుకోండి.. ఇక దర్యాప్తును అటకెక్కించండి అని సిబల్ ఎద్దేవా చేశారు. ఇలా ఉంటే శివసేన (యుబిటీ) నాయకుడు సంజయ్ రౌత్ మాట్లాడుతూ, దాదాపు ఏడాది క్రితం శివసేనలో చీలికలో భాగమైన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడబోతున్నందున షిండే స్థానంలో త్వరలో పవార్‌ని తీసుకుంటారని పేర్కొన్నారు.

చైతన్యరథం

# ఐఎంఎఫ్ నాలుగో అతిపెద్ద రుణగ్రహీత పాకిస్థాన్

ఇస్లామాబాద్: ప్రపంచ ఆర్థిక సంస్థ(ఐఎంఎఫ్)తో కుదిరిన ఒప్పందం కింద వచ్చే తొమ్మిది నెలల్లో 300 కోట్ల డాలర్ల తాజా రుణాన్ని స్వీకరించిన తర్వాత పాకిస్థాన్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఐఎంఎఫ్ రుణగ్రహీతగా అవతరిస్తుంది. 1947లో బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి అత్యంత దారుణమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పాకిస్థాన్ ఈ ఏడాది మార్చి ఆఖరికి అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి అత్యధికంగా రుణాలు తీసుకున్న దేశాల జాబితాలో ఐదవ స్థానంలో ఉంది. అయితే తాజాగా కుదిరిన ఒప్పందం ప్రకారం వచ్చే తొమ్మిది నెలల్లో మరో 300 కోట్ల డాలర్ల రుణాన్ని తీసుకున్న తరువాత పాకిస్తాన్ ఈ జాబితాలో నాల్గవ స్థానానికి చేరుకుంటుంది. ఈ ఒప్పందాన్ని ఐఎంఎఫ్ బోర్డు ఆమోదించిన తరువాత, అంటే ఎనిమిది నెలల తర్వాత అమల్లోకి వస్తుంది. అంతకుముందు, ఐఎంఎఫ్ నుండి 4600 కోట్ల డాలర్ల రుణంతో అర్జెంటీనా మొదటి స్థానంలో ఉంది. 1800 కోట్ల డాలర్ల



రుణంతో ఈజిప్ట్ రెండవ స్థానంలో ఉంది. 1220 కోట్ల డాలర్ల రుణంతో ఉక్రెయిన్ మూడవ స్థానంలో ఉంది, ఈక్వెడార్ 820 కోట్ల డాలర్ల రుణంతో నాల్గవ స్థానంలో ఉంది. పాకిస్థాన్ 740 కోట్ల డాలర్ల రుణంతో ఐదవ స్థానంలో ఉంది. తాజాగా ఐఎంఎఫ్ నుండి తీసుకునే రుణంతో 1040 కోట్ల రుణాలతో ఈక్వెడార్‌ను అధిగమించి పాకిస్తాన్ ప్రపంచంలోని నాల్గవ అతిపెద్ద ఐఎంఎఫ్ రుణగ్రహీతగా అవతరిస్తుంది. ఉక్రెయిన్‌లో యుద్ధం, దేశీయ సవాళ్ల కారణంగా నగదు కొరతతో పాకిస్తాన్ తీవ్రమైన చెల్లింపుల సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మొత్తం 93 దేశాలు ఐఎంఎఫ్ రుణగ్రహీతల జాబితాలో ఉన్నాయి. ఐఎంఎఫ్‌కు మొత్తం 15,500 కోట్ల డాలర్ల బకాయిలు రావాల్సి ఉండగా పాకిస్తాన్ సహా 10 పెద్ద రుణగ్రహీతలు అందులో 71.7 శాతం ఇవ్వాల్సి ఉంది. ఆసియా ప్రాంతంలో అతిపెద్ద ఐఎంఎఫ్ రుణగ్రహీతగా పాకిస్థాన్ నిలిచింది. శ్రీలంక, నేపాల్, ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, అర్మేనియా (పశ్చిమాసియా), మంగోలియాతో సహా ఐఎంఎఫ్ నుండి రుణాలు తీసుకున్న ఇతర ఆసియా దేశాలు ఈ విషయంలో పాకిస్తాన్ కంటే చాలా వెనుకబడి ఉన్నాయి



## వెస్ట్ బ్యాంక్‌పై ఇజ్రాయేల్ దాడి ఒకరి మృతి

జెరూసలేం: ఇజ్రాయెల్ బలగాలు వెస్ట్ బ్యాంక్‌లోని జెనిన్‌లో రాత్రిపూట జరిగిన దాడిలో ఒకరు మృతిచెందారు. మరొకరికి గాయాలయ్యాయని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వశాఖ సోమవారం తెలిపింది. ఆకాశం నుండి క్షిపణులతో దాడిచేశారని తెలిపింది. ఈ దాడిలో కొన్ని ఇళ్లు కూడా ధ్వంసమయ్యాయి. పెద్ద శరణార్థి శిబిరం ప్రాంతంలోని తీవ్రవాదులపై దాడి చేసినట్లు సైన్యం తెలిపింది. అంతకు మించి వివరాలు చెప్పలేదు.

## ఇంగ్లాండ్‌లో పెళ్లి వేడుకల్లో కాల్పులు



లండన్: ఇంగ్లండ్‌లోని వెస్ట్ మిడ్‌లాండ్స్ ప్రాంతంలోని వాల్వర్‌హాంప్టన్‌లో గుజరాతీ అసోసియేషన్ పెళ్లి వేడుకల్లో కాల్పులు కలకలం రేపాయి. 100 మందికి పైగా అతిథులు హాజరైన ఈ వివాహ వేడుకల్లో కాల్పులు జరగడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటనపై తమకు ఫిర్యాదులు వచ్చాయని పోలీసులు తెలిపారు. వాహనంలో వచ్చిన కొందరు వేదిక వద్ద ఆగి ఉన్న మరో కారుపై కాల్పులు జరిపి వేదిక వెనుక వైపునకు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఎవరూ గాయపడలేదు. అయితే ఒక వాహనం దెబ్బతిందని వాల్వర్ హాంప్టన్ పోలీస్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ పాల్ సదరన్ అన్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది కంటే ఎక్కువ మంది ఉన్నారు. అక్కడ ఉన్న వారితో, చూసిన లేదా రికార్డ్ చేసిన వారితో మాట్లాడటం చాలా ముఖ్యం, తద్వారా మేము నిందితులను అరెస్టు చేయగలమన్నారు. సమాచారం తెలిసిన ఎవరైనా తమను సంప్రదించి విచారణలో సహకరించాలని పోలీసులు కోరారు.

### పెరుగుతున్న హింస..

## పెళ్లి అవసరమా అంటున్న చైనా యువత

బీజింగ్: చైనాలో యువతరం ముఖ్యంగా అమ్మాయిలు పెళ్లిపై విముఖత వ్యక్తం చేస్తున్నారు. పెళ్లి వ్యవస్థనే ప్రశ్నిస్తున్నారు. దేశంలో అంతకంతకూ పెరిగిపోతున్న గృహ హింస కేసులతో చైనా యువతరం అసలు వివాహ వ్యవస్థ అవసరాన్నే ప్రశ్నిస్తోంది. తాజాగా తూర్పు ప్రావిన్స్ షాన్‌డాంగ్‌లో జరిగిన ఒక వివాహిత హత్య వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రసారం కావటంతో సోమవారం బాగా చర్చనీయాంశమైంది. వీడియోలోని వ్యక్తి ఒక మహిళ పైకి పదే పదే కారు ఎక్కిస్తూ కనిపించాడు. ఆమెని ఆ తర్వాత అతని భార్యగా పోలీసులు గుర్తించారు. కారు ఆమె పైకి ఎక్కిస్తూ మహిళ మృతి చెందిందో లేదో చూడటానికి అనేక సందర్భాల్లో పురుషుడు తన కారు నుండి దిగి చూడటం కనిపించింది. అంతకు ముందు కుటుంబ కలహాల కారణంగా 37 ఏళ్ల వ్యక్తి తన 38 ఏళ్ల భార్యను కొట్టి, చితకబాది చంపటంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్లు డోంగ్యింగ్ నగర పోలీసులు గత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసు ఇంకా విచారణలో ఉంది. ఆ తరువాత రోజునే బుధవారం ఉదయం జరిగిన మహిళ హత్య చైనా ట్విట్టర్‌లో టాప్ ట్రెండింగ్ టాపిక్‌గా మారింది. 30కోట్ల మంది ఆ వీడియో చూశారు.



దాడిలో భర్త ప్రదర్శించిన క్రూరత్వం స్థాయిని చూసి చాలా మంది ఆశ్చర్యపోయారు. గత నెల, గ్వాంగ్‌డాంగ్‌లోని దక్షిణ ప్రావిన్స్‌లో ఒక వ్యక్తి తన భార్య, కోడలిని కత్తితో పొడిచి చంపాడు. భార్య చాలా సంవత్సరాలుగా గృహ హింసకు గురవుతోంది. విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకోవటంతో భర్త కత్తితో పొడిచి చంపేశాడు. గతవారం చెంగ్డులోని మహానగరంలో ఒక మహిళకు సంబంధించిన మరో కేసు బయటపడింది, ఏప్రిల్‌లో తన భర్త ఒక హొటల్ గదిలో దాడి చేసిన తర్వాత ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఎనిమిది రోజులు గడిపింది. ఆమె విడాకుల కోసం దరఖాస్తు చేస్తున్నట్లు తెలవటంతో భర్త ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. పెళ్లయిన రెండేళ్లలో అతను తనపై 16 సార్లు దాడి చేశాడని, ఆ మహిళ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో కేసు వెలుగులోకి వచ్చింది. ఈ హింసాత్మక సంఘటనతో చైనాలో అమ్మాయిలు పెళ్లిపై విముఖత వ్యక్తం చేస్తున్నారు.

### విద్యార్థినులను క్లాస్‌లో షర్టులు తీసేయమన్నందుకు

## అమెరికాలోని కాలేజీ ప్రొఫెసర్‌పై వేటు

అమెరికాలోని ఒక కళాశాలలో మహిళా విద్యార్థినులను క్లాసురూమ్‌లో షర్టులను తీసివేయమన్నందుకు ఒక ప్రొఫెసర్‌ను ఉద్యోగం నుండి తొలగించారు. ఈ ఘటనపై ఫిర్యాదురావటంతో విద్యాశాఖపరిధిలోని పౌర హక్కుల కార్యాలయం విచారణ అనంతరం ఈ చర్య తీసుకున్నారు. మోంట్‌గోమేరీ కళాశాలలో సుమారు 11 మంది విద్యార్థినులను వారి షర్టులను వారి స్పోర్ట్స్ బ్రాల వరకు తొలగించాలని చెప్పడం ద్వారా ప్రొఫెసర్ చెడు వాతావరణాన్ని సృష్టించారని మూడు నెలల సుదీర్ఘ విచారణలో వెల్లడైంది. అతనువారి వక్షోజాల గురించి కూడా అనుచితమైన వ్యాఖ్యలు చేసాడు.దుస్తులు తొలగించడం, అటువంటి వ్యాఖ్యానం అవసరం లేనప్పటికీ ఆ ప్రొఫెసర్ ఆవిధంగా ప్రవర్తించటాన్ని విచారణాధికారులు తప్పుబట్టారు. కొంతమంది విద్యార్థినులు ల్యాబ్‌జాకెట్లు ధరించినప్పుడు,ప్రొఫెసర్‌వాటిని తొలగించాలని పట్టుబట్టారు. ఈ సంఘటన టకోమా/సిల్వర్ స్ప్రింగ్ క్యాంపస్‌లో జరిగింది. విచారణతర్వాత ఆప్రొఫెసర్ పేరుమాత్రం బయటపెట్టలేదు. ఫిర్యాదువచ్చిన తరువాత అతడిని అడ్మినిస్ట్రేటివ్ లీవ్‌లో ఉంచారు.విచారణ నివేదిక వచ్చిన తరువాత ఉద్యోగం నుండి తొలగించారు. సమగ్ర విచారణ జరిపించిన అధికారులకు మోంట్‌గోమేరీ కళాశాల ప్రతినిధి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల వెల్లడించిన తుది నివేదికలో పేర్కొన్న తీర్మానాలకు పూర్తి మద్ద తును తెలిపారు. కాగా విచారణలో, పాల్గొన్న విద్యార్థినులలో ఒకరు కోర్సులో ఫెయిల్ అయినట్లు కనుగొన్నారు. ఇది వేధింపుల కారణంగానే ఉందని నమ్ముతున్నట్లు విచారణ బృందం తన నివేదికలో పేర్కొంది. ఆమె తిరిగి పేరునమోదు చేసుకోవడంలో కళాశాల ఆమెకు సహాయం చేసింది. ఆమె మళ్లీ తరగతికి వెళ్లేందుకు అయ్యే ఖర్చులను భరించింది. అదనంగా, కళాశాల ట్యూషన్ రీయింబర్స్‌మెంట్‌ను అందించింది. అదే తరగతిలోని కనీసం ముగ్గురు విద్యార్థినులకు కోర్సును తిరిగి చదివేందుకు అయ్యే ఖర్చులను భరించింది.చివరికి ప్రొఫెసర్‌ని తొలగించినప్పటికీ, కొన్ని సమాధానాలు లేని ప్రశ్నలు మిగిలి ఉన్నాయి. ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేశారా? ప్రొఫెసర్ పేరు ఎందుకు వెల్లడించలేదు?


తెలుగుదేశం
పార్టీ
భవిష్యత్తుకు గ్యారెంటీ
సంక్షేమం
అభివృద్ధి
ఇది బాబు గ్యారెంటీ
మహాశక్తి
'తల్లికి వందనం' పేరుతో
మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు
చదువుతుంటే వారందరికీ
ఒక్కొక్కరికి ఏడాదికి
రూ. 15,000
'ఆడబిడ్డ నిధి' నుంచి
18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి
నెలకు రూ.1,500
'దీపం' పేరుతో ప్రతి ఇంటికి
ఏడాదికి ఉచితంగా
3 గ్యాస్ సిలిండర్లు
మహిళలకు ఉచిత
బస్సు ప్రయాణం